అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

ఆంధ్రపత్రిక

కె. వీరరాగ్ ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనుకాలవీయదు
తలబాధలను నివారించును

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 283 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 17-1-1958 Reg. No. M 1118 6 పుటలు 7 నయాపైసలు

319611

ఇంగ్లీషుస్థానే హిందీ ప్రతిష్ఠ క్రమంగా జరగాలి

అధికారభాష వివాదంపై కాంగ్రెస్ వైఖరి వివరణ

విద్యా వ్యాసంగంలో, అధికార వ్యవహారాల్లో అన్నిజాతియ భాషలకు ప్రాధాన్యం

ప్రాగ్జ్యోతిషపురం, జనవరి 15 "హిందీ అధికారభాషగా రూపు పొందకతప్పదు అయితే, ఈ భాష అధికారభాషగా క్రమంగా రూపు పొందవలసిన అవసరం వుంది"అని కాంగ్రెస్ సారథ్య సంఘంవారు భాషా సమస్యనుగూర్చిన తీర్మానంలో విస్పష్టంచేశారు

రాజ్యాంగం కింద షెడ్యూలులో జాతీయ భాషలు ఏమిటో ఉట్టంకింపబడి వున్న కారణంచేత, ఆ భాషలను గూడా పెంపొందింపడమేగాక, విద్యా వ్యాసంగ విషయంలోను, అధికార వ్యవహారాలలోను, ఆ భాషలను అన్నింటిని ఉపయోగించవలసివున్నదనిగూడా సారథ్యసంఘం తీర్మానంలో విశదం చేసింది

ఇంగ్లీషు ప్రపంచ భాష గనుక, ఆ భాషకు ప్రాముఖ్యం వున్నదని, అయితే ఇంగ్లీషుభాషలాగానే, ఇతర విదేశ భాషలనుగూడా భారతీయులు నేర్చుకోవలసి వుంటుందని, అయా దేశాలతో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకొనడానికి ఇది అవసరమని ఈ తీర్మానం విస్పష్టం చేస్తోంది.

రాష్ట్రీయ విషయాలలోను, పాంతీయ వ్యవహారాలలో ఇంగ్లీషుకు ప్రాధాన్యం వుండాలని కాంగ్రెస్ సారథ్యం సంఘం గుర్తించింది అయితే, ఇంగ్లీషు భాషలో వున్న పాంతీయపదజాలానికి దేశభాషలలో సమానార్థకాలను, అంతర్జాతీయ పాంతీయ పదార్థజాలంతో సన్నిహిత అర్థవత్తులుగా పుంజేట్లు చూచుకోవాలని సూచించింది.

హిందీ అధికారభాషగా పురోగతి తీరాలవడానికి సారథ్య సంఘం విధించిన కరణాలు ఈవిధంగావున్నాయి రాజ్యాంగం కొన్ని భాషలను జాతీయ భాషలుగా గుర్తించింది అయితే వీటికి అన్నింటికీ అనుసంధాన ప్రాయంగా వుండగల భాష ఒకటి వుండాలి. అది విదేశీభాష అయివుండడానికి వీలులేదు ఆ విదేశీభాష ఎంత ముఖ్యమైన దైనా అయివుండి వచ్చుకాని దానికి ఈ అనుసంధానభాషగా వుండగల యోగ్యత మాత్రం వుండదు అందువల్ల రాజ్యాంగంలో చెప్పినట్లు ఈ అనుసంధానం భాషగా అధికార భాషగా, వుండడానికి హిందీభాష ఒక్కటే దక్కుతుంది అందుకు ఈ భాషను క్రమంగా సిద్ధంచెయ్యాలి భాషను గూర్చి జరిగే నిర్ణయాలు, జనభాషాన్నిబట్టి జరగాలి రాజ్యాంగంలో నిర్ణయాలు అట్లాగే జరిగాయి పైగా ఆ నిర్ణయాలు పరిస్థితులనుబట్టి మార్చడానికి మార్చడానికి వీలుగా వుండాలి

ఈ వ్యవహారం అంతా ఇట్లా వుండిగా ఈభాషా వ్యవహారాన్ని గూర్చి, రాజ్యాంగంలో వున్న నిర్ణయాలను గూడా కొదవని పద్ధతిని, 'తికిండ వాదాలు' చేయడం అవసరం లేదని కాంగ్రెస్ సారథ్య సంఘం భావిస్తున్నది దేశంలో ఈ భాషావిషయంలో ఇంత తగాదాకు కారణం కన్పించదు. చాలామంది ఒకపద్ధతికి అలవాటిస్తున్నారు. అయితే ఈ తగాదాలు హెచ్చిస్తున్నవారు ఈ విషయాన్ని మరిచిపోతున్నారు" అని ఈ తీర్మానం అంటున్నది.

సమావేశాలు సమాప్తి

ప్రాగ్జ్యోతిషపూర్, జనవరి 16 63 వ కాంగ్రెస్ మహాసభ సారథ్య సంఘం సమావేశాలు నేటితో అంతం అయినాయి. రేపు విరు భూమి సంస్కరణలను గురించి ఒక తీర్మానాన్ని చేశారు

ఇప్పుడు తయారైన ఈ కీలక అధికార తీర్మానాలను గురించి, విషయ నిర్ణయ సంఘంలో ఇక చర్చలు ప్రారంభిస్తారు



బర్మాస్థానేకీయా ప్రధాని శ్రీ విలియం సిరోకి ఇటీవల ముద్రాసులో విజయా గార్డెన్సును సందర్శించారు పాట్య మందిరంలో విజయా అధిపతి శ్రీ నాగిరెడ్డితో శ్రీ సిరోకి

బుల్గానిన్‌కు ఐసెన్ హోవర్ ఉత్తరం

ప్రచురింపవలసిందిగా విజ్ఞప్తి

వాషింగ్టన్, జనవరి 15: అధికారాయక సమావేశాన్ని గూర్చి తాను శ్రీ బుల్గానిన్‌కు వ్రాసిన ఉత్తరాన్ని బాగా ప్రచారంలోకి తీసుకురావలసిందని అమెరికా అధ్యక్షుడు రష్యను కోరాడు

మాస్కోనుంచి పాశ్చాత్య రాజ్యాల విశేషాధికారులకు అందజేస్తున్న వార్తలను బట్టి, రష్యాప్రభుత్వం తన ప్రజలకు, శ్రీ ఐసెన్‌హోవర్ ఉత్తరంలో వున్న విషయాలను తెలియకెప్పడం లేదని తెలుస్తున్నది

భూసంస్కరణల లక్ష్యం సహకార ఆర్థిక వ్యవస్థ

కాంగ్రెసుసారథ్యసంఘంసిఫార్సు

ప్రాగ్జ్యోతిషపురం, జనవరి 16 గ్రామీణ వ్యవస్థ ప్రాతిపదికపై, గ్రామాలలోని ప్రజలు తమంతట తాము పాల్గొనే సహకార గ్రామీణ ఆర్థిక విధానమే భూమి సంస్కరణల లక్ష్యమని భూమి సంస్కరణల సమస్యపై 63 వ కాంగ్రెసు మహాసభల సారథ్య సంఘం తయారుచేసిన ముసాయిదా తీర్మానం వివరిస్తోంది.

కాంగ్రెసు సభల సారథ్యసంఘం చివరి సమావేశం నేటి ఉదయం జరిగింది ఈ సమావేశంలో భూమిసంస్కరణల తీర్మానం ముసాయిదాను తయారుచేశారు

ఇప్పటి కార్యక్రమం ప్రకారం, విషయనిర్ణయసభ సమావేశంలో అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానం తీసుకొనవాక, గోవా తీర్మానం పరిశీలనకు వస్తుంది ఈ తీర్మానాన్ని శ్రీ ఎస్ కె పాటిల్ ప్రతిపాదిస్తారట. ఆతరువాత అధికారభాష తీర్మానంపై చర్చ జరుగుతుంది అధికారభాష తీర్మానాన్ని బహుశా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రతిపాదిస్తారు

"ఇక ఆలస్యం జరగకుండా" భూమి సంస్కరణలను అమలు జరపవలసినదిగా సారథ్యసంఘం తయారుచేసిన ముసాయిదా తీర్మానం ఆదేశిస్తోంది తీర్మానంలో ఇట్లా ఉన్నది

"స్వయంగా పాటుచేసే వారికి ఇంతకంటే ఎక్కువభూమి ఉండరాదనే పరిమితి ఉండడం అవసరం భూసంస్కరణలు అమలు జరిగిన తరువాత మార్పులు జరిగేకాలంలో కొలుదారపు పూర్తి భద్రతను ఏర్పాటు చేసి, న్యాయం జరిగేట్లు చూడాలి"

"వ్యవసాయోత్పత్తి పత్వరం ఎక్కువ కావాలంటే భూమి సంస్కరణల సమస్య సత్వరం పరిష్కారం కావడం అత్యవసరం, ఈ దృష్టిలో భూమి సంస్కరణలు ప్రధానమవుతున్నవి"

"గ్రామీణ వ్యవస్థ ప్రాతిపదికగా, గ్రామాలలోని ప్రజలు తమంతట తాము పాల్గొనే సహకార గ్రామీణ ఆర్థిక వ్యవస్థను రూపొందించడమే భూమిసంస్కరణలలక్ష్యంగాఉండాలి"

"బహుళార్థ సాధక గ్రామీణ సహకార సంఘాలను ఏర్పాటు చెయ్యాలి ఈ సహకార సంఘాలు సరళి సాకల్యాలతోపాటు, గ్రామాలలోని ప్రజలకు అవసర వస్తువులను సప్లయి చేసి, క్రయ విక్రయ సౌకర్యాలనుకూడా చూపించాలి, గ్రామీణులకు కావలసినఇతర సౌకర్యాలనుకూడా ఏర్పాటుచెయ్యాలి"

"బహుళార్థ సాధక గ్రామీణ సహకార సంఘాలు సరీపెద్దవిగా ఉండకూడదు, ఇవి ప్రధానంగా అధికార సంఘాలుగా ఉండాలి, స్వయంకృషి, సహకార పద్ధతులలో స్వయంకృషి, ఎవరికివారు స్వయంగా, ఇతరులపై ఆధారపడకుండా కృషిచేసే వ్యక్తిని గ్రామాలలోని ప్రజలలో పెంపొందించడానికి ఈ సంఘాలు ప్రయత్నించాలి, ఆ ఆశయసాధనకుఅవిశ్రాంతప్రయత్నించాలి."

వ్యవసాయదారులు అంగీకరించే ప్రాంతాలలో ఉమ్మడి సహకార వ్యవసాయ క్షేత్రాల పద్ధతినికూడా ఈ తీర్మానంలో సిఫార్సు చేశారు.

అమెరికా ఆర్థిక పరిస్థితి

ఈయేడు అభివృద్ధి కావచ్చునని అంచనా

వాషింగ్టన్, జనవరి 15: అమెరికా ఆర్థిక పరిస్థితి ఈయేడు ఇంకా బిగబిగా పిల్లడానికి బదులు, పెరుగవుతుందని, తన సలహాదారులు అభిప్రాయపడుతున్నట్లు, అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఇవాళ పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు "ఏమవుతుందో కాస్త సరిగా తెలియదు కాని ఆర్థిక పరిస్థితి బాగా అభివృద్ధి అవుతుందనే అభిప్రాయంమాత్రం ఉన్నది" అన్నారు.

1959 బడ్జెట్ లో 7890 కోట్ల డాలర్లు ఖర్చు అంచనా వేశామని, ఖర్చు ఇంతకన్నా పెరిగితే, పన్నులు పెంచడం కన్నా బడ్జెట్ లో కొద్ది తరుగు ఉండడమే మంచిదని శ్రీ ఐసెన్‌హోవర్ చెప్పారు.

చిన్నపరిశ్రమలు

సహకారపద్ధతిన నిర్వహించాలని మంత్రి సూచన

హైదరాబాదు, జనవరి 16: పరిశ్రమలమంత్రి శ్రీ అనగాని భగవంతరావు, చిన్న పాయంత్రం పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య డైరెక్టర్ల మండలి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఈ సమాఖ్యను బలపరచి ఇంకా అభివృద్ధిలోకి తీసుకొని రావాలని, చిన్న చిన్న పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు సహకార పద్ధతిన నేర్పాటు కావాలని చెప్పారు.

హైదరాబాదులోని ఈ సమాఖ్యను యావదాంధ్ర ప్రదేశ్‌కు విస్తృతంచేసే విషయం ప్రభుత్వం పరిశీలించవచ్చునని కూడా ఆయన అన్నారు.

పారిశ్రామిక సహకార సంఘాలకు తగినంత పరపతి సదుపాయం ఉండటం అవసరమంటూ, బొంబాయిలో పరిశ్రమలకు పెట్టుబడిపెట్టే కార్యక్రమం ఉన్నదని శ్రీ భగవంతరావు తెలియజేశారు

కాసనసభ ఉపసభాపతి శ్రీ కొండా లక్ష్మణ్ మంత్రికి స్వాగతం చెప్పారు

అధికాహారోత్పత్తిసాధనకు ద్వాదశ సూత్ర ప్రణాళిక

కాంగ్రెస్ సారథ్య సంఘ వివరణ

ప్రాగ్జ్యోతిష్‌పూర్, జనవరి 16 నితాంత వ్యవసాయ పద్ధతులద్వారా అధికాహారోత్పత్తిని సాధించేందుకు 63 వ కాంగ్రెస్ మహాసభ సారథ్యసంఘ తీర్మానంలో 12 సూచనలు చేశారు అభివృద్ధి కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని కేంద్రీకరించాలని రాష్ట్రప్రభుత్వాలను ఈ తీర్మానంలో కోరారు.

ఆర్థిక పరిస్థితికి సంబంధించిన తీర్మానంలో అధికభాగాన్ని ఆహారోత్పత్తికి వినియోగించారు ఈ తీర్మానంలో 1200 పథకాలు ఉన్నాయి ఆహారధాన్యాల, వాణిజ్యపంటల ఉత్పత్తిపెంపే దేశపంపద ఆధారపడి ఉందని ఈ తీర్మానంలో స్పష్టం చేశారు భారత వంటి దేశంలో వ్యవసాయోత్పత్తి ముఖ్యంగా ఆహారధాన్యాల ఉత్పత్తి - ప్రధానాంశమనీ, వ్యవసాయ రంగంలో తగినంత మిగులు లేకపోతే ఈ దేశంలో పారిశ్రామిక అభివృద్ధి సాధ్యంకాదనీకూడా పేర్కొన్నారు

ఈ తీర్మానంలో ఆహారపరిస్థితిని గురించి ఇంకా ఇలా పేర్కొన్నారు గత మూడు సంవత్సరాలుగా దేశంలో పంట బాగా పండలేదు. ముఖ్యంగా నిరుడు అధికవరదలు, అనావృష్టికలడంవల్ల అమితంగా ఆహారధాన్యాలను దిగుమతి చేసికోవలసి వచ్చింది ఇందువల్ల దేశ ఆర్థిక పరిస్థితిలో విపరీతమైన మార్పు వచ్చి, ఇదివరలో అనుకొన్న అంచనాలన్నీ తారుమారయ్యాయి అందువల్ల దిగుమతులను పూర్తిగా నిడివాడడానికి వీలుగా ఆహారధాన్యాలను ఉత్పత్తి చేయాలి ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడానికి కనిపించట పంతేదు మన దేశంలోనే ఇందువల్ల ఈ ఉత్పత్తిని అధికం చేయడానికి చాలా అవకాశం ఉంది ఎరువులవల్లా, నీటిపారుదల వ్యవసాయ పద్ధతులవల్లా మూడు, పాలుగు రెటు ఉత్పత్తిని అధికం చేయవచ్చునని నిపుణులు తెలిపారు అంటే నూటికి 800 నుండి 400 రెట్లవరకూ ఉత్పత్తిని పెంచవచ్చు ఇందుకు కొంత వ్యవధి తీసికొంటుంది. అందువల్ల పరిమితి కాలంలో ముందుగా కొంత అభివృద్ధిని సాధించాలి

నీటిపారుదల, అధికవర్షప్రాంతాలలో సాగయ్యేభూమిలో నిత్యం వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి ఇలాంటి భూమి దేశంలో పదికోట్ల ఎకరాలు ఉంది

గత కొద్ది సంవత్సరాలుగా పదేలాయ పథకాలు, చిన్న నీటివనరులను, గొట్టం సూత్రులద్వారా నీటిసౌకర్యం ఏర్పాటు చేశారు కాని, ముఖ్యంగా కాలువల లేకపోవడంవల నీటిని పూర్తిగా వినియోగించుకొనే విలులేకపోతోంది. ప్రస్తుతం ఉన్న నీటిపారుదల సౌకర్యాలను వినియోగించుకొనే విధానాలు కొంటే, ఆహారధాన్యాల ఖోటు ఏర్పడదు

ప్రస్తుత నీటివనరులను పూర్తిగా వినియోగించుకోవడానికి ఈ తీర్మానంలో 12 సూచనలు చేశారు (1) చిల్లకాలువలను త్రవ్వడంద్వారాను, పొలాలలో నీటిపారుదల కాలువలు త్రవ్వడం ద్వారాను ఉన్న నీటివనరులనన్నిటినీ పూర్తిగా వినియోగించాలి (2) గొట్టం బావులద్వారా పరఫరాచేసే నీటిపై పన్ను రైతుకు అందుబాటులో ఉండాలి అవసరమైతే ఈ రేటును మొదట తక్కువగా విధించి, క్రమంగా దీనిని సాధారణ ప్రమాణం మేరకు అధికం చేయాలి (3) పాత చెరువులను, బావులను మరమ్మతుచేయాలి (4) చిన్న నీటివనరులను పెంచాల్సిన

(4 వ పుట చూడుడు)

షేక్ అబ్దుల్లా మతతత్వం

భారతదేశంతో తెగతెంపులు చేసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి ఆలోచన

శ్రీనగర్, జనవరి 16: భారతదేశం, భారతి జాయకులు కులతత్వవిధానాలను అవలంబించారని ఈ మధ్య షేక్ అబ్దుల్లా చేసినప్రసంగాలదృష్ట్యా ఆయన చేయగల జాతీయవాదులు జాబితామండి తొలగించవచ్చునని ఇక్కడి కాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు

శ్రీ నెహ్రూపైనా, భారత కాకిక విధానంపైనా శ్రీఅబ్దుల్లా చేసిన విమర్శనలకు వీరు సంతోషం తెలిపారు. ఇక ముందు షేక్ అబ్దుల్లా ముసీదులలో ఉపన్యాసాలనిచ్చే పక్షంలో ఆలోచించుకొంటున్నారని ఈ ఉపన్యాసాలన్నీ కేవలం ముస్లింలనుఉద్దేశించేఉంటాయని ఈమధ్య పరిణామాలను శ్రద్ధగా పరిశీలిస్తున్నవారు అంటున్నారు. మొదటి ముస్లిం, తరవాతనే ఇక ఏదైనా అనే ధోరణిలో అబ్దుల్లా వ్యవహరిస్తారనడానికి గత మంగళవారంనాడుశాజరత్ బాల్ ముసీదులో ఆయన చేసిన ప్రసంగాన్ని ఉదాహరణగా పేర్కొంటున్నారు.

అబ్దుల్లా చెప్పే విషయాలకు ఎవరూ అంతప్రాముఖ్యం ఈయడంలేదు కాని ఆయన ఈ విధంగా ఎలా మాట్లాడుతున్నాడాఅని బాధ్యతగలవారుఆశ్చర్యపడుతున్నారు ఈ క్రొత్తపంథాలోతమకు అవసరమైనట్లుగా అబ్దుల్లా పురాణం కూడా ఉదహరిస్తున్నారు బిరే ఇదివరలోకూడా ఆయన పురాణం ప్రస్తావించేవారు కాని అప్పుడు ముసీదులను తమగ్రక్తిలో పెట్టడానికి అలా చేసేవారు మొదట ఆయన మహారాజా పరిపాలనను, తరువాత ముస్లింలీగు ద్విజాతి సిద్ధాంతాన్ని ఎదుర్కొనడానికి ఆయన పురాణాన్ను ఉదహరించేవారు. తన రాజకీయ ప్రతిపక్షులను పట్టి ఫక్కలు లాగాను, తమ ముఖ్యతను నిలబెట్టుకోవడం కేవలం నిజమైన శేషకుడుగాను అభివర్ణించుకునేందుకు ఇప్పుడాయన పురాణాన్ను పేర్కొంటున్నారు.

గతంలో కాశ్మీరుపై పాకిస్తాన్ దురాక్రమణను అబ్దుల్లాఖండించే వారు. కాని ఇప్పుడు పాకిస్తాన్ తర్కమును ఖండించడం కొదుకబా, ఆ జేశ్ పైన్యాలు వైదొలగాలని అయినా అనడం లేదు. పైగా భారతదేశం తన జాగ్రాలను నిలబెట్టుకోలేదని ఆరోపణలు చేయడంతో పరిహాసాస్పదం అవుతోంది. కొండజాతి ప్రజల దాడినుండి కాపాడిన భారత దేశాన్నిగురించి ఇదివరలో ఆయన ప్రస్తుతించిన విషయం అందరికీ చేటు తెలిసే అయినా, ఇప్పుడు ఆ భారత దేశాన్నే ఆయన ఖండిస్తున్నారు. అసలు పాకిస్తాన్‌పై ఎంతమాత్రం నొప్పి కలిగేటట్లయినా ఆయన మాట్లాడడం లేదు

ఈయన ప్రసంగాలలో అధికముగా "నా ముస్లిం సోదరులు" అనే పదం తరచుగా కనిపిస్తోంది. ఈయన కాశ్మీరులోయలో ప్రచారంచేస్తూ, "హిందూ-ముస్లిం - సిక్కు ఐకమత్యం కలకాలం వర్ధిల్లాలి" అని ఆయన అనుచరులు నినాదాలు చేశారు. కాని జాజరత్ బాల్ ముసీదులో ఈ నినాదం వినిపించలేదు. కులతత్వంతో ఈ అబ్దుల్లాకు మతి పోతుందేమో అని కూడా కొంతమంది భయపడుతున్నారు.

1958 సంఘటనల తర్వాత భారతదేశముతో కాశ్మీరు సంబంధం చెడినీ, రాష్ట్రపతిపాలన ఇక్కడి ప్రజల ద్వారానే నిర్వహించాలని అబ్దుల్లా అన్నారు. బిరే కాశ్మీర్ శాసనసభలో చేరాలి, లేదా ఎలా ఉండాలి అనే విషయాన్ని ఆయన సూచించలేదు. కాశ్మీరు తన పొరుగుదేశాలైన భారత, పాకిస్తాన్‌లతో మైత్రి గా ఉంటుందన్న ఆయన ప్రసంగం కాశ్మీర్ స్వతంత్రంగా ఉండాలని ఆయన అభిప్రాయంగా సూచిస్తోందంటున్నారు.

(4 వ పుట చూడుడు)

ఐకమత్యం లేనిదే స్వాతంత్ర్యం నిలవదు

భాషా సమస్యపై కాంగ్రెసు ప్రతినిధులకు శ్రీ ధేబర్ హెచ్చరిక

ప్రాగ్జ్యోతిషపురం, జనవరి 16 కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు ఎన్ ధేబర్, ఈ ఉదయం కాంగ్రెసు పతాకను ప్రతిష్ఠిస్తూ, "దేశంలో బలమైన ఐకమత్యం ఉండడం అవసరం ఐకమత్యము, స్వాతంత్ర్యము—ఈ రెండూ ఒకటే ఐకమత్యం లేకపోతే స్వాతంత్ర్యం నశిస్తుంది" అని స్పష్టం చేశారు

"భారత జాతీయ కాంగ్రెసు ఈ 63 వ మహాసభలో, భాషాసమస్య చర్చకు వస్తుందికాని చర్చ సందర్భంలో కాంగ్రెసు ప్రతినిధులు దేశ ఐకమత్యానికి హానికలిగించే దేమీ మాట్లాడతగదు" అనికూడా శ్రీ ధేబర్ హెచ్చరించారు

స్వాతంత్రం కోసం అనుభవించిన విపత్తులు స్మారకార్థం, పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిష్ఠించిన స్థంభంపై, కాంగ్రెసు అధ్యక్షుడు పుష్పగుచ్ఛాన్ని ఉంచారు.

ప్రధాన మంత్రి నెహ్రూ, శ్రీ బి కృష్ణమీనన్, టి టి కృష్ణమాచారి తదితర కాంగ్రెసు నాయకులు కెంజా ప్రతిపాదనోత్సవానికి విచ్చేసారు, పది నిముషాల ముందుగానే వచ్చారు ఈ కార్యక్రమంలో ప్రాంతంలో పబ్లిక్ మీటింగ్ జరుగుతుండగా పచ్చిన బృందంతో కలసి శ్రీ నెహ్రూ ఫోటో తీయించుకొన్నారు

ప్రతి కాంగ్రెస్ జరిగే పైజ్ఞానిక కార్యక్రమంలో యాత్ర నృత్యం "అజబజాగా" అనే గిరిజన నృత్యం ప్రదర్శించడానికి కాంగ్రెసు ఆహ్వాన సంఘం పిలుపుపై ఈ బృందం ఇక్కడికి వచ్చింది ఇందులోని వారందరు, కొండజాతి దుస్తులనే ధరించారు.

పేజాదళ్ జాలంట్లు, బందేమాతరం గీతం పాడిన తరువాత, కాంగ్రెసు అధ్యక్షుడు పతాక ప్రతిష్ఠ చేశారు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ ధేబర్ ఇలా అన్నారు.

"ఇదివరలో, ఈ పతాకక్రింద సమావేశమైన కాంగ్రెసువారు, భావిపర్యవసానం నుంచి దేశాన్ని విముక్తం చేస్తామనే ప్రతిజ్ఞను పునశ్చరణ చేస్తూఉండేవారు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనాయకూడా, ప్రతియేటా కాంగ్రెసు కూడా ఈ కెంజా క్రింద సమావేశమై, దాని ప్రకారం మరి దేశాన్ని విముక్తం చేస్తామని ప్రతిన తీసుకొంటున్నారు. కష్టపడి పని చేసి, దేశాన్ని సౌభాగ్యవంతం చేయనిదే, ఈ కెంజా క్రింద నిలబడి,తీసుకొన్న ప్రతిన, ప్రతిజ్ఞలాగానే ఉంటుంది; వెరవేరదు.

ఆర్థికంగానూ, రక్షణరంగంగానూ దేశాన్ని బలిష్ఠం చేయడానికి తప్రతిజ్ఞ పూర్తిచేయడమేలాగ. ఇది తేల్చుకొనటానికి సమయిక్కడికివచ్చాము శాంతి సమస్యతోపాటు భారత ఆర్థికవ్యవస్థకు మూలకందమైన వ్యవసాయాన్ని దేని విధంగా అభివృద్ధి చేసుకోవాలోకూడా మనం తర్కించాల్సివున్నది. అహారోత్పత్తి మనం విధిగా పెంచుకోవాలి మనుంచుకుంటూ అహారకొరత లేకుండా చూసుకోవాలి అంతటితోనే ఆగకూడదు జనసామాన్యం జీవన ప్రమాణాన్ని పెంచటానికి కృషి చేయాలి ఇదంతా ఎలాచేయాలో, త్వరగా చేయడానికి ఉపాయమేమిటో ఇవన్నీ మనం తర్కించాలి.

"ఈ పతాకంక్రింద సమావేశమైన కాంగ్రెసువాదులు, హింసాప్రపూరితమైన విప్లవాన్ని గురించి మాట్లాడలేదు శాంతియుతమైన పద్ధతులలోనే ప్రకాశ్యవసాయాన్ని సాధించాలని నీతులపహింవాడు" అని శ్రీ ధేబర్ తన ప్రసంగాన్ని ముగిస్తూ చెప్పారు

ఖాదీ గ్రామోద్యోగ సంఘాలు

అనధికారులతో నిర్వహించాలని మొరార్జీ

ప్రాగ్జ్యోతిష్‌పూర్ జనవరి 15 ఖాదీలో సమ్మేళనం ఉన్నవారినీ, వ్యక్తిగత జీవితంలో ఇతరులకు మార్గదర్శకులుగా ఉండేవారినీ ఖాదీ గ్రామోద్యోగ సంఘాల అధ్యక్షులుగాను, పర్యవేక్షకులుగాను నియమించాలనీ, అధ్యక్షులను తప్పకుండానూ, పర్యవేక్షకులను సాధ్యమైనంతవరకు అనధికారులనే నియమించాలనీ అఖిల భారత ఖాదీగ్రామోద్యోగ సంఘ, అస్సాం ఖాదీ సంఘం సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక శాఖా మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ అన్నారు.

అటువంటివరకూ సహకార, సమన్వయ కృషినిసాధించడానికి వీలుగా ఈ సంఘాలను ఏర్పరచాలి ఈ విధిపై అధికారులు పెత్తనం అధికంగా ఉంటే ఈ ఉద్దేశం నెరవేరదు ఈ సంఘాల అధ్యక్షులుగా అనధికారులనే నియమించాలి వీరికి ఖాదీలో సమ్మేళనం ఉండడమేకాక వ్యక్తిగత జీవితంలో ఇతరులకు మార్గదర్శకులాలి పర్యవేక్షణలో కూడా పాంతీయమైనంతవరకూ ఇదే దృక్పథాన్ని అవలంబించాలి ఈ సంఘాల కృషిని ప్రజాసంతరంజకం చేయడానికి చాలా మంది కార్యకర్తలు అవసరం వీరికి బాధ్యత లేకపోతే తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదు రాష్ట్రంలోని వివిధ సంస్థలద్వారా, రాష్ట్ర ప్రభుత్వాలు ఖాదీ అభివృద్ధికి తమ సమస్యలను పరిష్కరించుకోవాలి. ఖాదీ పరిశీలక సంఘంపై వీరు ఆధారపడకూడదు ఖాదీ సంఘాలకు వీరు ఆర్థికాభివృద్ధి సహాయాలు చేశారు. పరిశీలక మినహా వీరు చేసేది ఏమీలేదు అన్నారు శ్రీ దేశాయ్

కాంగ్రెసు కార్యవర్గంలో కొత్తవారికి స్థానం

నెహ్రూతో శ్రీ ధేబర్ చర్చలు

ప్రాగ్జ్యోతిషపురం, జనవరి 15 ఈ సారి కాంగ్రెసు కార్యవర్గంలో చాలామంది కొత్తవారిని నియమించాలని, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ అనుకొంటున్నారు అయితే రాష్ట్రాల స్థాయిలో కాంగ్రెసు అవసరాలకు, ప్రభుత్వాలను నిర్వహించే ఈసారి అవసరాలకు, తగట్టుగా ఇదిచేయడ మెలాగ అని ఆయన ఆలోచిస్తున్నారు

కాంగ్రెసు కార్యవర్గాన్ని యేర్పాటు చేయడం గురించి, నిన్న ఇవాళ శ్రీ ధేబర్ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూలోనూ అధిష్ఠానవర్గంలోని మరికొందరితోనూ సమాలోచనలు జరిపారు

ఇంకో బిందువొచ్చాక, శ్రీ ధేబర్ సూతన కార్యవర్గాన్ని ప్రకటించాల్సి ఉంది కాంగ్రెసువర్గాలలో ఇప్పుడు ఈ విషయాన్ని గురించే ఎవరికివారు తరచు మాట్లాడుకొంటున్నారు రెండు సంవత్సరాలపాటు ఉండే సూతన కార్యవర్గంలో ఎవరెవర్ని నియమించాలో నిర్ణయించుకొనేటప్పుడు రెండు విషయాలను దృష్టిలో పెట్టుకొని ఆరాంటికి పొంతన ఉండేలా నిర్ణయంజరపాలని, ఈ వర్గాలవారు అంటున్నారు ఒకటి యాజమాన్యపరత స్థాయిలోచాలా కాలంగా, నాయకత్వం వహించిన వారి రాజకీయదీక్షత, అనుభవసంపన్నత అందుబాటులోఉండాలి; రెండు అధికారంలో ఉన్న కాంగ్రెసువారికి ఇప్పుడు నాయకత్వం వహించివారి స్థానాన్ని, ముందుముందు తాము పరిగ్రహించుకలిగేట్లు, రాష్ట్రాలలో యువకులు, ప్రతిభాశాలురు అయిన నాయకులను అందుకు తీర్చుదుచేయాలి ఈ రెండింటికీ పరిపోయేలా సూతన కార్యవర్గాన్ని యేర్పాటుచేయాలని వీరి భావం

సూతన కార్యవర్గంలోని మొత్తం 21 మంది పర్యులలోనూ, ఎనిమిదిమంది కొత్తవారు ఉండవచ్చునని, కాంగ్రెసులో ఒక వర్గం అంచనా.

డల్లెస్ వివేకము పరాయణబుద్ధి

ఐసెన్‌హోవర్ ప్రశంస

వాషింగ్టన్, జనవరి 16 విదేశాంగ మంత్రి శ్రీ జాన్‌ఫాస్టర్ డల్లెస్ రాజీనామా చేస్తానంటున్నాడన్న వార్త నిజంకాదని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ తెలియజేశారు

శ్రీ డల్లెస్ రాజీనామా చెయ్యడం తనకు ఎంతమాత్రం ఇష్టంలేదనికూడా ఆయన అన్నారు "శ్రీ డల్లెస్ మహా వివేకంగలవాడు పరాయణ బుద్ధిగల వాడు విదేశాంగ వ్యవహారాలు ఆయనకు తెలిసినట్లు, నాకు తెలిసినంతలో, ఇంకొకరికి తెలియవు" అన్నారు.

శ్రీ బి. యస్. మూర్తి పర్యటన

మదరాసు, జనవరి 15: పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. యస్ మూర్తి 16 తేదీ కర్నూలు జిల్లా 17 న తేదీన హైదరాబాదు కడపజిల్లా 18 తేదీ రాజమండ్రి జిల్లా 20 నుండి 26 వరకు జిల్లాలు జిల్లాజిల్లా, 27 న పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించి 30 తేదీ మదరాసుకు తిరిగి వస్తారు

బాణమైన తలమానే అందాలు చిందే అట్టుగా తలను సింగారించుకోవాలికి తగిన పౌడరు, కాస్మోరాల్ వారి కాస్మోరాల్ విజంగా అత్యుత్తమ నాణ్యత కలదనే నాకు నమ్మకం కలిగి మరియు తలకు సౌరభాన్ని తోడుతమిస్తుంది.

రే, 10 ఔ॥ అందమైన సీసాలలో లభించును.

ది కలకత్తా కెమికల్ కం లిమి

బ్రా: బాంబే, బాంబే 5/149, బాక్సే

HO-1997 EL

తరచుగా మూత్రం వెలువడుచున్నదా?

జక్కెరకోగాని లేక జక్కెర లేకుండా గాని తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన విన్నాము కరిగాన్ని స్వాధీనపరచుకోకుండా యీ వ్యాధి, తమలంతలో చిక్కినవారిని అరోగ్యకారమైన మృత్యువుకు అవన్నువి చేయును ప్రారంభ దశలో శారీరక మానసిక శ్రమలకు యిచ్చు గింతకుండుట, పదుములో నొప్పి, మూత్ర మాంద్యము తొడల్లో తిమ్మిరి వరమూల బలహీనతతో యీ వ్యాధి పొడమవుచున్నదై అతిమంతంకాకుండిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించుకున్నచో అధిక బాధం ఆకలి, గొంతు, నోరు యిందుకు తురకలు కాళ్ళలో పగుళ్లు మూలంతగ్గరం, శరీరమంతా పోట్లు కిళ్లనొప్పులు, తింటి స్థైర్యత తగ్గుట, రాత్రపుండ్లు, బుట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవించవచ్చును

"పీనన్ కారమ్" మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండినివారణపొంది మృత్యుకరళాన్నుండి రక్షింపబడిరి "పీనన్ కారమ్" శాస్త్రీయ పద్ధతులమీద ప్రాచీన యూనానిపైద్య విధానప్రకారం అమూల్య శిక్షణలు, శాస్త్రపదార్థముల స్వాభావిక శక్తులు పొరపుతో తయారైనవి" మాత్రలలో మంచబార నలుమారు మాత్ర విన్న వెంటనే అవసరము, 3 లేక 4 రోజుల తోడే మీకు బాధాభాగము నివారణగును కాస్త రోజులలోనే మీకు సగానికైగా స్వస్థత కలుగుటకవచ్చినదిగును "పీనన్ కారమ్", కొద్ది వ్యయముతో, సులభముగా తేలికగా పేదింపవచ్చును దీనికి ప్రత్యేక పద్ధతి లేదు విరాహారముతో నుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు బుదివరకటి కంటే మెక్కువ రకాల ఆహారపదార్థములు తినేకొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా వంపబడును ధర: 50 మాత్రల సీసా రు 6 75 పోస్టింగు పోస్టేజి ఉచితము

అభినవ శ్రీలము

Venus Research Laboratory (A P)

P. O Box No 567, Calcutta

శాసనాలంటే భయంలేని ప్రజకు భక్తిభావమైనా ఉండాలి

త్యాగరాజ కీర్తనలకు బహుళప్రచారం అవసరమని మంత్రి సలహా

హైదరాబాదు, జనవరి 15: "నిర్బంధ భక్తితో త్యాగరాజస్వామి రచించిన కీర్తనలకు, సంగీత పరిజ్ఞులు, ప్రజలు ఇంకా ఎక్కువ ప్రచారంలోకి తీసుకొని రావాలి ప్రభుత్వ శాసనాలంటే భయంలేని ఈ రోజులలో భక్తిభావమైనా ఉండటం ఎంతో అవసరం త్యాగరాజస్వామి కీర్తనలు ప్రజలకు శాంతాత్మ్యాన్ని శాంతిని కలుగజేయగలవు" అని రవాణాశాఖ మంత్రి శ్రీ మందుముల నరసింగరావు విన్న ఇక్కడ త్యాగరాజస్వామి ఆరాధన మండిరాని ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు

త్యాగరాజస్వామి పరిషత్తు కార్యదర్శి శ్రీ గొట్టుపర్తి సుబ్బారావు, మంత్రిగారి స్వాగతమిస్తూ, ముప్పైరెండు ఏళ్లుగా ఈ పరిషత్తు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు జరుపుకున్నదని, ఈ యేడుడుత్సవాలకు ఆరాధనమండిరాన్ని ఏర్పరచగలిగామని, తెలియజేశారు. ఈ పరిషత్తు గాయకులకు మంచి ఆదరాన్ని గౌరవాన్ని ఇస్తుందన్నారు.

మంత్రి శ్రీ నరసింగరావు తమ ప్రసంగంలో ఇలా చెప్పారు:

సంగీత కళకు వృద్ధిచేయడానికి 82 ఏళ్ళుగా త్యాగరాజస్వామి పరిషత్తు కృషి చేస్తూండడం సంతోషకరం కళకు, సంగీతానికి ప్రోత్సాహమిచ్చిన రాజులకాలము పోయి నడి గనుక, ఇప్పుడు ప్రజలు, ఇటి ప్రజా ప్రతినిధి సంస్థలు బలిక కళలను పోషించవలసి ఉన్నది. అయితే ఇటువంటి ఉత్సవాలకు, యే కళలోనూ పరిణతులు కాని, మాబోటివారిని ఎందుకు పిలుస్తారో అర్థము కాదు అమాత్యులను మీరు ఆహ్వానించ కూడదని కాదు భక్తులతో నూ, పెద్దలతో నూ పాల్గొనే విద్యము కలుగ గలదన్న భావముతో, కళల్లో ఆట్టే పరిచయం లేకపోయినా, మేము రావడం పరిపాటి అయింది

నిత్యము ఏదో సంఘర్షణలో వ్యవహరించే మనుజాలికి, త్యాగరాజ సంగీతము భక్తికి కీర్తనలు, చక్కని ఉత్తేజాన్ని మనశ్శాంతిని కలుగజేస్తాయి. ఉత్తమ మయిన గానమం మానవులను పుత్తమ పథమునకు గొనిపోతుంది మన సమాజములో గానమునకు అపూర్వమైన స్థానమున్నది.

శ్రీ కృష్ణుని వేణుగానమునకు పశువులు నూడా మైమరచి తి ఆలకించేవి అని మనము వింటూ వుంటాము త్యాగరాజస్వామి భగవంతునిలో లీనమై, ఆమేయమైన భక్తిభావముతో అనేక కీర్తనలు రచించారు

ఆ కీర్తనలకు బాగా ప్రచారంలోకి తెచ్చి దేశంలో భక్తిభావాన్ని వ్యాప్తి చేయాలి. ఇప్పుడు మనదేశంలో భక్తి భావ ప్రచారం ఎంతైనా అవసరం భయమనేది లేక పోయినా భక్తి అయినా ఉండాలి ప్రభుత్వ శాసనాలన్నవి నిజమయినవన్నా పంథములో ఇప్పుడు అంతగా భయం లేదు తప్పచేస్తే, దండన తప్పదని పూర్వం భయం ఉండేది తప్పచేసినవారికి శిక్ష రాకపోయినా లేదు, ఏమైనా శ్రీముఖం పంపుతారు అని ఇప్పుడు అంటే హైకోర్టులో రిట్ దరఖాస్తు చేసి అవుచేదానికే రోజులు వచ్చాయి."

వివిధ రాష్ట్ర ప్రజలకు పరస్పర విశ్వాసము భారతదేశమంతా ఒక్కటే నన్న భావము వృద్ధి పొందాలి అటు వంటి వికసత్వ భావానికి త్యాగరాజ కీర్తనలు ఎంతో దోహదం చివ్వగలవు, ఈ తిమ ఆదరాన్నలు ఉన్నచో ఈ అవసరము జేశభక్తితోనే, మీరు పొదుపు ఉద్యమంలో పాల్గొని ప్రభుత్వానికి తోడ్పడాలి"

జేశంలో ఉత్తర దక్షిణాది భావములు, హిందీ, హిందీ వ్యతిరేక సంఘర్షణ చూస్తున్నాం కన్యాకుమారినుంచి కాశ్మీర్ వరకూ, భారతదేశమంతా ఒక్కటేనన్న భావము తిరతిరలుగా కన్పిస్తున్నది.

"పరుల పీడ వద్దనే" అని చెప్పి త్యాగరాజస్వామి ఆ శ్రీరామచంద్రుడ నే నమ్మి ఆయనతో లీనమై, గానము చేశాడు ఆ కీర్తనలను మనము ఇటు వంటి పరిషత్తుల ద్వారా వ్యాప్తి చేయాలి శ్రీ గొట్టిపర్తి సుబ్బారావు ప్రభృతులవల్ల, ఈ ఎంతగాన కళాభివృద్ధికి చేస్తున్న సేవ ప్రశంసనీయం సంగీతశాటక అకాడమీని ప్రభుత్వము నెలకొల్పి కళాకారులను ప్రోత్సహిస్తున్నది హైదరాబాదులో సంగీత నృత్య పాఠశాలఉన్నది ప్రభుత్వం చేసే కృషికి ప్రజలు, ప్రజా ప్రతినిధి సంస్థలు తోడ్పడి, గాన, నృత్యకళలను జేశంలో వృద్ధిలోకి తీసుకొనిరావాలి కళల లోనూ ఆచారములలోనూ ఉన్న భిన్నత్వంలో ఏకత్వమును దర్శించాలి ఒక మహోద్యానవనమందలి భిన్న పుష్పములు ఆ వనమున శోభ నిచ్చునట్లు, జేశములో భిన్న భాషలు, కళలు, భారత సంస్కృతి ఐక్యమునకు నిదర్శనమని గ్రహించాలి ఈ త్యాగరాజ స్వామి పరిషత్తు ఇతోధికముగా, గాన నృత్యకళాభివృద్ధికి తోడ్పడగలదని ఆశిస్తున్నాను"

శ్రీ పమిడిమర్రి చంద్రశేఖరశాస్త్రి త్యాగరాజస్వామిని గూర్చి రచించిన శ్లోకాలు చదివి, త్యాగరాజస్వామి అపూర్వ గానకళా వైభవాన్ని వివరించారు శ్రీ కోటమర్తి శంకరశాస్త్రి, సుంకా వజ్జల కృష్ణమూర్తి, శ్రీమతి టి సీత త్యాగరాజస్వామి కీర్తనలు పాడారు పద్మశ్రీ విద్యార్థి గొరవజ్జల రామమనోహరశర్మ కీర్తనలు పఠించారు

పరిషత్తు ఆధ్వర్యాన ఐదురోజులుగా జరిగిన గానోత్సవాలు నిన్నటితో ముగిశాయి ఈ ఐదు రోజుల్లోనూ జరిగిన సంగీత సాహిత్య గోష్ఠులలో, శ్రీయుతులు కొట్రా రాధాకృష్ణశాస్త్రి, రాజేశ్వరవధానులు, పుచ్చా వెంకటసుబ్బారావుయ్య శాస్త్రి, అన్నావజ్జల రామమోహనశర్మ, పంగులూరివీరరాఘవులు, చిలకలపూడి వెంకటేశ్వరశర్మ, చల్లపల్లి పంచదాత్యేశ్వరశాస్త్రి, చల్లపల్లి కృష్ణమూర్తి, వేదాంతం వీరరాఘవయ్య, కాకరాజు సుబ్బారావు, మోగలుమ్మ ప్రసూనాంబ, కోగాని వెంకటసుబ్బరాయశర్మ, బంగారు వెంకటసుబ్బయ్య శాస్త్రి, మరింగంటి పుణ్యమూర్తి, కాసుమిల్లా, పూరిరామలింగశాస్త్రి చెల్లికొండి విశ్వనాథరావు, మూరిరాజు సుబ్రహ్మణ్యశాస్త్రి బొల్లపల్లి రామసుందరరావు పంచాన్నుల విశ్వనాథశాస్త్రి, జగన్నాథరావు, పోమరాజు వీరరాజు భాగవతరావు, గొరవజ్జల ఆంజనేయశాస్త్రి ప్రభృతులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పలుచోట్ల ఉత్సవాలు

భీమవరం, జనవరి 10: శ్రీ త్యాగరాజ, శ్రీ నారాయణదాస, బాపూజీ ఆరాధనోత్సవాలు ఈనెల 4 న ప్రారంభమైనవి శ్రీ ద్వారం వర సింగరావు ఫిడేలు కచేరీ చేశారు వారి కుమారుడు దుర్గా ప్రసాదరావుకూడా ఫిడేలు వాయించారు చిలి ప్రసాదరావుకు శ్రీ గజ్జాబత్తుల రంగారావు సోదరుల తిరగ పుట్ట అర్థనూట పదహార్లను శ్రీ కె రామబ్రాహ్మణ బహుకరించి సన్మానించారు శ్రీ వెంకటేశ్వరరావు శ్రీ ముదపాక సుబ్బేశ్వరరావు భాగవతారు, ప్రసంగిస్తూ చిలి దుర్గా ప్రసాదరావు విద్యా నైపుణ్యాన్ని కొనియాడారు శ్రీకొలుమూరి వెంకట్రావు విద్వాంసులను సత్కరించారు

ర శే శ్రీ ఉప్పులపాటి అంకయ్యగారి కచేరి జరిగింది శ్రీ నేదూరి విశ్వనాథం హరికథా కాలక్షేపం చేశారు

శ్రీమతి గోపాలరత్నం గానకచేరి చేశారు. కుమారి అల్లూ సత్యవతి, శ్రీమతి డి. రత్నమాల ఫిడేలు, మృదంగ వాయించారు శ్రీయం మల్లేశ్వరరావు హరికథ చెప్పారు 7 తేదీ రాత్రి శ్రీ నిట్టల పోదులు బుర్రకథ గానం శ్రీ కొలుమూరి వెంకటేశ్వరరావు వందన సమర్పించారు

8 శే శ్రీ మంగళంపల్లి బాల మురళీకృష్ణ గాత్రకచేరి చేశారు శ్రీ కొలుమూరిసూర్యం రు116బహుమానంగా ఇచ్చారు శ్రీ వెంకటేశ్వరరావు ప్రముఖుల వందనాలు చదివారు.

త్యాగరాజ భక్తపరి అధ్వర్యాన ఈ ఉత్సవాలు జరుపుకున్నాయి.

గుడివాడ

గుడివాడ, జనవరి 10: శ్రీ వేణుగోపాలస్వామివారి దేవాలయంలో శ్రీ త్యాగరాజస్వామివారి దేవాలయంలో శ్రీ త్యాగరాజస్వామివారి ఉత్సవములు శ్రీ ముదుమూరి సుబ్బరాజు ప్రారంభోత్సవం చేశారు పాయంత్రం శ్రీ ముదుమూరి సుబ్బరాజు, కుమారి మోతీ వేదకుమారి గారలు గానకచేరీలు చేశారు ఉత్సవం వారంరోజులు జరపాలని నిశ్చయించారు.

తిరుపతి

తిరుపతి, జనవరి 12 తిరుమల కళ్యాణకట్ట మిరాసిదారుల సంఘం ఆధ్వర్యాన ఈనెల 8 వ తేదీనుంచి మూడురోజుల పాటు త్యాగరాజ వార్షికోత్సవాలు జరిగాయి

కార్యక్రమములలో కృపాపురం వాస్తవ్యుడు శ్రీ మదీశాహెబ్ బంటి ప్రముఖ కళాకారులు పాల్గొన్నారు చివరిరోజున శ్రీ కోదండరామస్వామిని ఊరేగిస్తూ ఉత్సవ మంటపం వద్దకు తీసుకొని వచ్చారు అక్కడ స్వామికి పూజలు జరిగాయి ఉత్సవాంతంలో శ్రీ త్యాగరాజస్వామి చిత్రపటాన్ని పుష్పకవిమానంలో వుంచి ఊరేగించారు ఊరేగింపునంట శ్రీయుతులు జి వేదమూర్తి, టి ఎం మణ్యుగనడివేలు, పి ఎం మునిరామయ్య బాదస్వరం వాయించారు

ఉత్సవాలను సంఘ అధ్యక్షు, కార్యదర్శులు శ్రీయుతులు పి రామయ్య, పి ఎం మునిరామయ్య నిర్వహించారు

పరదగల్లు

పరందలు, జనవరి 18: స్థానిక లలిత కళాసమితి అధ్వర్యాన శ్రీ దుర్గేశ్వరాలయంలో జరుగుతున్న "త్యాగరాజ ఆరాధనోత్సవాలు" నిన్నటితో ముగిసినవి

కొద్ది ఏర్పాటులో ఈ ఆరాధనోత్సవాలు ప్రారంభమై నా స్థానిక విద్యార్థులు: శ్రీయుతులు: వేమూల వీరన్న కిపురపు రామకోటయ్య తిరిపతులు వాయులీనమునూ శ్రీయుతులు, జాక భూషణం, తిరుపతయ్య వెంకట్రావు వీరమల్లయ్య ప్రభృతులు మృదంగ, తబలా వాద్యములనూ, శ్రీ మోహన్ రావు, కిషన్‌రావు గారలు ఘటం వాద్యంతోనూ శ్రీ రామచంద్రయ్యగారి ఎకతు, వాహబీగారి కొర్నెట్, శ్రీనివాసులు, దక్షిణ దామోదరం గారల బుల్ బుల్ తారు, శ్రీ పురుషోత్తమాచారి, లక్ష్మణాచారి మల్లయారాధ్యులు, రామలింగాచారి గారలు హార్మోనియం బృందముగానూ, ప్రత్యేకంగానూ, ఆయాజంత్రి వాద్యములు తమతమ ప్రతిభను ప్రదర్శించారు

శ్రీయుతులు ముదిగొండ వీరభద్రయ్య, రామలింగం, పందయ్య, వీరప్పయ్యాచారి, వీరభద్రయ్యాచారి దామోదర్ బాయర్, పోమభాధం, గద్దె పాంబయ్య వెంకటవరసింహాచార్యులు గారలు నాత్ర సంగీతం చేశారు.

శ్రీ బాపమాములె జగన్నాథాచార్యులుగారి హరికథా కాలక్షేపం, శ్రీమనోహర్ గారి "కథక్" నృత్యము ప్రేక్షకుల్ని ఆకర్షించినవి. జనత కళామండలి చేత సంగీతం పెండ్యాల బుచ్చికృష్ణదాసు భజన బృందమువారి హరికీర్తనాదికూడా జరిగినవి.

ఈ ఉత్సవాల్లో కమారి మంగమ్మ, లక్ష్మి, జనార్దన్ సంగీత ప్రదర్శనం ఆహూతాన్ని, ఆనందాన్ని, కలిగించినవి. శ్రీ వెంకటవర్సింహాచారి వందన సమర్పణ చేశారు.

విశాఖపట్నం

విశాఖపటనం, జనవరి 11: "సృష్టి ప్రభాతంలో వాదము ప్రధాన తీరమూ త్రం నాదబ్రహ్మోపాసన ద్వారా శాంతి చేకూరుతుంది. ఈ రహస్యాన్ని కూలంకషంగా గుర్తించి దైవాన్ని పొందు త్కరింప చేసుకొన్న మహనీయుడు త్యాగయ్య" అని విజయ త్యాగరాజసభ ఆధ్వర్యాన జరిగిన శ్రీ త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలలో శ్రీ కలూరి వీరభద్రశాస్త్రి అన్నారు.

"ఉదయం శ్రీ సీతారామస్వామి ఆలయంలో ఆరాధన జరిగింది. సంగీత పోటీలు గాయకులూ శ్రీ త్యాగరాజస్వామిని ఆరాధించారు పాయంకాలం జరిగిన సభకు డా॥ సి. మహాదేవన్ అధ్యక్షత వహించారు త్యాగయ్య రచనలలో సర్వ సాధారణమైన సాంఘిక రీతులు మొదలు జీవన్ముక్తి ప్రణాళికవరకూ వివిధ సిద్ధాంతములూ ఉపదేశకములైన వని శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి వివరించారు. భద్రాచల రామదాసు ఆరాధనా విధానాలికి, త్యాగయ్య ఆరాధనా పద్ధతికి గల తేడాలను శ్రీ శాస్త్రి వివరించారు శ్రీ గోటేటి వెంకన్నపంతులు వందన సమర్పణ చేశారు

గుంటూరు

గుంటూరు, జనవరి 11: ఆంధ్ర పంచత్, పట్టణ గాయకబృందం, త్యాగబ్రహ్మగారి పథ తిరుపున విడివిడిగా శ్రీ త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు జరిగినవి

అరండలుపేటలో శ్రీ పాలపర్తి రామమూర్తి ప్రతిష్ఠచేసి, నిర్మించిన శ్రీ త్యాగరాజ మందిరంలో ఆంధ్రపంచత్ అధ్వర్యాన ఆరాధనోత్సవం జరిగింది తెల్లవారుజామున శ్రీ ఎనిమిదులవెంకటస్వామి బృందం నాదస్వరములతో స్వామికి మేలుకొలుపు చేశారు శ్రీ బ్రహ్మా సీతారామశాస్త్రి హారార్చనతో స్వామికి పూజా విధులను నిర్వర్తించారు

ఆ తరువాత శ్రీ రావిపూడి సుబ్బారావు బృందం నాగస్వర నాదంతో స్వామిని కీర్తించారు

శ్రీమతి అమృతవల్లి త్యాగరాజ కృతులను గానంచేశారు త్యాగరాజ శేషలం వాళ్ళికి మహారతి అందజేశారు పసి ఉదయం కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ కొద్వి సత్యనారాయణ శాస్త్రి అన్నారు

పాయంకాలం కార్యక్రమానికి శ్రీ విస్సా అప్పారావు అధ్యక్షతవహించారు. కామ్రిమంతిటా సంగీత శాస్త్రాన్ని వ్యాపింప చేయడం ద్వారా త్యాగయ్య ఋణాన్ని ఆంధ్రులు తీర్చుకోవాలని శ్రీ అప్పారావు అన్నారు శ్రీమతి వ్యయంపాటుల సత్యవతి శేషమన్న కుమారి చెన్న కేశ్వరి, కుమారి బొడ్డుపల్లి హేమలత, కుమారి నిండజుమారి వద్దాణి కుమారి, శ్రీ ప్రకాష రామకృష్ణయ్య గారలు త్యాగరాజస్వామి కీర్తనలు గానం చేశారు శ్రీయుతులు మీరాసాహెబ్, బూరెల సుబ్బారావు, కె వరసింహారావుగారలు పక్కా వాయిద్యాలను వాయించారు శ్రీ పాలపర్తి రామమూర్తి ప్రసంగించారు జంధ్యాల సీతారామశాస్త్రి వందన సమర్పణ చేశారు

పట్టణ గాయకబృందం ఆధ్వర్యాన ఊరేగింపు జరిగింది అతిరుపాతి ఓంకారత్నేత్రంలో సమావేశమై కీర్తనలుగానం చేశారు శ్రీమతి రంగావధుల రాజ్యలక్ష్మి, ఆర్ విజయలక్ష్మి, పి పరోజిని శ్రీ ప్రతాప రామకృష్ణయ్యగారలు కీర్తనలను గానంచేశారు శ్రీయుతులు వెంకటసుబ్బయ్య, పి బాలాయిగారలు పక్కవాయిద్యాలను వాయించారు.

త్యాగబ్రహ్మ గానసభ ఆధ్వర్యాన జరిగిన ఆరాధనోత్సవాలలో శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరి పందరత్న కీర్తనలను గానంచేశారు శ్రీ నిండజుమారి శ్రీనివాసాచార్యులు వందన సమర్పణ చేశారు.

ఆంధ్ర గాయకమహాసభ అధ్వర్యాన రాత్రి త్యాగరాజస్వామి హరికథ జరిగింది శ్రీ అబ్బరాజు వెంకటేశ్వర శర్మ కథాగానం చేశారు డాక్టరు పి యల్ నరసింహశాస్త్రి వందన సమర్పణ చేశారు

అనపర్తి

రాజమండ్రి, జనవరి 18 శ్రీయుతులు గోలుగూరి వెంకటరెడ్డి, వ్యవసాయదారులు రాధాకృష్ణరెడ్డి, కర్రిదొరయ్యరెడ్డి గొలుగూరి బాపిరాజు, కర్ర అప్పారావు, కోటా లక్ష్మీనారాయణ, డాక్టరు వెంకటరావు, జిల్లాపరిషత్తు సభ్యులు కర్రపాటి సుబ్బారావు, కోటా వెంకటరమణ, కోటా సీతారామరాజు, కోటా సీతారామశాస్త్రి కామార్చువతో స్వామికి పూజా విధులను నిర్వర్తించారు

ఆ తరువాత శ్రీ రావిపూడి సుబ్బారావు బృందం నాగస్వర నాదంతో స్వామిని కీర్తించారు

శ్రీమతి అమృతవల్లి త్యాగరాజ కృతులను గానంచేశారు త్యాగరాజ శేషలం వాళ్ళికి మహారతి అందజేశారు పసి ఉదయం కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ కొద్వి సత్యనారాయణ శాస్త్రి అన్నారు

పాయంకాలం కార్యక్రమానికి శ్రీ విస్సా అప్పారావు అధ్యక్షతవహించారు. కామ్రిమంతిటా సంగీత శాస్త్రాన్ని వ్యాపింప చేయడం ద్వారా త్యాగయ్య ఋణాన్ని ఆంధ్రులు తీర్చుకోవాలని శ్రీ అప్పారావు అన్నారు శ్రీమతి వ్యయంపాటుల సత్యవతి శేషమన్న కుమారి చెన్న కేశ్వరి, కుమారి బొడ్డుపల్లి హేమలత, కుమారి నిండజుమారి వద్దాణి కుమారి, శ్రీ ప్రకాష రామకృష్ణయ్య గారలు త్యాగరాజస్వామి కీర్తనలు గానం చేశారు శ్రీయుతులు మీరాసాహెబ్, బూరెల సుబ్బారావు, కె వరసింహారావుగారలు పక్కవాయిద్యాలను వాయించారు శ్రీ పాలపర్తి రామమూర్తి ప్రసంగించారు జంధ్యాల సీతారామశాస్త్రి వందన సమర్పణ చేశారు

క్రీడారంగం

రంజీట్రోఫీ క్రికెట్‌పోటీ

మద్రాసుపై ఆంధ్ర గెలుపు

గుంటూరు, జనవరి 15: రంజీట్రోఫీ లీగ్ క్రికెట్ పోటీలో ఆంధ్ర జట్టు మొదటి ఇన్నింగ్స్ స్కోరుతో మద్రాసు జట్టును ఓడించింది

ఆంధ్ర జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 288 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 247 పరుగులు సంపాదించింది మద్రాసు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 207 పరుగులు రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్లు ఏమీ నష్టపోకుండా 44 పరుగులు చేసింది

ఆంధ్ర జట్టులో ఉన్న వెంకటరమణమూర్తి రెండు ఇన్నింగ్స్‌లోనూ సమర్థంగా ఆడారు వీరు తన తొలి ఆటలో 100 పరుగులు చేశారు ఆనందస్వామి ఎస్ పి కుమార్, రామారావు, ఎం ఆర్ పటేల్ కూడా బాగా ఆడారు మద్రాసు జట్టు తిరిగి పన్నిన పరుగులు సంపాదించలేక పోయి ఇన్నింగ్స్ ఓటమి పాలయింది ఆంధ్ర జట్టు బౌలింగ్ చేయటంలో మూడింటిని సైతం పుణ్యమే కారణమని చెప్పవలసి ఉంటుంది ఈ కారణాలవల్ల ఆంధ్ర జట్టు సాధించిన ఈ విజయం అన్నివిధాలుగా మూడుముచ్చటగానిలిచింది ఉన్నది

మద్రాసు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లోకూడా ఆంధ్రజట్టు మాదిరివంటి దాక్షిణ్యాన్ని చూపించి దేశపోయ్యారు వారు చేసిన పరుగులుకూడా ఆంధ్ర జట్టుచేసిన పరుగులంటే 81 తక్కువగా ఉన్నాయి ఇందువల్ల ఆంధ్ర జట్టుకు విజయం తిథ్యమని నిన్న తేలిపోయింది అందుచేతనే ఈ చివరి రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించినప్పుడు విక్రమణాన్ని చూపక కొద్ది ఆట ఆడుతుంటూ వచ్చారు పలహారానంతరం చురుకుగా ఆడారు పరుగులుకూడా బాగా చేశారు

రెండవ ఇన్నింగ్స్ ప్రారంభంలో నే జాయస, అమీరుద్దీన్ అవుటయ్యారు అప్పటికి విదు పరుగులు మాత్రమే వచ్చాయి, రామచంద్రన్ బాల్ చేసిన బంతిని జాయస కొట్టగా బాలకృష్ణన్ పట్టుకున్నారు పలహారాలకు పూర్వం మద్రాసుజట్టు బౌలర్లను ఊరికే మూడున్నరగంటలు ముప్పతిప్పలు పెట్టారు రామారావు, వెంకటరమణమూర్తి ఆడినప్పుడు 45 పరుగులు లభించాయి ఇందుకు 100 నిమిషాలు పట్టింది ముప్పతిప్పలు పెట్టారు రామారావు తరువాతి ఎం ఆర్ పటేల్ వికెట్ దగరకు వచ్చారు ఈయన 12 పరుగులు సంపాదించారు కాబట్టి పోల్ 16 పరుగులు చేశారు ఈయనను కృపాల్‌సింగ్ బాల్ చేసి ఔట్ చేశారు ఈ 16 పరుగులలో మూడు బాలు గేసి పరుగులను తెచ్చిన దెబ్బలు ఉన్నాయి రాజగోపాల్ తిరువాత రామారావు (కె పి 5) రంగంలోకి వచ్చారు అప్పటికి మూర్తి 50 పరుగులు (180 నిమిషాలలో) చేశారు మూర్తి రామారావుల పరియోధ్యి ప్రశ్నంగా సాగింది రెండేసి, బాలుగేసి చొప్పున పరుగులు సంపాదించారు 205 నిమిషాలలో స్కోరు 144 అయింది వీరిద్దరూ 60 నిమిషాలలో 64 పరుగులు సాధించారు టీ వేళకు ఆంధ్ర జట్టుకు 6 వికెట్లు ఉన్నాయి మూర్తి బ్యాట్ చేస్తున్నారు 74 పరుగులు సంపాదించారు ఇందులో 7 బాలుగేసి పరుగుల చొప్పున సాధించినవి ఉన్నాయి రామారావు 27 పరుగులు తీశారు టీ అనంతరం ఆట రంజుగా సాగింది జనంలో ఉత్సాహం రెచ్చిపోయింది గోపన్నవచ్చి రమణమూర్తి చేదోడుగా నిలబడ్డాడు మూర్తి 100 పరుగులు సాధిస్తాడు అన్నవైఖరి విజమైపోయింది మూర్తి చాలాజాగ్రత్తగా ఆడాడు ప్రథమ శ్రేణి క్రికెట్ పోటీలలో 100 పరుగులు సాధించాడు, ఆయన ఆట చాలా నిండుగా వుంది, హుందాగా వుంది ఆట అంతా ఈయన భుజాలపై నడిచినట్లు వుంది ఆయన తిన 100 పరుగును సాధించినప్పుడు జనం బ్రహ్మాండంగా హర్షధ్వానాలు చేశారు మూర్తి యువకుడు విజమైన ఆట ఆడాడు ఇతనికి మంచి భవిష్యత్తు వుంది 247 పరుగుల ఆనంతరం ఆంధ్రజట్టు రెండవ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది మూర్తి అవుటుకాలేదు 8 వికెట్లు నష్టమయినవి పాయంత్రం 4-28 ఆంధ్రజట్టు ఆట ముగిసింది మూర్తి శతాన్ని సాధించటం లోపమే ఇది ఇంతసేపు సాగింది

మూర్తి నాలుగు పరుగులు మూర్తి గానుండా వెయ్యటానికి మద్రాసుజట్టు టక్కులు, టమారాలు చాలా చూపించారు బంతిని పట్టుకోబోవటం, మొదలైన జిత్తులు చాలా ప్రదర్శించారు కాని అవి పనిచెయ్యలేదు మూర్తి 100 పరుగులు చేశాడు. మద్రాసుజట్టు రెండవ ఇన్నింగ్స్‌కు 80 నిమిషాల ఆట మాత్రమే మిగిలింది. మోహన్‌రాయ్, కె పి పటేల్ వారి ఆట ప్రారంభించిన ఎస్ పి. కుమార్, బాల్ చేశారు మద్రాసు ఆటగాళ్లు పరుగులు చురుకుగానే సంపాదించారు వికెట్లు ఏమీ నష్టపోకుండా 44 పరుగులు ఈ ఇన్నింగ్స్‌లో వారికి వచ్చాయి.

స్కోరు వివరాలు

ఆంధ్రజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 288 పరుగులు సంపాదించింది. మద్రాసుజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 207 పరుగులు సంపాదించింది

ఆంధ్రజట్టు రెండవ ఇన్నింగ్స్‌లో కె. జాయస 5 పరుగులు, ఎస్ కుమార్ రావు 26 పరుగులు, కె వెంకటరమణమూర్తి 100 పరుగులు (అవుటుకాలేదు) ఎం ఆర్ పటేల్ 12 పరుగులు, వి రాజగోపాల్ 16 పరుగులు, ఎస్ రామారావు 42 పరుగులు, ఎస్ పి కుమార్ 9 పరుగులు కె గోపన్న 6 పరుగులు, ఇతరులు 31 పరుగులు సంపాదించారు అమీనుద్దీన్ పరుగులేమీ చేయకుండానే అవుటుఅయ్యారు. మొత్తం 8 వికెట్లనష్టానికి 247 పరుగులు లభించాయి.

మద్రాసుజట్టు రెండవఇన్నింగ్స్‌లో కె పి పటేల్ 37 పరుగులు, మోహన్‌రాయ్ 18 పరుగులు, ఇతరులు 4 పరుగులు సంపాదించారు వికెట్లుమీమట్టం కాకుండానే మొత్తం 44 పరుగులు లభించాయి (స్వ వి)

కేసరి ఉన్నత పాఠశాల ఆటల పోటీలు

మదరాసు, జనవరి 16 కేసరి ఉన్నత పాఠశాల వార్షిక ఆటల పోటీలు జనవరి 17 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గోపాలపురం నగర పాలకసంఘం ఆట స్థలంవద్ద జరుగుతాయి దక్షిణ మదరాసు జిల్లా విద్యాధికారి శ్రీ ఆర్ కణ్ణుగం ఆటలపోటీని ప్రారంభిస్తారు

శ్రీశైలానికి తారురోడ్డు

హైదరాబాదు, జనవరి 16: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దోర్నాల శ్రీశైలం రోడ్డుకు తారువేసే నిమిత్తం సుమారు రు 6 లక్షలను మంజూరుచేశారు

పెంచనుదార్ల మహాసభ

హైదరాబాదు, జనవరి 16 ఆంధ్రప్రదేశ్‌లోని పింఛనుదార మహాసభ ఫిబ్రవరి లో బషీర్‌బాగ్‌లోని లేడీ హైదరీ క్లబ్ వద్ద జరుగుతుంది

ఆహ్వానసంఘం నిన్న హైదరాబాదు కలెక్టరేట్‌లో శ్రీ బర్కత్ రాయ్ అధ్యక్షతన సమావేశమై మహాసభకు కార్యక్రమాన్ని, తీర్మానాలను తయారుచేసేందుకు అనేక ఉపసంఘాలను నియమించారు

బొంబాయి మార్కెటు

బొంబాయి, జనవరి 16:

నండి 100 తులాలు	రు 188-1 0
బంగారం తులం	109-8-0
వరసు	70 2-0

ఆకాశవాణి

శనివారం, జనవరి 18

హైద

సమైక్య భారత నిర్మాణమే కాంగ్రెస్ లక్ష్యం

శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

ప్రాగ్జ్యోతిష్‌పూర్, జనవరి 15 సమైక్య భారత దేశ నిర్మాణం, దేశ ఆర్థికాభివృద్ధి భారత ప్రజల ప్రధాన కర్తవ్యాలనీ, ఈ విధులను నిర్వహించడమే కాంగ్రెస్ సంస్థ ప్రత్యేక లక్ష్యమనీ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ప్రకటించారు.

68 వ కాంగ్రెస్ మహాసభల సందర్భంగా వెలువరించిన ప్రత్యేక సంచికకు పంపినసందేశంలో శ్రీ నెహ్రూ పెనిధంగా తెలిపారు గతంలో భారత దేశానికి కాంగ్రెస్ సంస్థ సేవచేసిందనీ, చారిత్రకలక్ష్యమైన స్వాతంత్ర్యాన్ని సాధించిందనీ, భారతప్రజల ఐకమత్యాన్నీ, అభివృద్ధినీ సాధించడంలో ఇప్పుడు కాంగ్రెస్ తోడ్పడవలసి ఉందనీ శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

"అనేక సంవత్సరాల అనంతరం అస్సాంలో కాంగ్రెస్ మహాసభలు జరగడం ఎంతో సంతోషకరం ఉంది అస్సాం, తూర్పు సరిహద్దుప్రాంతాలు గత కొద్దిసంవత్సరాలుగా చాలా ప్రాముఖ్యానికి వచ్చాయి. బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో అస్సాంను విస్మరించారు మన తూర్పు సరిహద్దులో పర్వతాలు, అరణ్యాలు ఉన్నాయి అక్కడినుండి రహదారి సౌకర్యాలు ఏమీ లేవు ఇప్పుడిదంతా మారిపోయింది స్వాతంత్ర్య భావోదయంతో ఇది కొంతవరకూ మారిపోతేవుంది. తూర్పుకు మరికొంత కారణం గత ప్రపంచయుద్ధంలో తూర్పు భాగానికి ప్రాముఖ్యం కావడం యుద్ధకాలంలో పైతం భారతదేశంనుండి బర్మా మీదుగా చైనాకు ఒకరోడ్డును నిర్మించారు. విమానయానంకూడా చాలా మార్పులు తెచ్చింది ఈ సరిహద్దుకు రెండు ప్రక్కలా ఇటు భారతదేశంలోను, అటు చైనా, బర్మాలలోను గత కొద్ది సంవత్సరాలలో అనేక మార్పులు కలిగాయి ఈ సరిహద్దుకు రెండు వైపులా బలీయమైన స్వాతంత్ర్య దేశాలుఉన్నాయి ఇందువల్ల ఈ దేశాల మధ్య కాకపోకలు లేకుండా ఉండడం సాధ్యం కాకపోయింది. సరిహద్దుల మీదుగా రహదారిసౌకర్యాలను ఏర్పాటు చేయవలసి వచ్చింది. ఈవిధంగా ఈ సరిహద్దుప్రాంతానికి తక్కిన భారత దేశంతో సంబంధం ఏర్పడింది. ఇక్కడ చాలా శీఘ్రమైన పరిణామాలు ఎదురయ్యాయి. వీటిని పరిష్కరించే కృషి జరుగుతోంది; తప్పక పరిష్కారం కాతాయి."

"అస్సాం ఇతరరాష్ట్రాలు, ప్రాంతాలు ఒక్క సరిహద్దుప్రాంతాలేకాక, ఇతర దేశాలకు భారతదేశానికి సంబంధమంటివి అయ్యాయి. క్రొత్త మార్గాలను కనిపెట్టడంలో అస్సాం ప్రాముఖ్యం వచ్చింది వీటిని సరిగా వినియోగించుకొంటే అస్సాం సంపదతో తులతూగగలదు. అస్సాంభవిష్యత్తు చాలా ఆశాజనకంగాఉంది. ఇక్కడ కాంగ్రెస్ మహాసభ జరగడం అన్నివిధాలా తగినదిగా ఉంది ఈ మహాసభలు ఒక్క అస్సాంకే కాక, కొండజాతి ప్రజలు నివసించే ప్రాంతానికు మాత్రమే కాకుండా ముఖ్యమే తక్కిన భారత దేశంలో మాదిరిగా, ఇక్కడకూడా ఐక్యత సాధనే ప్రధానమైనది. రెండవది ఆర్థికాభివృద్ధి సాధన ఈ విధుల నిర్వహణే కాంగ్రెసు ప్రత్యేక లక్ష్యాలు గతంలో దేశానికి కాంగ్రెసు సేవచేసినట్లే, సమైక్య భారతదేశ నిర్మాణంలోను, భారత ప్రజల ఆర్థికాభివృద్ధి సాధనలోను ఈ సంస్థ తనపాత్రం చేయవలసి ఉంది" అని శ్రీ నెహ్రూ తెలిపారు.

ధేబర్, నెహ్రూలకు ప్రత్యేక సంచికల బహూకరణ

కాంగ్రెసు ప్రత్యేక సంచికలను తూర్పు ఉదయం ప్రధాని శ్రీ నెహ్రూకు, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్‌కు, పౌరధ్యక్షుడు పథ్యులకు రక్షణ కాంగ్రెసు మహాసభి ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ మహేంద్రమోహన్ చౌదురీ బహూకరించారు పౌరధ్యక్షుడు సమావేశమయ్యే ముందు ఈ సంచికలను అందజేశారు.

శ్రీయుతులు నెహ్రూ, ఢేబర్, డాక్టరు రాధాకృష్ణన్, శ్రీపంత్, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బ్రిటిష్ ప్రభుత్వ భారత వ్యవహారాలశాఖ మాజీమంత్రి పెథిక్ లారెన్స్, ఇతర ప్రముఖులు పంపిన సందేశాలను ఈ సంచికలో ప్రచురించారు.

ఈ సమావేశం సాంఘికార్థికాభివృద్ధి కార్యక్రమాన్ని పరిశీలించి, చిక్కులను ఎదుర్కొంటూ ముందంజ వేయాలనే నిర్ణయాన్ని మరోసారి స్పష్టంచేస్తుందని శ్రీ ఢేబర్ తెలిపారు ఇదివరలో జరిగిన గౌహతి కాంగ్రెస్ సమావేశం స్వాతంత్ర్యకాంక్షను ఉద్దీపింపజేసిందనీ, అదేరీతిని ఈ సమావేశం సోషలిస్టు సమాజస్థాపనను సాధించడానికి ఉత్తేజమీయగలదన్నారు

దేశ పునర్నిర్మాణంలో వివిధ రంగాలలోని ప్రజలు దృఢనిశ్చయంతో, ఏకత్రాటిపై నడవాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తెలిపారు.

ప్రజలు కులమతాది విభేదాలను విడనాడి, భారతీయులమనే భావంతో ప్రతివారూ వ్యవహరించాలనీ, ప్రజలలో బలమర్యాద, సహకారాలను పెంపొందించడంలోను, కష్టించి పనిచేయడంలోను కాంగ్రెసువాదులు మార్గదర్శకులు కావాలని శ్రీ పంత్ అన్నారు

1926 లో జరిగిన గౌహతి కాంగ్రెస్ సమావేశాన్ని శ్రీ పెథిక్ లారెన్స్ ప్రస్తావించి, అప్పుడు తామీ సభికులు హాజరయ్యామన్నారు స్వాతంత్ర్య భారతదేశ పునర్నిర్మాణానికి ఈ సమావేశం దోహదం చేయగలదనీ, ప్రపంచంలో భారతదేశం ప్రముఖపాత్ర వహించాలనీ, ఇందువల్ల భారతప్రజలు తమ అభివృద్ధికి చేసేకృషి విజయం కావాలని కోరుతున్నామనీ ఆయన అన్నారు

వివిధపక్షాలమధ్య అంగీకారం విస్తృత అవకాశంపై నంబూద్రిపాద్ సూచన

ప్రాగ్జ్యోతిష్‌పూర్, జనవరి 15 : వివిధపక్షాలమధ్య ఒప్పందానికి విశాల అవకాశాలు ఉండటం, పాధ్యమైనంత వరకు ప్రజల జీవితానికి సంబంధించిన విషయాల్లో సమిష్టి కృషికి చర్యలు తీసుకోవటం-యీ అంశాలను 68 వ కాంగ్రెసుకు, యిక్కడ సమావేశమైన జాయకులు, తదితర మిత్రులు, పరిశీలించాలని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ యమ్. ఎస్. నంబూద్రిపాద్ కోరారు.

ప్రాగ్జ్యోతిష్‌పూర్ కాంగ్రెసు సమావేశం సందర్భంలో జరుపబడుతున్న ప్రత్యేకసంచికకు సందేశం పంపుతూ, కమ్యూనిస్టు ముఖ్యమంత్రి పైవిధంగా సూచించారు

పెథిక్ లారెన్స్ సందేశం

ప్రాగ్జ్యోతిష్‌పూర్, జనవరి 15 భారత దేశం త్వరితగతిని పురోగమిస్తున్నదని లార్డ్ పెథిక్ లారెన్స్ 68 వ కాంగ్రెసు సమావేశానికి ఒక సందేశం పంపిస్తూ అన్నారు.

ఈ సందర్భంలో తాయన ఇంకా ఇలాగ అన్నారు

"వా చిన్నతనంలో భారతదేశాన్ని గురించి ప్రపంచమంతా ప్రాచ్యదేశ మన్నదు మారదని అనేవారు. ఇప్పుడా కాలాలన్నీ మారిపోయాయి. ఇప్పుడెవరు అలాగనలేరు."

మారిన యుగానికి అనుకూలంగా భారతదేశంలో జరిగే మార్పుల్ని పరిశీలించడానికి శ్రీ పెథిక్ లారెన్స్ గత మాసంలో భారతదేశం సందర్శించారు. తమ సందేశంలో తాయన ఇంకా ఇలా అన్నారు:

"పూర్వం 1926 నేను గౌహతి కాంగ్రెసు సందర్భంలోనప్పుడు కాంగ్రెసు ఇంకా దేశస్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నది ఇప్పుడు భారతదేశం ప్రపంచంలో గొప్ప రాజ్యాలసరసాయి అందుకొన్నది అప్పుడు కామన్వెల్తులో యూరోపియనుల స్వతంత్ర రాజ్యాలే ఉండాలి. ఇప్పుడు ఆసియా స్వతంత్ర రాజ్యాలు కూడా కామన్వెల్తులో ఉన్నాయి" అన్నారాయన

ఖాదీ, గ్రామపరిశ్రమల మండలి కృషి

అంచనాకు సలహాసంఘ నియామకం

ప్రాగ్జ్యోతిష్‌పూర్, జనవరి 14 భారత ఖాదీ, గ్రామోద్యోగ మండలి పథకాలను కట్టుదిట్టంగా అమలుజరుపుతున్న ప్రాంతాల్లో, యీ మండలి కృషిని క్రమానుగతంగా పరిశీలించి, అంచనా వేసే నిమిత్తం, ఒక సలహా సంఘాన్ని నియమించారు

గ్రామ ఆర్థిక వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధిపరచే ఉద్దేశ్యంతో, 1954 లో యీ పథకాలను ప్రారంభించారు ఆయా ప్రాంతాల్లో లభించే సాధన సంపత్తిని, కార్మికులను వినియోగించటంద్వారా యీ అభివృద్ధి సాధించాలని, ఖాదీ గ్రామోద్యోగమండలి నిర్ణయించింది.

ఈ పథకాలను ప్రారంభించిన మూడేళ్ల గ్రామాల్లోను, అందరికీ ఉద్యోగాలు, చూపించటంతోపాటు, ఆ ప్రాంతం సమంగా అభివృద్ధి చెందేటట్లు, యీ మండలి కృషి సాగిస్తున్నది.

ఈ సలహా సంఘానికి శ్రీ వైకుంఠ్‌లాల్ మెహతా అధ్యక్షులుగా ఉంటారు. శ్రీయుతులు జయప్రకాశ్ నారాయణ్, అన్నాసాహెబ్ సహస్రబుద్ధే, ఆనంద్ ప్రసాద్ చౌధరీ, విచిత్ర నారాయణ్ శర్మ, ప్రాణ్‌లాల్ కపాడియా, రూపేర్ భాయ్ పటేల్ సభ్యులుగా నియమితులైనారు

ఖాదీ అద్దకం, రంగువేయటానికి విద్యుచ్ఛక్తిని ఉపయోగించే అంశాన్ని పూర్తిగా పరిశీలించే నిమిత్తం, యీ మండలి, మరో సంఘాన్నిగూడా నియమించింది.

గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమం

వనితలకు నెహ్రూ సలహా

ప్రాగ్జ్యోతిష్‌పురం, జనవరి 14 పెద్దపెద్ద మహాసభల కన్న ఇంటింటితో సంబంధం ఏర్పాటు చేసుకోవాలని కాంగ్రెసు మహిళలకు ప్రధాన మంత్రి నెహ్రూ ఇవ్వాళ సలహా ఇచ్చారు

ప్రదేశ్ కాంగ్రెసు మహిళా విభాగాల కార్యకర్తల రహస్య సమావేశంలో మాట్లాడుతూ "తమతమ వార్డులు, మొహల్లాలు గ్రామాల్లో మహిళలు సాంఘిక విద్యా తరగతులను నిర్వహించాలని" నెహ్రూ సెప్పారు ఆరోగ్యం, ఆహారంకు సంబంధించిన విషయాలను కూడా పరిశీలించాలన్నారు.

చిన్న మొత్తాల పొదుపు పుద్యమాన్ని ప్రచారం చేయటానికి ప్రత్యేకంగా పూనుకోవాలని ప్రధాన మంత్రి విజ్ఞప్తిచేశారు

"భారత మహిళలతో నన్నిహితం అవటానికి ఇది కొన్ని మార్గాలు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో సాంఘిక ఆర్థిక విప్లవం జరగవలసివుంది అఖిలభారత కాంగ్రెసు మహిళా విభాగంతో నాకు అంతగా పరిచయంలేదు అయితే స్త్రీల శక్తి సంక్షేమ రంగంలో జరుగుతున్న కృషిని వింటుంటే చాలా సంతోషంగా వుంది స్త్రీల స్థాయిని బట్టి వీధిశుభ్రతకు సాగరికత పెల్లడి అవుతుంది సాంఘిక సేవ, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక పరిస్థితులను మార్చటంలో స్త్రీలకు మంచి అవకాశంవుంది. సమాజాభివృద్ధి కార్యక్రమంతో మహిళా విభాగం తమ కార్యక్రమమును ఏర్పాటు చేసుకొని చిన్న చిన్న ప్రాంతాలను తీసుకొని స్త్రీలకు భావాలను చెప్పుతూ దేశ పరిస్థితులను తెలియజేస్తూ కేంద్రీకృత కృషిచేయాలి కార్యకర్తలు తాము శ్రేష్ఠులనే భావం లేకుండా పనిచేసినప్పుడే ఫలితం వుంటుంది" అని నెహ్రూ అన్నారు.

మూడు ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలు మినహా అన్ని సంఘాల మహిళా విభాగాల సమావేశ కార్యకర్తలతోసహా దాదాపు 60 మంది మహిళా కార్యకర్తలు శ్రీమతి ఇందిరా గాంధీ అధ్యక్షతను జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెసు కార్యదర్శుల శ్రీయుతులు శ్రీమన్నారాయణ కె. సి. సూరజన్ నాయర్ కూడా హాజరయ్యారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు యన్ ఢేబర్ సమావేశంలో మాట్లాడుతూ కార్యకర్తలు, ఎవరి సంక్షేమం కొరకు పనిచేస్తున్నారో వారికి సన్నిహితము, పత్ సంబంధం లేకపోతే సంతృప్తికరమైన ఫలితం చేకూరదన్నారు జాతీయ పొదుపు పుద్యమంలో మహిళా కార్యకర్తలు ఎక్కువశ్రద్ధ వహించాలనీ పరిష్కృత నిబంధనా పరిశీలిందు సంస్థలో మహిళా కార్యకర్తలకు బాగా పెరిగిందని శ్రీ ఢేబర్ చెప్పారు

శ్రీమతి ఇందిరాగాంధీ గత సంవత్సరంలో మహిళా విభాగం నిర్వహించిన కార్యక్రమమును వివరపర్చారు.

మారిన సంవత్సరం కార్యక్రమంలో అనేక రంగాలలో స్త్రీలకు శిక్షణ ఇచ్చే ఏర్పాటేగాక దుర్భిక్ష ప్రాంతాలలో పాలపిండి, పథ్యాలు ఔషధాలు పంపిణీలాంటి సహాయ కార్యక్రమాలుకూడా పున్నాయనీ, ఆహారం పొదుపాటుంచా దేశ అవసరాలకు అనుగుణంగా అలవాట్లు మార్చుకు ప్రజలలో మహిళలు పని చేయాలని కూడా శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు

స్త్రీ సంక్షేమ కార్యక్రమం నిమిత్తం 'మహిళాదినం' జరిపే విధి విధానాలు చేయాలని సమావేశంలో నిశ్చయించారు. కస్తూర్బాదినమును మహిళా దినంగా జరపాలని కూడా తీర్మానించారు

అన్ని రాష్ట్రాలలోను మండల, జిల్లా స్థాయిలో మహిళా కార్యకర్తల నిమిత్తం శిక్షణ శిబిరాలను నిర్వహించాలని కూడా మరొక తీర్మానం చేశారు

అఖిలభారత కర్షక సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 18 మార్చి 15 వ తేదీని భారతప్రధాని శ్రీ నెహ్రూ ఇక్కడ ప్రారంభించే రాబోయే అఖిల భారత కర్షక సమావేశానికి దేశంలో అన్ని ప్రాంతాలనుండీ రాబోయే మంది కర్షకులు హాజరుకాగలరని తెలుస్తున్నది.

ఈ సమావేశం భారతకృషిక్ సమాజ్ ఏర్పాటు చేస్తున్నారు మార్చి 14 మొదలుకొని 19 వరకు జరిగే ఈ సమావేశంలో వ్యవసాయ సమస్యలపై చర్చలు జరుగుతాయి మొదటి రోజున ఏర్పాటుచేసిన "వ్యవసాయాభివృద్ధిలో కర్షక సంఘపాత్ర" అనే గోష్ఠిలో దేశంలో విఖ్యాత వ్యవసాయ నిపుణులు పాల్గొంటారు

భారతకృషిక్ సమాజ్ అధ్యక్షులు, భారత వ్యవసాయశాఖమంత్రి శ్రీ పంజాబ్‌రావ్ దేశముఖ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు

ఈ సందర్భంలో వ్యవసాయగ్రామ పరిశ్రమల ప్రదర్శనం ఏర్పాటు చేస్తున్నారు.

చెకోస్లావేకియా ప్రధాని శ్రీ విలియం సిరోకీ 11 వ తేదీన మద్రాసు వచ్చినప్పుడు ఆయనకు పౌర సన్మానం జరిగింది ఎడమనుంచి: శ్రీ సిరోకీ, శ్రీమతి శారా చెరియన్, శ్రీ డి పార్థసారథి (నగరపాలక సంస్థ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు), శ్రీ సిరోకీ వెంట వచ్చిన బృందం



చెకోస్లావేకియా ప్రధాని శ్రీ విలియం సిరోకీకి మద్రాసు శాస్త్రీయ గవర్నరు శ్రీ పి వి రాజమన్నారు తంజావూరు శిల్పాలతో తయారైన రజతపళ్లాన్ని బహూకరించారు.

విశాఖపట్టణం ఎ వి ఎన్ కళాశాలలో జరిగిన అంతర్ కళాశాలల విద్యార్థుల విశాఖాక్షాభినయం పోటీలలో ప్రథమ బహుమతిపొందిన కోకినాడ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి శ్రీ ఎం వెంకటేశ్వరరావు

కాశ్మీరు సమస్యను పరిష్కరించే ఉద్దేశ్యంతో సమితి పంపిన దూత డా॥ ఫ్రాంక్ గ్రాహం 18 వ తేదీన న్యూఢిల్లీలో ప్రధాని శ్రీ నెహ్రూను సందర్శించారు

త్వరలో పరిశ్రమలకు చౌకగ అణువిద్యుత్తు

---డా॥ భా భా వెల్లడి

బెంగుళూరు, జనవరి 18 దేశంలో పరిశ్రమలను నడిపించడానికి త్వరలో శక్తి అణుశక్తి ఉపయోగపడుతుందని, ఈ పని తక్కువ ఖర్చుతోగూడా జరుగుతుందని భారత అణుశక్తి సంఘం అధ్యక్షుడు డా॥ హెచ్ భా భా నేడు మైసూరు విశ్వవిద్యాలయంలో శ్రీ కృష్ణరాజేంద్ర రజతోత్సవోపన్యాసం ఇస్తూ వెల్లడిచేశారు

"బొగ్గుకన్నా తక్కువ ఖర్చుతో అణుద్రవ్యంతో శక్తిని ఉత్పత్తి చేయవచ్చు బొగ్గుగనులకు దూరంగావున్న ప్రాంతాలలో, ఈ అణుశక్తి మరీ చవుక అనిపించే స్థితి ఏర్పడుతుంది" అని ఆయన ఈ సందర్భంలో అన్నారు

దేశంలో ఇప్పుడు బొగ్గుగనులన్నా, 30 రెట్లు అధికంగా థోరియం, ఉరేనియం గనులు పున్నట్లు, ఇంతకరకు జరిగిన పరిశోధనవల్ల తేలిందని, ఇందువల్ల మూడు సంవత్సరాలు రోండ్లపాటు, దేశంలో ప్రతిఒక్కరు, కాగా అభివృద్ధి చెందిన దేశాలలో ప్రతిఒక్క మనిషి వాడుతున్నంత శక్తిని, ఉపయోగించుకునే శక్తి తమ దేశానికి వున్నదని తేలుతున్నదని ఆయన వివరించేశారు.

డా॥ భా భా తూలా అన్నారు "భారత దేశంలో పరిస్థితులు విచిత్రమైనవి అందువల్ల, దేశంయొక్క అన్ని పారిశ్రామిక అవసరాలకు, ఈ అణుశక్తి వాడుకు పనికొస్తుంది అన్నారు ఇలా వాడుకున్నందువల్ల అది ప్రియం అనిగూడా అనిపించదు మన దేశంలో అధిక ప్రాంతం బొగ్గుగనులకు దూరంగావుంది ఈ ప్రాంతాలన్నింటికి త్వరలో అణువిద్యుత్తును కాకగా సరఫరా చేయవచ్చు, మనకు వున్న అణుద్రవ్యాన్ని శక్తిగా రూపొందించే నైపుణ్యం, ఇంకో ఏండ్లలో మనకు సమకూరుతుంది అప్పుడు ఇక పరిశ్రమలను పెంపొందించడానికి డబ్బు చూచుకోవడం ఒక్కటే మిగిలివుంటుంది

"భారతదేశం అణుశక్తి పరంగా లక్ష్యం ఆవుతుందనడానికి మూడుముఖ్య కారణాలు వున్నాయి. (1) బొగ్గుగనులు వున్న పద్దతి (2) రవాణా సౌకర్యాలు తగినంతగా లేకపోవడం (3) కొన్ని ప్రాంతాలలో విద్యుత్తుమృగ్యం అయివుండటం మనదేశంలో ఇంతవరకు తెలిసిన బొగ్గుగనుల 100 కి 66 వంతులు బీహారు, బెంగాలులలో వున్నాయి 1955లో దేశంలో ఉత్పత్తి అయిన బొగ్గులో 100 కి 80 వంతులు ఈ రెండు రాష్ట్రాలలోనే ఉత్పత్తి అయింది ఇందులో కొంత భాగాన్ని 1500 మైళ్ళ దూరానికి గూడా విద్యుత్తు తీసికోవడం పంపించవలసి వస్తోంది ఇక ఈ బొగ్గును దూరప్రదేశాలకు పంపించడానికి అవుతున్న ఖర్చులో ఎక్కువ భాగాన్ని, దేశంయొక్క ఆర్థికక్షేమం కోసం ప్రభుత్వం భరించవలసి వస్తోంది బెంగాలు, బీహారు బొగ్గును, రాజస్థాన్ వంటి ప్రాంతంలో ఈ సహాయంలేకుండా అమ్మాలంటే టన్ను 11 కి 80 రూపాయలపైన అవుతుంది. ఈటన్ను బొగ్గును ఉపయోగించి విద్యుత్తు కి తయారుచేస్తే కిలోవాట్ 1 కి 4.7 పయా పైసలు అవుతుంది బొగ్గే ముందుముందు, బొగ్గు ఖరీగు గూడా పెరుగే ఎత్తుకన్పిస్తోంది అందువల్ల మనదేశంలో అణుశక్తిని ఈ బొగ్గు శక్తితో పోలిస్తే, సరసమైన ధరకే అణుశక్తి లభించగల చిహ్నాలు కన్పిస్తున్నాయి అదీగాక, మన పాంతికి పరిజ్ఞానం పెరిగిపోతే, అణుశక్తి చౌక అవుతుంది.

ఉదజని శక్తి మీద ఆదుపు

బ్రిటన్‌అమెరికాలపరిశోధన ఫలితాల ప్రకటన

వాషింగ్టన్, జనవరి 14 ఉదజని అణుశక్తిని అదుపులో ఉంచడాన్ని గూర్చి తాము చేసిన పరిశోధనల ఫలితాలను, అమెరికా బ్రిటన్‌లు జనవరి 29వ ప్రకటిస్తాయి అని అమెరికా అణుశక్తి సంఘం నేడు ప్రకటించింది

సిరియాలో టర్కీ సైన్యాల ప్రవేశం

దమాస్కస్, జనవరి 14 : క్రిందటి వారం, టర్కీ సైన్యాలు, సిరియా భూభాగంలోకి చొచ్చుకొని వచ్చి, ప్రజలపై ఒకగంటసేపు కాల్పులు జరిపాయని, సిరియా సైనిక కార్యాలయ ప్రతినిధి ఒకరు చెప్పారు ఆ సైన్యాలను తిరుగుకోమంటి వెడలవడిపోమని గూడా సిరియా అన్నారు

సిరియా ప్రజలలో ఎవరూ మరణించలేదు గత శనివారం జరిగిన యీ సంఘటనను పర్యవేక్షించే నిమిత్తం, పరిశీలకుడు ఉద్యోగులు సమావేశం అవుతున్నారు

టర్కీ సైన్యాలు దాదాపు 50 గజాల మేర తమభూభాగంలోకి చొచ్చుకొని వచ్చాయని, సిరియా ప్రతినిధి చెప్పారు

దేశంఅంతటా శాంతివాంఛ

ఉభయులు ఒకేస్థాయిలో ఉన్నారని సిరోకీ ప్రకటన

కలకత్తా, జనవరి 14 శాంతికోసం జరుగుతున్న ప్రస్తుత పోరాటంలో, భారత, చెకోస్లావేకియా దేశాలప్రజలు సమస్థాయిలో ఉన్నారని, చెకోస్లావేకియా ప్రధాని శ్రీ విలియమ్ సిరోకీ చెప్పారు

'మీ దేశంలో ఎక్కడికి వెళ్లి చూచినప్పటికీ, శాంతిస్థాపనకోసం జరుగుతున్న కృషితో పాటు, సమాజేవన మంత్రాలను పఠించటంలో, గాఢవాంఛ, మనోనిశ్చయాలు కనిపించాయి' అని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ సిరోకీ తెలియజేశారు

చెకోస్లావేకియాకూడా, తన విదేశాంగ విధానంలో శాంతియుత సహజీవన మంత్రాలను పాటిస్తుందని వివరించారు.

తమ యీ భారత పర్యటన మూలంగా, ఉభయదేశాల స్నేహ సంబంధాలు యింకా విస్తృతం అవుతాయన్నారు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ శ్రీ సిరోకీకి స్వాగతంచెప్తూ, అగ్రరాజ్యసమావేశం విషయంలో మార్షల్ బుల్గానిన్ చేసిన సూచనమూలంగా, భయవిద్వేషాలు సమసిపోయి, ప్రపంచం సుఖీమం అవుతుందని ఆశిస్తున్నామన్నారు

ఫ్రెంచి ప్రధాని గైలార్డ్ సూచన

పారిస్ జనవరి 14 రష్యా సూచించిన అగ్రరాజ్యాలసమావేశానికుముందు విదేశాంగ మంత్రులు సమావేశం కావాలని ఫ్రెంచి ప్రధాని శ్రీ ఫెలిక్స్ గైలార్డ్ సూచించారు. ఈ అగ్రరాజ్యాల సమావేశాన్ని మిక్కిలిజాగ్రత్తతో ఏర్పాటుచేయాలనిగూడా వారిరువురూ అన్నారు

ముందు సమావేశమయ్యే విదేశాంగ మంత్రులు విషయపరిశీలనచేయుచుండా, తరువాత ఆరంభించవలసిన అగ్రరాజ్యాల సమావేశానికి తన కార్యక్రమాన్ని నిర్ణయిస్తారని ఫ్రెంచి ప్రధాని తెలియజేశారు

రష్యా ప్రధాని మార్షల్ బుల్గానిన్ ప్రతిపాదనలకు శ్రీ గైలార్డు యిచ్చిన సమాధానం, అన్ని ముఖ్యాంశాలపై అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ తెలిపిన సమాధానాన్ని పోలి ఉన్నది.

భాష సార్వజనీనతకు విపులప్రజాదరణముఖ్యం

శాసనంద్వారా సాధ్యంకాదని కృష్ణమీనన్ హెచ్చరిక

కటక్, జనవరి 14 'శాసనాన్ని చేయటంద్వారా, ఏ భాషకుగూడా సార్వజనీనత సిద్ధించదు ఒక భాష సార్వజనీనం కావాలంటే, అది విపులప్రజాదరణ పొందిఉండాలి' అని ఒరిస్సా కేరళ సమాజం ఏర్పాటుచేసిన సన్మానసభలో ప్రస్తుత భాషావివాదంపై మాట్లాడుతూ, రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ హెచ్చరించారు.

కాలానుగుణంగా వ్యక్తుల్లో మార్పు యుగధర్మంలో విశ్వాసం ఉంచాలని నెహ్రూ హితవు

ప్రాగ్జ్యోతిష్‌పూర్, జనవరి 14 "గాంధీజీ కొన్ని ప్రధానమైన సిద్ధాంతాలను ప్రతిపాదించారు ఆ సిద్ధాంతాలు అలాగే ఉన్నప్పటికీ, సమాజంలో వస్తున్న పరిణామానికి అనుగుణంగా, విధానాలు మార్పు చెందుతున్నాయి చరిత్ర మనకుబోధించిన పాఠం ఇది" అని అఖిలభారత ఖాదీ, గ్రామ పరిశ్రమల ప్రదర్శన ప్రారంభోత్సవ సమయంలో ప్రసంగిస్తూ, ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పారు యుగధర్మాన్ని విశ్వసిస్తూ, పరిణామాత్మకమైన యీ ప్రపంచంలో సమాజంగూడా మారుతున్నదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి మార్పుఉండనిది ఒక్కటే మాత్రమే కాలానుగుణంగా, మానవులందరూ మారుతూనే ఉండాలి లేకపోతే వారు కాలగమనంలో వెనుకబడి, ఒక విధమైన స్థాణువులమాదిరి రూపొందుతారు అని ప్రధాని హెచ్చరించారు.

దీనికి ఒక తార్కాణాన్ని పేర్కొని ఒక బాలుడు ఎదుగుతున్న కొద్దీ, అతని దుస్తులుకూడా మార్పు చెందుతుంటాయని, లేకపోతే అతనిని అంటిపెట్టుకొని ఉన్న ఉడుపులు ముక్కలు ముక్కలై పోతాయని అన్నారు.

లక్షం పరిశ్రమలతో పాటు, భారీ పరిశ్రమలు గూడా ప్రక్కప్రక్కన అభివృద్ధిచెందాలని ప్రధానిసూచించారు

ప్రస్తుత ప్రపంచంలో, భారత సాంకేతిక, ఆర్థిక విధానాలు మార్పు లేకుండా స్థిరంగా ఉంటే అవకాశం లేదని, కాలానుసారంగా యీ విధానాలు పరిణామం చెందాలని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు.

ఈ విషయం, ఒక్క భారతదేశానికి మాత్రమే కాకుండా యావత్ప్రపంచానికి వర్తిస్తుం దన్నారు.

ఇంతకుముందు కేంద్ర వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, యీ ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరుపుతూ, అనేకమందికి ఉద్యోగాలు కల్పించటానికి, ఖాదీ, కుటీర పరిశ్రమలు ఆవశ్యకమని తెలియజేశారు

తనవిషయంలో తన అభిప్రాయాలు ఎప్పటికీ, హిందీ దేశంయొక్క అధికారభాషగా ఉండాలని రాజ్యాంగం నిర్ణయించిందని వివరించారు. అది పరిపాలనా సౌలభ్యానికి సంబంధించిన అంశమంటూ, భారత రాజ్యాంగం హిందీని ప్రభుత్వభాషగా మాత్రమే పేర్కొన్నదని అంగేగాని, భారత జాతీయ భాష అని చెప్పలేదనీ శ్రీ మీనన్ వివరించారు

ఇంగ్లీషు, ఫ్రెంచి, రష్యా, జర్మనీ, భాషలలో ఏదైనా ఒక అంతర్జాతీయ భాషను నేర్చుకుంటే తప్ప, ప్రజల అభివృద్ధి చెందటంసాధ్యంకాదన్నారు.

విదేశభాషలను గురించి ఆలోచిస్తే, హిందూస్తానీ, సంస్కృతము, ఉర్దూ, దేశ తమ మాతృభాష అయిన మళయాళం, దేశంలోని వివిధ ప్రాంతాల వారికి పరాయి భాషలేనని రక్షణ మంత్రి తెలియజేశారు

కే సి బి రిజిస్టర్డు పథకాలు "అల్పేక్షియన్" పుస్తకాలు అమ్మబడును. ఒక్కొక్కటి రు 150/-

అజంతా హోటల్,
చెరుకుపల్లి, గుంటూరు (జిల్లా).

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, గుడివాడతాలూకా, పెదమద్దాలి పంచాయతీ దేరియాల్లోని యీ దిగువ నుదివరించిన పనులుచేయుటకు సీలు వేసిన టెండర్లు యీదిగువ పంక్తిలో చేసినవారిచే 1958 జనవరి 22 వ తేదీ మంగళవారము మధ్యాహ్నము 3 గంటల వరకు తీసుకోబడును

టెండరువివరములు యీపంచాయితీ ఆఫీసుపనిచేయు వేళలయందు పొందవచ్చును.

రోడ్డుపనులు క్వారీరబ్బీసు డిపాజిట్ యస్టిమేటులిలువ రు 7025/- రు.355/-

మట్టిపనులు—స్మశానములకు యస్టిమేటు
విలువ రు 1450/ రు. 80/-
రు 8475 రు 485/-

ఎన్ భాస్కరరావు, ప్రెసిడెంటు

తెల్ల వెంట్రుక లుండవు
(GOVT REGD)

రంగులమరుచి మోవపోయిన, అది శాశ్వతమే మనువాన "విశ్వకర్మాన్ తైలం" అనేక వనమూలికలతో ఆయుర్వేదపద్ధతిలో తయారైనది. 50 సంవత్సరాల వయస్సువరకు వెంట్రుకలవు నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనమునిచ్చును ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బులు రావియదు, "క్షణకళక్తి" వి కంటిమీదను వృద్ధి చేయును కొద్దిగా వెరసివుంటే ఒక సీసా రు 5, 8 సీసాలు రు 12, పదమూ వ

గంటల పంచాంగం

శోభకృత్సంవత్సరం పుష్య బహుళ త్రయోదశి 1958 సం॥ జనవరి 17 శుక్రవారం సు॥ త్రయోదశి రా 2.50 క్యేష్ఠ 8.26 వర్జ్యం 16.37 ల 18.15 సు.

బహు చతుర్దశి జనవరి 18 శనివారం సు॥ చతుర్దశి రా 8.5 మూల 8.59 వర్జ్యం 7.21 ల 8.59 సు వర్జ్యం 18.56 ల 20.36 సు.

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు మొదటిదిగా
కవకవ తుత్రిదుకు తన తుదుంబక్క కగి జా
పొందుంక నని పేయుటనికి
మహాయుతుం కవకుమర్కకవకుంలు కెల్లిక్
(మహాశారదకు)

పుష్యలంబ సం॥ పౌష బహు త్రయోదశి
శుక్రవారం

అధికారభాషపై తీర్మానం

"హిందీయే అధికారభాష. ఈ నిర్ణయానికి తిరుగు లేదు. రాజ్యాంగంలోని గడువునాటికి ఈ నిర్ణయాన్ని పూర్తిగా అమలు చేయక పోవచ్చును. 1965 వ సంవత్సరం నాటికి కాకపోయినా, ఆ తరువాత ఐదు సంవత్సరాలకో, పది సంవత్సరాలకో ప్రభుత్వ వ్యవహారాలను ఇంగ్లీషులో జరపడం మానివేసి, అన్ని వ్యవహారాలను హిందీలోనే జరపక తప్పదు." అధికారభాష విషయంలో జరుగుతూవున్న ఆందోళనపై కాంగ్రెస్ నాయకుల అభిప్రాయం ఈ విధంగా వున్నది. కాంగ్రెస్ మహాసభ ఆమోదానికి సారధ్య సంఘం తయారుచేసిన తీర్మానం ఈ అభిప్రాయాలనే ప్రతిబింబిస్తున్నది. ఇంగ్లీషే అధికార భాషగా వుండాలని కోరేవారిని తృప్తిపరచడానికి అన్నట్టు సారధ్యసంఘ తీర్మానం అశాభావ విశిష్టతను, ప్రాధాన్యాన్ని ఉగ్గడించింది. రాజ్యాంగం పేర్కొన్న "జాతీయభాషల" అభివృద్ధికి, వికాసానికి కృషి జరుగవలసి వుంటుందని సారధ్యసంఘ తీర్మానం సూచించింది

ఈ తీర్మానం ఎన్ని విషయాలను ప్రస్తావించినా హిందీని అధికారభాషగా చేయరాదని, ఇంగ్లీషునే అధికార భాషగా వుంచాలని దక్షిణ మండలం ప్రముఖులు చేసిన విజ్ఞప్తికి సరియైన సమాధానాన్ని ఇవ్వలేదు ప్రధాన విషయాన్ని విడిచి, ఏ భాష ఎలాంటిది? ఏ భాష అభివృద్ధికి ఏ చర్యలు తీసుకోవాలి? మొదలైన విషయాలకు సారధ్య సంఘం ప్రాధాన్యం ఇవ్వడం బట్టి, అధికారభాష కాగల అర్హత హిందీకి మాత్రమే వున్నదని సహేతుకంగా సమర్థించడం సారధ్యసంఘానికి సాధ్యం గాలేదని భావింపవలసి వస్తున్నది. ఇతర ప్రాంతీయ భాషలను ప్రోత్సహించినట్లే హిందీని కూడా ప్రోత్సహించవచ్చును ఏ భాషగాని అధికార భాషగా రూపొందడానికి, ఆ భాష కా అర్హతలుండాలి. శాస్త్ర, సాంకేతిక అవసరాలను తీర్చ కలిగి వుండాలి. హిందీలో లేని పదాలను, ఇతర భాషలనుంచి సేకరింపవచ్చునని కొన్ని ఇంగ్లీషు పదాలకు సమానార్థకాలు లేనంతమాత్రాన ఎల్లకాలం ఇంగ్లీషునే అధికారభాషగా వుంచాలని కోరడం సమంజసం గాదని హిందీవాదులు ఆక్షేపిస్తున్నారు.

1965 వ సంవత్సరం తరువాత ఇంగ్లీషును ప్రభుత్వ వ్యవహారాల్లో స్థానం వుండరాదని ఆందోళన చేస్తున్నవారు హిందీ అధికార భాషగా ప్రయోజనపడేటట్లు చేయడానికి ప్రయత్నింపవైనా ప్రయత్నించడం లేదు. ఎనిమిది సంవత్సరాల క్రితం రాజ్యాంగ శాసనం అమలుకు వచ్చిన తరువాత హిందీ భాషలో కల్గిన అభివృద్ధి ఎంతో హిందీవాదులు తెలుసుకోకలిగితే వారు 1965 నాటికి ఇంగ్లీషును తొలగించి హిందీని ఆ స్థానంలో ప్రతిష్ఠించ లేమని గ్రహింపగలరు.

సారధ్య సంఘం అధికార భాష విషయంలో ఆచరణ యోగ్యమైన విధానాన్ని రూపొందించడానికి ప్రయత్నింపక, వివిధ ప్రాంతాలఅభిప్రాయాలను సమన్వయపరచి రాజీ మార్గాన్ని సాధించడానికి ప్రయత్నించడం విచారకరం. అధికార భాషగా ఇంగ్లీషునే వుంచడం ప్రయోజనకరమా? హిందీని ప్రవేశపెట్టడం ప్రయోజనకరమా? పరిపాలనకు, ఏ భాష ఎక్కువ సౌకర్యంగా వుంటుంది? అన్న ప్రశ్నలకు సూటిగా సమాధానం ఇవ్వవలసి వున్న సమయంలో సారధ్యసంఘం ఈ బాధ్యతను నిర్వర్తింపలేకపోయినది. విషయాలను శాస్త్రదృష్టితో పరిశీలించి, సామరస్యంతో సమస్యా పరిష్కారానికి పూనుకొనక, ఈ వ్యవహారాన్ని మరికొంతకాలం వాయిదా వేయడానికి నిర్ణయించినది. ఈ తీర్మానాన్ని యథా తథంగా, విషయ నిర్ణయసంఘము, కాంగ్రెసు మహాసభ ఆమోదింపవచ్చును ప్రధానమైన సమస్యల పరిష్కారాన్ని ఈ విధంగా వాయిదా వేయడం రాజనీతిజ్ఞతకాదు. మరో ఐదు సంవత్సరాల్లోగాని, పది సంవత్సరాల్లోగాని ఇప్పటి పరిస్థితులు మారిపోయి "అధికారభాష" సమస్య ఎవరి ప్రయత్నమూ లేక పరిష్కారమై పోగలదని సారధ్య సంఘం ఆశిస్తున్నదా? పదిసంవత్సరాలనాటికి ఇంగ్లీషును తొలగించి హిందీని అధికారభాషగా చేయడం సాధ్యమని, చేయక తప్పదని సారధ్య సంఘం విశ్వసించితే ఆ ప్రకారమే తీర్మానాన్ని రూపొందించి యుండవలసింది సారధ్యసంఘ తీర్మానం వల్ల పరిస్థితులలో ఈమణ్మాత్రం మార్పు రాదు.

రాజకీయాలలో విద్యార్థుల జోక్యం

మత్తయ్ సుముఖత

ఎర్నాకులం, జనవరి 15. రాజకీయాలలో విద్యార్థులు పాల్గొనేందుకు తాను సుముఖుడనేనని, బిసే రాజకీయాలలో వీరి పాత్ర శిక్షణాయుతంగాను, బాధ్యతాయుతంగాను ఉండాలనీ, ప్రజల దైనందిన జీవితానికి దీనివల్ల ఎంతమాత్రం హాని ఉండరాదనీ కేరళ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాన్ మత్తాయ్ తెలిపారు

స్థానిక మహారాజకళాశాల దినోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ, శ్రీ మత్తయ్ పై విధంగా అన్నారు.

"రాజకీయాలలో పాల్గొనాలని విద్యార్థులు మరూపాలంగా వుంటే, అందుకు అభ్యంతరము ఉండకూడదు ఇలా పాల్గొనడం అవసరం కాని ఈ రాజకీయాలలో పాల్గొనడం వల్ల చదువులు సాగడానికి అడ్డం వచ్చినా, తలిదండ్రులకు ఆందోళన కలుగచేసినా, అలాటి పని చేయకూడదు రాజకీయాల పట్ల విద్యార్థులు ఆసక్తి చూపవచ్చును కాని వాటిలో ప్రధానపాత్ర వహించరాదనడం సమంజసం కాదు వేదుసమం ప్రజాస్వామ్య విధానాన్ని అవలంబించాం పరోక్ష ఎన్నికలద్వారా మన ప్రభుత్వం ఏర్పడింది తమ చదువులతోపాటు సాంఘిక సేవా కార్యక్రమాలలో విద్యార్థులు ప్రధానపాత్ర వహించడానికి ప్రోత్సాహం ఇస్తూ, సాంఘిక సేవకు, రాజకీయాలకు మధ్య రేఖా చూపడంలో అర్థం లేదు" అన్నారాయన

విశ్వ విద్యార్థులలో క్రమశిక్షణ లేదనే విషయాన్ని అతిశయించి చెపుతున్నారన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ సమస్యలు; సాధకబాధకాలు

నివారణ కృషికి ఒక సమష్టి మండలి ఏర్పాటు చేయాలని నిర్ణయం

హైదరాబాదు, జనవరి 16 ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు ఈ నెల 11, 12 తేదీలలో ఇక్కడ సమావేశమై ఉపాధ్యాయుల అందరికీ సంబంధించిన సమస్యల విషయంలో కలిసికట్టుగా పని చేసే నిమిత్తం ఉపాధ్యాయ సంఘాలన్నింటిని సమీకరించేందుకు సమష్టిగా ఒక మండలిని యేర్పాటుచేయాలని నిర్ణయించి, మండలి చిత్తు నియమావళి ఆమోదించారు

ఉపాధ్యాయుని వృత్తి హక్కులకాపాడి, విద్యారంగంలో అతనికి సముచితమైన స్థానం లభింపచేసేందుకు, విద్యారంగానికి సంబంధించిన సమస్యలను ప్రజలకు వివరించి, వారి మద్దతు పొందేటట్లు చేసేందుకు, ఆంధ్ర ప్రదేశ్‌లో ఉత్తరోత్తరా, జాతీయ ఉపాధ్యాయ సంస్థ శాఖను నెలకొల్పాలని కూడా ఆ మండలి ఆశయం

రాష్ట్రంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల కార్యవర్గాలు, నియమావళిని ఆమోదించిన తరువాత ఈ మండలి యేర్పాటవుతుంది.

ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం 11 వ తేదీ సాయంత్రం 3 గంటలకు జాంబర్లిలోని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో జరిగింది. సికింద్రాబాదు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం ఎస్ కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘాధ్యక్షుడు శ్రీ ఎం వరసింహారావు, అఖిల హైదరాబాదు ఎయిడెడ్ ప్రైవేటుపాఠశాలల ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు శ్రీ పి జానకీనారాయణస్వామి, కార్యదర్శి శ్రీ ఎస్ వి. రామన్, ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ పి హెచ్ లక్ష్మయ్య, శ్రీ ఎస్ రామకృష్ణయ్య, హైదరాబాదు రాష్ట్రఉపాధ్యాయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ వి. డి రాఘవాచారి, శ్రీ రామచంద్రారెడ్డి, జి ఎస్. దేశపాండే, స్థానిక ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు శ్రీ వి. రాఘవాచార్య వి. ఎల్ శాస్త్రులు, ఇతరులు పాల్గొన్నారు.

సమావేశకర్త శ్రీ వి. వి రాఘవాచారి ప్రతినిధులకు స్వాగతమిస్తూ ఆంధ్ర తెలంగాణాలలో పైపరిశీలనగా ఇప్పుడు ఒకే రాష్ట్రమైనందున, తామందరమూ ఒకే తల్లి బిడ్డలవలె ఐక్యతతో ప్రజలలో కలిగేందుకు అన్ని వర్గాల వారు కృషిచేయాలని, మిగతా అందరికన్నా, ఉపాధ్యాయుడు ఈ భావైక్యతను బాగా పెంపొందింపగలడని అన్నారు

తమ వృత్తి హక్కులను కాపాడుకొనేందుకు, తమ సమస్యలను పరిష్కరించుకొని విద్యారంగంలో ఉపాధ్యాయునికి పదిలమైన స్థానం లభింపచేసుకొనేందుకు, ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయులందరికీ ఏకం చేయడం అవసరమని ఆయన హెచ్చరించారు.

శ్రీ కోటేశ్వరరావు, తన అధ్యక్షోపన్యాసంలో, ఏ ఉపాధ్యాయ సంస్థ స్వాతంత్ర్యానికీ హాని జాటిల్లకుండా, ఉమ్మడి సమస్యలపై అన్ని సంఘాలు కలసి పనిచేయడం అవసరమన్నారు ఇటువంటి సమావేశం యేర్పాటుచేయాలని అలోచన కలగటం చాలా బాగున్నదని, త్వరలో రాష్ట్రవ్యాప్తంలో, ఒకే ఉపాధ్యాయ సంఘం యేర్పడగలదని ఆశిస్తున్నానని చెప్పారు ఉపాధ్యాయులందరికీ, ఆంధ్ర ప్రాంతంలో ఇచ్చే వేతనాలను ఇవ్వాలని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ఈయన విమర్శిస్తూ ఇదివరకటి హైదరాబాదు ప్రభుత్వం తమ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు మంచిజీతాలివ్వడానికి డబ్బుకు ఇబ్బంది పడనప్పుడు, ఆంధ్ర ప్రభుత్వానికి ఆ ఇబ్బంది ఎందుకు రావాలి? ఆంధ్రప్రభుత్వం ఉపాధ్యాయులకు మంచిజీతాలు ఎందుకు ఇవ్వరాదు? అని ప్రశ్నించారు.

రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంస్థలన్నీ ఏకమై, ఎనుబలానవలభిక, ఏకగ్రీవంగా ఎన్నికయ్యేట్లు తమ అభ్యర్థులను నిర్ణయించుకొంటే, ఉపాధ్యాయులబలాన్ని అది చక్కని విదర్శనం కాగలదని ఆయన పలహా ఇచ్చారు

ప్రధానోపాధ్యాయుల సంఘాధ్యక్షుడు శ్రీ ఎం వరసింహారావు మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల హక్కులు, అవసరాలు ఒకటేనన్నారు విశ్వవిద్యాలయ సెనెట్‌లో ప్రధానోపాధ్యాయులకు ప్రాతినిధ్యం ఇవ్వడంవల్ల, ప్రత్యేకం కాకుండ సంఘాన్ని యేర్పాటు చేసుకోవలసి వచ్చిందని చెప్పారు

ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు శ్రీ పి హెచ్ లక్ష్మయ్య, ఎస్ రామకృష్ణయ్య, తమ సంస్థ యే విధంగా ఏర్పడి పైకివచ్చిందీ వివరించారు. అధికారులు అనేక ఇబ్బందులు కలిగించినప్పటికీ, ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలు సాధించేందుకు, తమ సంస్థ తీసుకొన్న చర్యలను వివరించారు. అనేకపర్యాయములు న్యాయస్థానాలకు వెళ్ళవలసి వచ్చిందనీ ఈనాటికి ఇంకా కొన్ని దావాలు విచారణలో ఉన్నాయని చెప్పారు హైదరాబాదు ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల సంఘాధ్యక్షుడు శ్రీ జానకీనారాయణస్వామి, ఇదివరకటి హైదరాబాదు సంస్థానంలో ఉపాధ్యాయ ఉద్యమం సంగతి చెప్పారు అప్పటి ప్రభుత్వం చేతనసంఘం నిషేధాజ్ఞల ప్రకారం, ఉపాధ్యాయులకు కార్య నిర్వహణ నిబ్బందితో సమావేశాయాగా సమీకరించి పరిపాలన నిబ్బందికలెగూడా సూటికి 15 వంతులు ఎక్కువ జీతం ఇవ్వాలని నిర్ణయించడం చాలా సముచితంగా ఉన్నదని ప్రశంసించారు.

ఇదివరకటి హైదరాబాదు ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు వలెనే ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా అన్ని సౌకర్యాలను కల్పిస్తూ తమ బాటాను గ్రాంట్లను పంపులో ఉచితంగా ఇచ్చిందని ఆయన చెప్పారు ఉపాధ్యాయులు భిన్న సంఘాలుగా ఉండకుండా, ఒకేసంఘం ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాదు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము, అది సాధించిన సమస్యలను గురించి శ్రీ ఎ. పి. రాఘవాచారి వివరించారు విద్యావిషయాలను పరిశీలించడానికి యేర్పాటుచేసే అన్ని సంఘాలలోనూ ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం ఉండాలని, విద్యావిషయాలపై మాట్లాడగలిగిందే ఒక్క ఉపాధ్యాయుడేనని ఆయన అన్నారు

తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల, ఉద్యోగ హక్కులను కాపాడవలసిన అవసరం, కేంద్ర ప్రభుత్వంవారా ఎందుకు చట్టబలపరిచ్చింది వివరించారు.

ఈ సమావేశానికి వచ్చిన ప్రతినిధులందరికీ, హైదరాబాదు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం బ్రహ్మాండమైన స్వాగతమిచ్చింది. ఒక విందు కూడా ఏర్పాటుచేసింది. ఈ విందు సమావేశంలో శ్రీ కె రామచంద్రారెడ్డి మాట్లాడారు

12 వ తేదీన జరిగిన సమావేశంలో తీర్మానాలన్నింటిని పొందుపరుస్తూ ఒక విజ్ఞాపన తయారుచేశారు వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఈ విజ్ఞాపనను ఆమోదించిన తరువాత ప్రభుత్వానికి సమర్పిస్తారు

ఈసారి సమావేశాన్ని శీఘ్రవరి 2 వ విజయవాడలో యేర్పాటు చేయాలని నిశ్చయించారు. శ్రీ వి. పి రాఘవాచారి సమాచారకర్తగా వ్యవహరిస్తారు

ఈశాన్య సరిహద్దు రైల్వేమండలం

రైల్వే మంత్రిచే ప్రారంభోత్సవం

గౌహతి, జనవరి 15: భారత రైల్వే శాఖమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఈ వేళ ఈశాన్య సరిహద్దు రైల్వేమండలానికి ప్రారంభోత్సవం జరిపారు దీనితో భారతదేశంలోని రైల్వేమండలాలు 8 అయ్యాయి.

ఈశాన్య రైల్వేమండలం విభజించి ఈ కొత్త రైల్వేమండలం ఏర్పాటు చేశారు ఈ మండలంలో 1788 మైళ్ళ రైల్వేమార్గం ఉన్నది.

భారత రైల్వేశాఖమంత్రి ఈ కొత్త రైల్వేమండలానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఇలాగన్నారు:

"అస్సాం రాష్ట్రంలో రవాణా సమస్యలను పరిష్కరించడానికి ఈ కొత్త రైల్వేమండలం ఏర్పాటుచేస్తున్నాము శీఘ్ర రక్షణం, అంతరంగిక పరిపాలన, ఆర్థికాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి మొదలైనవాటి దృష్ట్యా ఈ రైల్వే మండలం ఏర్పరచడం అవసరం అయింది ఇంతేగాక అస్సాంతో భారతదేశానికి అన్ని కాలాలలోను ఉపయోగించే రైల్వేమార్గం ఏర్పరచడం కూడా అత్యవసరమయింది. ఈ సమస్యల పరిష్కారానికి ఆర్థికంగా స్వయం పోషకమైన రైల్వేమండలం ఏర్పరచడం ఒకటే మార్గమని నిశ్చయించాము"

ఈ మండల ప్రారంభోత్సవ సమావేశానికి అధ్యక్షత వహించిన అస్సాం గవర్నరు శ్రీ భజలాలీ అన్ని విధాలా ఉపయోగకరమయిన రవాణా సౌకర్యాలవల్ల అస్సాం బాగా అభివృద్ధి చెందగలదనీ, ఈశాన్య ప్రాంతాలకు రైల్వే సౌకర్యాలు అధికంగా ఏర్పరచడం అత్యవసరమనీ, ఈ ప్రాంతాలలో రవాణా సౌకర్యాల అభివృద్ధికి ఈ సూతన మండలం ఉపకరించగలదని ఆశిస్తున్నామనీ అన్నారు.

అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఈ సమావేశానికి ఒక సందేశం పంపిస్తూ ఈ కొత్త రైల్వేమండలం ఏర్పాటు అస్సాం ప్రాంతి ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పడగలదని ఆశిస్తున్నామనీ, రైల్వే సంఘానికీ, ఈశాన్య ప్రదేశ్ ప్రజలకు తమ శుభాభినందనలు పంపిస్తున్నామనీ అన్నారు.

అధికాహారోత్పత్తికి కాంగ్రెస్ ప్రణాళిక

[1 వ పుట తరువాయి]

భూమి కోతను అరికట్టాలి (6) ప్రతి అభివృద్ధి కేంద్రంలోనూ మంచి విత్తనాల ఉత్పత్తికొంత భూమిని ప్రత్యేకించాలి. (7) పచ్చి ఎరువుల పాడకాన్ని ప్రోత్సహించాలి రసాయనిక ఎరువులతో పాటు పెంటనుకూడా ఉపయోగించాలి (8) ప్రతిరైతు పరిస్థితిని గమనించి, అతని ఉత్పత్తిలక్ష్యాన్ని నిర్ణయించాలి (9) ప్రధాన ఆహారంతో పాటు ఇతర ధాన్యాలను కూడా ఉపయోగించేటట్లు చేయాలి ప్రత్యామ్నాయ ఆహార పదార్థాల ఉపయోగాన్ని అభివృద్ధిచేయాలి (10) ఒక క్రమపద్ధతిలో, శీఘ్రంగా తక్కువ వ్యయంతో పంటకు పంటలను పండించాలి (11) ఊసర, పాడుభూములను పొగులోనికి తీసికొనిరావాలి (12) నీటిమడుగులను నిర్మూలించేందుకు పథకాలు తీసికోవాలి

నిల్వలను నిరోధించాలి

పెద చేసిన సూచనలతో పాటు, ఆహారపదార్థాల దుబారాను పూర్తిగా తగ్గించాలి. ముఖ్యంగా గోధుమపిండి ప్రాంతాలలో బియ్యం ఉపయోగాన్ని పరిమితం చేయాలి. నిల్వల నిరోధానికి ప్రభుత్వం తగుతీర్మానాలను తీసికోవాలి.

పై కార్యక్రమాన్ని ముఖ్యంగా అభివృద్ధి కేంద్రాలలో కేంద్రీకరించాలని రాష్ట్ర వ్యవసాయశాఖలకు సూచించారు. గ్రామ పంచాయతీ, సహకార గ్రామీణ సహకార సంస్థలద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేయించాలని, ఇవే సేవాత్మక, రాజకీయ ప్రాబల్యాలకు పునాది అని తెలిపారు.

అభివృద్ధి కేంద్రాలలోని పనిని విశేషీకరణ చేసి ప్రజాస్వామ్య సంస్థలకు అప్పగించాలన్న జల్వంతరాయ్ మహాసంఘ సూచనకు జాతీయ అభివృద్ధి మండలి తెలిపిన ఆమోదంపట్ల హర్షం ప్రకటించారు.

దాన్యాల ధరలపై రైతులకు హామీ

ఈ కార్యక్రమాన్ని సరిగా అమలు చేస్తే, ద్వితీయ ప్రణాళికలోని లక్ష్యాలకు మించి ఉత్పత్తి పెరిగిందనవచ్చునని, అధికోత్పత్తిని ప్రోత్సహించే విధంగా ఆహార ధాన్యాల ధరలు ఉంటాయని రైతులకు హామీ ఇవ్వడం అవసరమనీ కూడా ఈ తీర్మానంలో సూచించారు.

లఘు, గృహపరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. ప్రణాళికలోని పెద్ద పారిశ్రామిక ప్రాజక్టులను నెలకొల్పుతూ, విదేశీద్రవ్యం, అధిక పెట్టుబడి అవసరంలేని గ్రామీణ, లఘు పరిశ్రమలను కూడా అభివృద్ధి చేయాలన్నారు

ప్రభుత్వ ఋణాలలోను, జాతీయ పొదుపుపథకాలలోను ఇతర కార్యక్రమాలలోను అధికంగా పెట్టుబడి పెట్టాలని పిలుపు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గతంలో ఆహారధాన్యాల దిగుమతి, రక్షణ, ఇతర దిగుమతి వస్తువుల అధిక ధరలు మొదలైన బాటివల్ల అనుకోని ఖర్చు జరిగిందనీ, అందువల్ల తాత్కాలికప్రణాళికలో మార్పులు చేయవలసి వచ్చిందనీ ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

అబ్దుల్లా మతతత్వం

(1 వ పేజీ తరువాయి)

కాశ్మీర్ పాకిస్తాన్‌లో చేరాలని ఆయన భావిస్తున్నారా అని ఇదివరకటి అబ్దుల్లా అనుచరులుగా ఉన్నవారనేక మంది ప్రశ్నిస్తున్నారు ఈ విషయంలో పాకిస్తాన్ ప్రతిపక్ష రాజకీయవర్గాలలో విచారించిగా తేలింది ఏమంటే- అబ్దుల్లా భావాలనుగురించి ఆయన అనుచరులే ఏమీ అర్థంచేసికోలేక పోతున్నారని ఇప్పుడాయన కాశ్మీర్ ప్రజల భావాలను గ్రహిస్తున్నారని వీరు అంటున్నారు.

శ్రీ అబ్దుల్లా తక్షణ లక్ష్యం ఎలా కనిపిస్తోందంటే- భారతదేశానికి సంబంధించినంతవరకూ ఆయన తన సంబంధాలను తెగగట్టుకోవాలనుకొంటున్నారు. బిసే పాకిస్తాన్‌కు అనుకూలంగా ఆయన ఇంతవరకూ ఏమీ మాట్లాడకపోయినా, ఆదేశానికి ఆందోళన కలిగించే ఒక్క వాక్యంకూడా ఆయన ఉచ్చరించలేదు అబ్దుల్లా ప్రసంగాలవల్లనే పరిస్థితి ఇలా ఉండనుకొంటే ఆయన ప్రసంగాలను అబ్దుల్లా అనుచరులు విభిన్నంగా ప్రచురిస్తున్నారు అబ్దుల్లా అరెస్టుకు ముందు కూడా ఆయన ప్రసంగాలకు ఆయన అనుచరులు విభిన్న రూపాలిచ్చారు.

శ్రీ అబ్దుల్లా ప్రసంగాలకు ఆయన దర్శనాలను ప్రజలు అంతగా పట్టించుకోరని జాతీయ మహాసభ, జాతీయ ప్రజాస్వామ్య మహాసభ నాయకులు అంటున్నారు ఇదివరలో షేక్ అబ్దుల్లా వ్యవహరించిన తీరు- ఇక్కడి ప్రజలందరికీ పరిచయమే. అధికారచ్యుతుడు కావడం ఆయన పన్నాగం కారణపరక పోవడం వంటి సంఘటనలవల్ల ఆయన నిరుత్సాహం చెంది, ఇలా వ్యవహరించడం సామాన్యమే అని వీరు భావిస్తున్నారు.

ఈ రెండు పక్షాలూ అబ్దుల్లా ప్రసంగాలకు వ్యతిరేకంగా, ఉన్న యదార్థాలను ప్రజలకు తెలియజేయడానికి సన్నాహం జరుగుతున్నాయి ప్రదర్శనలు, ఊరేగింపులు, బహిరంగ సభలు వీరు త్వరలోనే రాష్ట్రం అంతటా ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది జాతీయ మహాసభతో తమకు కొలాంటి విభేదాలున్నా భారతదేశంలో కాశ్మీర్ విలీనాన్ని గురించి తమ పక్షం ప్రభుత్వ పక్షాన్ని సమర్థిస్తుందని జాతీయ ప్రజాస్వామ్యకూటమి ముఖ్యమంత్రిబక్షి మాట ఇచ్చారని తెలిసింది

అబ్దుల్లా ప్రసంగాలు ప్రజాస్వామ్యానికి సవాలు

జమ్మూ, జనవరి 15: ఈ మధ్య శ్రీ అబ్దుల్లా చేసిన ప్రసంగాలు వితండవాదం, ప్రజాస్వామ్యం ప్రజల ప్రాథమిక హక్కులకు సవాలనీ, ఆయన తన వాగ్దానాలను, నిర్ణయాలను త్రోసిపుచ్చారనీ రాష్ట్ర ఎన్నికలకు సంబంధించి భయపడుతుండటమే కారణమనీ జమ్మూ ముస్లిం అన్నారు అబ్దుల్లా మాటలలోనే చెప్పాలంటే మాటికి మారుపేల్లు పౌర్వ భౌమాధికారం రాజ్యాంగసభకు ఉన్నదనీ, ఆ సభ, చేసిన నిర్ణయానికి తిరుగులేదనీఅన్నారు

కాశ్మీర్ జమ్మూ ముస్లింలకు మిత్రుడనని అబ్దుల్లాఅంటున్నారేగాని ఆయన హయాంలో వీరిని గురించి ఏమీ పట్టించుకోలేదన్నారు.

పత్రికలకు లంచంఇచ్చారని నెహ్రూకు తంతి

శ్రీనగర్, జనవరి 15: భారతదేశంలోని కొన్ని పత్రికలకు లంచం ఇచ్చి, షేక్ అబ్దుల్లా ప్రసంగాన్ని అవమానకరంగా ప్రచురించే ఏర్పాటు చేశారనీ, అందువల్ల జాతీకరణం విషయమైందనీ అబ్దుల్లా అనుచరుడు మౌలానా సయీద్ మసూదీ ప్రధాని నెహ్రూకు తంతి పంపారు. ఈ తంతిని గోపాలకి పంపారు

శ్రీ అబ్దుల్లా ప్రసంగాన్ని ప్రచురించడంలో పత్రికలు మర్యాదల పరిధిని మించాయనీ, యదార్థాలను కప్పి పెట్టాయనీ శ్రీ మసూదీ ప్రత్యేకంగా చేసిన ప్రకటనలో పేర్కొన్నారు

దేశ విభజన రోజుల్లో హిందువులు బాధపడినట్లే ముస్లింలు - ముఖ్యంగా జమ్మూ ముస్లింలు - బాధపడ్డారని శ్రీ అబ్దుల్లా అన్నారని పత్రికలు ప్రచురించాయి.

1947 లో అబ్దుల్లాకు, ఇప్పటి అబ్దుల్లాకు మార్పు ఏమీ లేదనీ, అల్ప సంఖ్యాకుల రక్షణకోసం ఆయన పనుం పంజేశారనీ శ్రీ మసూదీ అన్నారు

శ్రీ నెహ్రూకు వ్యక్తిగత జోక్యం వల్లనే అబ్దుల్లా విడుదల జరిగిందని ఈయన శ్రీ నెహ్రూకు పంపిన తంతిలో పేర్కొనగా, రాష్ట్రప్రభుత్వాన్నీ, ప్రత్యేక పోలీసు దళాన్నీ విమర్శించారు. అబ్దుల్లా విడుదలవల్ల కాశ్మీర్ సమస్య శాంతియుత పరిష్కారానికి మార్గం ఏర్పడిందన్నారు.

శ్రీ మసూదీ మాజీ పార్లమెంటు సభ్యుడు కూడా

అబ్దుల్లా నాయకత్వంపై జనవాక్య సంస్థ ఆశ

కాశ్మీర్‌లోని పాకిస్తాన్ ప్రేరిత జనవాక్య సంస్థ షేక్ అబ్దుల్లా నాయకత్వంపై ఆశలు పెట్టుకొంది అబ్దుల్లా శ్రీనగర్‌కు వచ్చే సమయంలో తమ ప్రియతమ నాయకునికి ప్రజలు ఇచ్చే స్వాగతాన్ని నిరోధించడానికి రాష్ట్రప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకొన్నదని ఈ సంస్థ ఆరోపించింది ఈ ఆరోపణ నిరాధారమైనదని జాతీయ మహాసభ ఖండం చేసింది కూడా షేక్ అబ్దుల్లా మసీదులో అబ్దుల్లా ప్రసంగాన్ని కూడా ఈ సంస్థ విడుదలచేసింది. దీనిని అబ్దుల్లా ఆమోదించారటకూడా ఆ ఉపన్యాసంలో అబ్దుల్లా అనేకమారులు కాశ్మీరు ఉదహరించారు. కాని ఈ విడుదలైన ప్రకటనలో అసలు కాశ్మీర్ ప్రస్తావే లేదు పైగా దీనిలో కాశ్మీర్‌ను 'దేశం'గాను, భారతదేశంలో చేరిన 'రాష్ట్రాలకం' అని పేర్కొన్నారు దేశ స్వాతంత్ర్యంకోసం ఇప్పుడు పోరాటం సాగుతోందన్నారు

ఈ ప్రసంగంలో షేక్ అబ్దుల్లా 'తన దేశం మీదే; దీని భవిష్యత్తును మీరే నిర్ణయించాలి' అన్నారనీ, అందువల్లనే అక్కడి కూడివారు ఈ దేశం మాదే; దీని భవిష్యత్తు మేమే నిర్ణయిస్తాం అని నినాదాలు చేశారనీ ఈ సంస్థ తెలిపింది కాని ఆ సమయంలో పోలీసుల పక్షపాత ప్రతినిధులు, ఇతరులు కేకలేసింది ఏమంటే- ఈ నినాదాన్ని అబ్దుల్లాయే ప్రారంభించారని సైగాతో ప్రసంగంచినదానికి ఒక లక్షమంది వచ్చారని సంస్థ తెలిపింది కాని వచ్చినవారు ఇరవైవేలకు మించరని నిష్పాక్షికంగా ఉన్న పరిశీలకులు అంటున్నారు. ప్రజల అభిమతం ప్రకారం ఈ సమస్య పరిష్కారం కావాలనీ, తమ లక్ష్యసాధనకు ఎంతటి త్యాగమైనా చేయడానికి జనసమితి సిద్ధమని శ్రీ అబ్దుల్లా అన్నారని ఈ సంస్థ ప్రకటనలో పేర్కొన్నారు.

కంబోడియాకు చెక్ ప్రధాని ప్రయాణం

కలకత్తా, జనవరి 16: చెకోస్లొవేకియా ప్రధాన మంత్రి శ్రీ విలియం సిరోకీ, భారతదేశంలో 14 రోజుల పర్యటన ముగించుకొని ఈ ఉదయం విమానంలో కంబోడియా వెళ్ళారు.

బయలుదేరబోయేముందు తండం విమానాశ్రయంలో బెంగాల్ వ్యవసాయ మంత్రితోనూ, తదితరులతోనూ మాట్లాడుతూ, తాము ఇక్కడ ఉన్నన్నాళ్లూ ఎంతో స్నేహభావంతో సత్కరించిన భారతప్రజలకు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు.

నగరపాలక సంఘం బడ్జెట

నిజామాబాద్‌లో బీడీ కార్మికుల సమ్మె

హైదరాబాదు, జనవరి 16 — ఎక్కువ వేతనోత్సవం, నిజామాబాదులో బీడీ కార్మికులు సమ్మె చేస్తున్నారు. సమ్మెచేస్తున్న వారికోర్కెలు పరిశీలించాలని, పోలీసు బజార్ సంఘ అధ్యక్షుడు శ్రీ బి. బుచ్చిబాబుగారు ఇవాళ కార్మికమంత్రి శ్రీ డి సంజీవయ్యను కలుసుకొని చెప్పారు.

శ్రీ సంజీవయ్య, కార్మిక శాఖ కమిషనర్‌తో ఈవిషయం కూడా చర్చించారు.

ఆంధ్రప్రదేశ్, హైద్రాబాద్, అకౌంటెంటు జనరల్ వారి కార్యాలయములలో డివిజనల్ అకౌంటెంట్లుగా నియమించుటకై ఎంచుకొనుటకు జరుపు ప్రథమ పరీక్ష

శాఖాపరమైన డివిజనల్ అకౌంటెంట్ల ఉద్యోగములకు 11 మంది అభ్యర్థులను యెంచుకొనుటకై 1958 మార్చి 27-28 తేదీలలో హైదరాబాదునందు ఓపెన్ పోటీ పరీక్ష జరుపబడును. ఇందులో పాల్గొనవారు పై ఉద్యోగములకు అర్హులు. వీరు ప్రాప్తోన్నతి పరీక్షలో రెండవతరగతిలోను, అనర్హ పరీక్షలో మూడవతరగతిలోను పరీక్షలయి వుండవలెను. (2) డిపార్టుమెంటులో పని చేయుచు అభ్యర్థులు 1925 మార్చి 1 వ తేదీనగాని, లేక ఆ తేదీకి తరువాతగాని జన్మించియుంటూ, ఎలిగిబిలిటీ డిపార్టుమెంటు, పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ఆడిట్ ఆఫీసులందు అప్పర్ డివిజన్ క్లర్కులుగా పనిచేస్తూ వుండవలెను పై నిర్ణయించిన వయస్సునకు, అదనముగా 5 సంలు పెడ్యూలు కులములు లేక తెగల అభ్యర్థుల వయస్సుకు చేర్చుకొనవలెను. ఎంచుకొనబడిన అభ్యర్థులు, డివిజనల్ అకౌంటెంట్ల తరగతి నియమింపబడుటకుముందు శిక్షణపొందిన డివిజనల్ టెస్టుపరీక్షలో ఉత్తీర్ణులు కావలెను శిక్షణకాలములో అభ్యర్థికి నెల 1 కి రు. 100 న్నూ, కావలసిన యితర అలవెన్సులన్నూ యివ్వబడును డివిజనల్ అకౌంటెంటు తరగతిలో నియమింపబడినవారికి ప్రతిమాసము 180-10-250-ఇ.బి-15 855 స్కేలులో యివ్వబడును యోగ్యతలు, శిక్షణ స్కేలు, పరీక్షల సిలబస్, పరీక్షల రుసుములకై గల వివరములకు 1958 జనవరి 2 వ తేదీన వెలువడిన ఆంధ్రప్రదేశ్ గెజిట్ పార్టు II లో, 9 నుండి 11 పేజీలు చూడవలెను. పరీక్ష రుసుము చెల్లించిన ఖజానారసీదు జతపర్చి పూర్తి వివరములతో పంపు దరఖాస్తులు అకౌంటెంటు జనరల్, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు వారికి (పోస్టు అడ్రస్సు) 1958 జనవరి 31 వ తేదీలోగా చేరునటు పంపవలెను. DA-597 (2)

లేకలాని వృజలు వారునది/
గణముగుడ పాటలు



పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, (ఆంధ్రప్రదేశ్)

చిట్ టెండరు నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కర్నూలు డివిజన్‌వారు సంద్యాలయందలి తమ ఆఫీసులో 4-2 58 తేదీన సాయంత్రం 4 గంటల వరకు యీ క్రింద వివరించిన పనులకు సీలు చేసిన టెండర్లు తీసికొందురు

టెండరు షెడ్యూళ్లు కావలసినవారు పెట్టు 1 టికి రు 4 06 (నాలుగు రూపాయలు ఆరు పయా పైసలు మాత్రం) చెల్లుటాన్నుతో కూడా చేరిన మొత్తము, 24-1 58 తేదీనుండి, ఆఫీసు పనిచేయు దినములలో చెల్లించి దరఖాస్తుచేసి పొందవచ్చును ఈ సొమ్ము తిరుగరాదు

టెండరు జాబులుచేసికొనుటకు ఆఖరు తేదీ 3-2 58

కంట్రాక్టు పారము—K 3.

బయానా సొమ్ము "రిసిప్టు డిపాజిట్సు" శాఖకు ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలోని యే ట్రెజరీలోగాని సబ్ ట్రెజరీలోగాని డిపాజిట్టు చేయవచ్చును

పనుల నెం	పని పేరు.	బయానా మొత్తం	హామీ మొత్తం	కంట్రాక్టు కాలం
	కర్నూలుజిల్లా, సంద్యాలలో హరిజనుల కార్మికులకు 50 నివాసగృహములు కట్టుటకు	రు 8,875	రు 8,875	స్థలం ఒప్పగించిన 8 నెలల్లోగా

కర్నూలు డివిజన్, సంద్యాల } ఎం. శివరామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు P W D

జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై కాంగ్రెస్ వైఖరి

మహాసభ ఆమోదానికి సారధ్య సంఘంరూపొందించినతీర్మానాలు

ప్రొద్దుటూరు, జనవరి 16 ఆయుర్వేదనిర్మాణ విజ్ఞానమును పరుగులుకొని ప్రపంచ ప్రజలు కాంక్షిస్తున్న ప్రకారం, నిరాయుధీకరణం నిమిత్తం ఒప్పందాన్ని పదుర్చుకోవలసిందని, ఇందుకు మొదటిమెట్టుగా, అణ్వస్త్ర పరీక్షలను నిర్బంధించవలసిందని కోరుతూ, అఖిల భారత జాతీయకాంగ్రెస్ పారస్య సంఘం అంతర్జాతీయ వ్యవహారాలను గూర్చి చేసిన తీర్మానంలో అగ్రరాజ్యాలకు ఒక విజ్ఞప్తి చేసింది (ఈ తీర్మానాల సారాంశం నిన్నటే ప్రకటింపబడింది)

వైశాఖ సమితిలో ప్రవేశం, దక్షిణ ఆఫ్రికాలో జాత్యహంకారం, అధీన దేశాలలో స్వాతంత్ర్య పోరాటాలు, మొదలైన విషయాలను గూర్చిన ప్రసక్తి గూడా ఈ తీర్మానంలో వుంది ప్రపంచంలో అన్ని పరుస్థితులను దౌత్యము, బలప్రయోగాలతో గాక మంచి మాటల ద్వారా పరిష్కరించు కోవాలన గూడా ఈ తీర్మానం కోరుతోంది

కాంగ్రెస్ పారధ్య సంఘం ఈ తీర్మానాన్ని గాక, గోవా సమస్యను గురించి, విదేశీ వ్యవహారాలను గురించి, ఇతర ఆర్థిక పరిస్థితిని గూర్చి గూడా తీర్మానాలు చేసింది ఈ అన్ని తీర్మానాలను ఇప్పుడు జరుగుతున్న కాంగ్రెస్ మహాసభలందు పుంజుకొనుట. ఇక రెండు భూమిసంస్కరణలను గురించిన తీర్మానాన్ని కూడ తీయాలని చేస్తారు. ఇవ్వాళ్టి చేసిన తీర్మానాలను గూర్చిన చర్చలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబరీ, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, కేంద్రమంత్రి శ్రీ పంత్, వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, రైల్వే మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ బల్వంతరాయ్ మెహతా, నీటి పారుదల మంత్రి శ్రీ ఎస్ కె పాటిల్, శ్రీ టి అరి శేఖరిరెడ్డి, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్, శ్రీ గురుముఖ్ సింగ్ ముస్సాఫిర్, శ్రీమతి పద్మా అమ్మాళు అమ్మ, శ్రీ మన్నారాయణ్ శ్రీ సూరిబాబు బాయర్, శ్రీ మహేంద్ర మోహన్ దాధూరీ (విరంతా పక్షులు) శ్రీ టి టి కృష్ణమాచారి, శ్రీ కృష్ణ మీనన్, శ్రీ జి. ఎల్ నందా, శ్రీ ఆజిత్ ప్రసాద్ జైన్, డా॥ పట్టాభి సీతారామయ్య, శ్రీఖందూభాయ్ దేశాయ్, శ్రీ బి పి బరియా (ఆహ్వానితులు) హాజరైనారు.

విదేశాంగ నీతి

విదేశాంగ నీతిని గూర్చిన తీర్మానంలో పారధ్య సంఘం, ప్రపంచంలో ఉద్రిక్తతలను తగ్గించడానికి సమితి చేస్తున్న కృషిని మెచ్చుకొన్నది అయితే ప్రపంచంలో ఇంకా చాలా చోట్ల సమస్యలు చాలా వున్నాయని, వాటిల్లో కశ్మీర్, అణ్వస్త్ర నిర్మాణ నిషేధ చాలా భయంకర మైందిగా వున్నదని ఈ సంఘం పేర్కొన్నది. అణ్వస్త్ర పరీక్షలను గూర్చి మాట్లాడుతూ, ఈ పరీక్షలవల్ల ప్రపంచం అంతకూ అపకారం జరుగుతున్నదని, అవసరమైతే ఈ పరీక్షలే యుద్ధానికి తిరిగీడు లాంటివని, అందువల్ల వీటిని ఆపివేసి, నిరాయుధీకరణ మొదలైన అన్ని బృహత్ సమస్యల పరిష్కారానికి మార్గం ఏర్పడుతుందని ఈ తీర్మానం స్పష్టం చేసింది. "అందువల్ల ఈ ఆయుధ వ్యవహారాన్ని గురించి ముందుగా ఒప్పందం కుదరాలి పెద్ద రాజ్యాలు పూనికతో హేంచి పని చేస్తేగాని ఈ ఒప్పందం కుదరదు ప్రపంచ ప్రజలంతా ఈ ఒప్పందాన్ని కోరుకున్నారు గనుక, అగ్రరాజ్యాలు, ఆ జవాబాన్ని మన్నించి ఒప్పందాన్ని కుదుర్చుకోడానికి ప్రయత్నించాయి" అని ఈ తీర్మానం స్పష్టం చేస్తున్నది.

పంచశీలను సమితి ఆమోదించినందుకు సంతోషము, అరాబ్ పైన విదేశాంగ నీతిని అనుసరించాలన్న పట్టుదల, దేశంలో పక్షమత్యం యొక్క అవసరం, మొదలైన విషయాలు గూడా ఈ తీర్మానంలో ప్రస్తావింపబడినవి

గోవాలో విదేశీ పరిపాలన

గోవాలో విదేశీ పరిపాలన ఇంకా కొనసాగుతున్నందుకు విచారాన్ని వెల్లడినూ చేసి ఇంతో తీర్మానాన్ని చేశారు ప్రజలను అణచడానికి అక్కడ పోర్చుగీసు అధికారులు చేస్తున్న దుర్మార్గాలను ఇంగులో పారధ్య సంఘం వారు ఖండించారు అంతేకాక, ఆ భాగాలు పడుతున్న ప్రజలపట్ల హామీభూతి వెల్లడించారు

విద్యావిధాన వ్యవస్థీకరణం

విద్యావిధాన వ్యవస్థీకరణాన్ని గూర్చి చేసిన తీర్మానంలో ఈ అంశాలు వున్నాయి. (1) ప్రాథమిక నిర్బంధ విధానాన్ని అమలు జరపాలని పూర్వమే తీర్మానించినా, ఆతీర్మానం ఎరిగా అమలు జరగకపోవడం ఉపాధ్యాయులు, తగిన శిక్షణ పొందినవారు, తగినంతమంది లేకపోవడం డబ్బులేక పోవడం-ఇవేగాక - సరిగా పనిచేయక పోవడం, తగిన పెట్టుబడి లేకపోవడం గూడా ఇందుకు కారణాలు. (2) ఇప్పుడు ఇక ఈ విద్యకు ప్రాధాన్యం ఇచ్చి అన్ని ప్రాథమిక పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలుగా మార్చాలి (3) ప్రస్తుత విద్య విధానంలోవున్న లోపాలవల్ల విద్యార్థులలో పల్లకిగోలు ఏర్పడ్డం లేదు నిరుద్యోగం కూడ పెరుగుతోంది అందువల్ల విద్యార్థులకు కుల, మత, రాష్ట్ర, భాషా దురభిమానాలు పెంచేరావని మారిపోయ్యాలి విద్యార్థులలో శీలాన్ని, జాతీయ భావాన్ని పెంపొందించాలి (4) విద్య భాషపరంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ కృషి కావాలి అందుకుగాను ఉపాధ్యాయులకు మంచి శిక్షణ ఒక్కటేగాక, పనులందలో హిందీతో బాగుగా పరిగేట్లు చూడాలి

ఆర్థిక పరిస్థితి

ఆర్థిక పరిస్థితిని గూర్చిన తీర్మానంలో ఈరు ఈ ముఖ్యవిషయాలను ఉటంకించారు: ఇప్పుడు మనకు కడుతున్న కష్టాలన్నీ, అభివృద్ధి కార్యంలోంచి వచ్చాయి ఈ కష్టాలను చాటడానికి అంతా కనపడే పనిచెయ్యడం ఒక్కటే గాక బ్రహ్మాండమైన త్యాగాలుగూడా చేయవలసి వుంది. నిరుద్యోగసమస్యను బడ్జెట్టును ప్రభుత్వం తయారుచేసిన పద్ధతిని కాంగ్రెస్ ఆమోదిస్తోంది పన్నుల పద్ధతినిగూడా ఆమోదిస్తోంది. అంతరంగికంగా దేశం బలపడినదే, ఆర్థిక పరిస్థితి పరిపుష్టం కాదు అందుచేత డబ్బును పొదుపుచేసి, పెట్టుబడిగాను దాన్ని సమర్పించాలి. ఆర్థిక పెరుగుదలన్నా, పోగంగూడా పెరుగుతున్నందువల్ల, డబ్బు దానికి ఖర్చయి, ద్రవ్యోల్బణాన్ని పెంచుతోంది అందువల్ల ఈ అధిక ఆర్థికను పొదుపుగా వాడుకుంటూ, డబ్బును మిగుల్చుకోవాలి మిగుల్చుకొని, పెట్టుబడిగా ఇవ్వాలి

జంట నగరాల్లో విద్యుచ్ఛక్తి సరఫరా

అయిదు మండలాలుగా విభజన

హైదరాబాదు, జనవరి 15 పరిగా విద్యుచ్ఛక్తి సరఫరా చేసేందుకుగాను జంటనగరాలను అయిదు మండలాలుగా విభజించి ఒక్కొక్కదానిని ఒక ఆసిస్టెంటు ఇంజనీరు అధీనంలో వుంచారని నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ కె. వి నరసింగరావు చెప్పారు.

నగరంలో విద్యుచ్ఛక్తి సరఫరా గూర్చి అడిగ్గా జంటనగరాల్లో విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లలో 1957 ఆగస్టు నుండి పునర్నిర్మాణం జరిగిందని అప్పట్లో ఇంటి వాడకంకోసం 8500 లు దరఖాస్తులు విల్వవున్నాయనీ శ్రీ నరసింగరావు అన్నారు అని, కొత్తగా వచ్చినవని అన్నీ కూడా పరిష్కారమై మంజూరు అయినట్లు తెలుపుతూ పుతిరాలు, ఎంత డిపాజిట్టు చెల్లించవలసిందీ తెలియచేశారు డిపాజిట్టు కట్టినవారికి సప్లయికూడా ఇవ్వటం జరిగింది హైదరాబాదు నగరంలోనే 2688 కొత్త సర్వీసులను ఆగస్టునుండి డిసెంబరువరకు ఇచ్చారు

నగరాభివృద్ధికాలను తీర్చనిమిత్తం నిజాంసాగర్ నుండి అదనపు సప్లయి తీసుకొనే ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి ఇందు నిమిత్తం ఎర్రగడ్డ నుండి అప్పర్‌నగర్‌కు, ఎర్రగడ్డనుండి పాటిగడ్డవరకు 33 కి.లోవాట విద్యుత్ ప్రసారమార్గం వేయటం దాదాపు పూర్తి కావచ్చింది నగర శివార్లలో 60 నుండి గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా నిమిత్తం చేసే నిమిత్తం 90 వేలు ఖర్చు అయ్యే పథకం ఒకటికూడా పూర్తిఅయింది అలాంటి మరో రెండు పథకాలను కూడా ప్రారంభించారు బీబీనగర్, ఘట్కేశ్వర్, భువనగిరులకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే నిమిత్తం 33 కి.లో వాట్లప్రసారమార్గం చుట్టుకుగా నిర్మాణం అవుతోంది" అని మంత్రి అన్నారు

ప్రజా సహకారంతోనే మద్యనిషేధం సాధ్యం

శ్రీ బసవపున్నయ్య సూచన

కాకినాడ, జనవరి 12 మద్యపాన నిషేధ కార్యక్రమానికి ప్రజల సహకారం లేకపోతే ప్రయోజనం లేదనీ, ప్రభుత్వం దట్టాని, తియాదు చేసేముందు మద్యపాన దుష్ఫలితాలను కలిగే కీడును విరివిగా ప్రచారం చేసి వుండవలసిందనీ శ్రీ ఎం బసవపున్నయ్య 10 వ తేదీన కేంద్రగ్రామములో జరిగిన జిల్లా కలుగీత కార్మిక సంఘ మహాసభలో ప్రసంగిస్తూ విమర్శించారు

సభకు కాపాడబడ్డ సభ్యుడు శ్రీ ధర్మలింగం ప్రారంభించారు శ్రీ కె వెంకట్రావు అధ్యక్షత వహించారు శ్రీయుతులు ఎస్ ఆర్ దాట్ల, ఎం బసవపున్నయ్య కె వెంకన్న, బి భీమన్న ప్రభృతులు ప్రసంగించారు

శ్రీ ధర్మలింగం తమ ప్రసంగంలో, తెలంగాణాలో కూడా మద్య పాన నిషేధ కార్యక్రమాన్ని అమలు జరిపినట్లయితే, ప్రస్తుతం నిరుద్యోగులుగా వున్న లక్షలాది గీతపారిశ్రామికులకు తోడు, మరికొంతమందికి పనులు లేకుండా చెయ్యటంతప్ప ఇంకొకటి కాదని అన్నారు ఆంధ్రప్రాంతంలో మద్యపాన నిషేధ చట్టం 50 లక్షలమందికి పనులు బాగాపోయిందనీ, చట్టం అమలులో వున్నప్పటికీ దొంగతనంగా ఎక్కువమంది మద్యం సేవిస్తున్నారనీ ఆయన చెప్పారు శ్రీ ఎస్ ఆర్ దాట్ల మాట్లాడుతూ, ప్రభుత్వం మద్యపాన నిషేధాన్ని వెంటనే రద్దుచేసి ప్రజలపై పన్నులభారం తగించాలని, కల్లుగీత పారిశ్రామికులు తాము తియాదుచేసే కాటి బెల్లాన్ని నిడదవోలులో ఉన్న క్రయవిక్రయ సంఘద్వారా అమ్ముకోవాలనీ సలహా చెప్పారు

శ్రీ బసవపున్నయ్య ఉపన్యసిస్తూ ఇలా అన్నారు "ప్రభుత్వం జమీందార్లకూ, సవాబులకూ, జాగీర్దారులకు ఇస్తున్నట్టుగానే గీత పారిశ్రామికులకు కూడా కొంత సహాయం ఇవ్వాలి వారి వృత్తి అంతరాయం కలిగించినందుకు ప్రత్యామ్నాయంగా పనులు చూపటం అవసరం మద్యపాన నిషేధ చట్టంవల్ల ప్రయోజనం మీమీ కలుగలేదని గమనించి కూడా ప్రభుత్వం దీనిని రద్దుచేయక పోవటం శోచనీయం."

"ఈ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పన్నుల విధానంవల్ల పేద వారి మీద భారం ఎక్కువ అవుతోందికానీ, ధనవంతులకు ఇబ్బందిలేకుండా పోతోంది ప్రజాశ్రేయస్సు అనులు జరిపేందుకు పాశ్చాత్యజాతి దేశాలవద్ద ఋణాలు చేశారంటేబడులు, జమీందార్లకూ, జాగీర్దార్లకూ చెల్లిస్తున్న ప్రతిఫలాన్ని కొంతకాలం వరకూ ఇవ్వకుండా ఆ డబ్బును నిర్మాణానికి వినియోగించవచ్చునని సూచనలు యిచ్చారనే సూచించింది ప్రజాశ్రేయస్సంఘం భూ సంస్కరణలను భాధ్యమైనంత త్వరలో అమలు జరపవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నప్పటికీ, కాంగ్రెసులో ఉన్న కొన్నివర్గాలవారు వాటిని వ్యతిరేకిస్తున్నందుకు అవి అమలు కావటం లేదు."

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. వెంకన్న, నీతికార్మిక సంఘానికి రాజకీయ పక్షాలతో సంబంధంలేదనీ, పారిశ్రామికులంతా యీ సంఘంలోచేరి కృషి చెయ్యాలనీ సలహా చెప్పారు శ్రీ బి. భీమన్న నిడదవోలులోని పెద్దం క్రయవిక్రయ సంస్థ పాల్గొని చేసిన అభివృద్ధిని తెల్పారు. (స్వ వి)

పశుసంపద అభివృద్ధి

రాష్ట్రాలకు కేంద్రసహాయం

న్యూఢిల్లీ, జనవరి 15 : ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో దేశంలో పశుసంపద అభివృద్ధి లక్ష్యంతో పశుగ్రాసం ఉత్పత్తి అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థికసహాయం చెయ్యాలని భారతప్రభుత్వం నిర్ణయించారు ఈ ప్రణాళికలద్వారా దేశంలో కొన్ని గ్రామాలలో పశుగ్రాసం ఉత్పత్తి అధికం చెయ్యాలని భారతప్రభుత్వం సంకల్పించారు ప్రస్తుతం కొలనిక పశుగ్రాసంలో మాటికి 78 పంతులే దేశంలో లభిస్తున్నది

భారతప్రభుత్వ ప్రణాళికల ప్రకారం దేశంలో కొన్ని ముఖ్య గ్రామాలలో ప్రయోగాత్మకంగా 10 ఎకరాలపచ్చిక బీళ్ళనుఏర్పాటు చేస్తారు కొన్ని పశువులను ఆహారంఇచ్చిపోషించే ప్రణాళికలకు కూడా కేంద్రప్రభుత్వం సహాయంచేస్తారు మొట్టమొదటి పంచవర్షంలో పగానికసగను, ఈ సహాయం రెండవపంచవర్షంలో మూడింట ఒక వంతు ఉంటుంది మూడవపంచవర్షంలో ఈ విషయంలో మాటికి 25 పంతులవరకు సహాయం చేస్తారు

ఫిబ్రవరి 15, 16 లలో ప్రణాళికపై గోష్ఠి

హైదరాబాదు, జనవరి 16 : రాష్ట్ర ప్రణాళికాగోష్ఠి ఫిబ్రవరి 15, 16 తేదీలలో జూబిలీహాలులో జరగనుంది

17 తేదీన కళాశాలల సమావేశం జరుగుతుంది

"చిన్న చిన్న పరిశ్రమల అభివృద్ధికి శ్రద్ధ వహించండి"

గ్రామాలలోని ప్రజలకు శ్రీ భగవంతరావు విజ్ఞప్తి

తుంగభద్ర ఎగువ కాలువ త్రవ్వకం

ప్రభుత్వంపై పత్తిడి తేవాలని నాగిరెడ్డి సలహా

బళ్లారి, జనవరి 14 ఈ జిల్లాలోనూ అనంతపురం జిల్లాలోనూ, కరువు ప్రాంతాలకు ప్రయోజనకరంగావుండే తుంగభద్ర ఎగువకాలువ త్రవ్వకం పని త్వరలో పూర్తిచేయించవలసిందని, ప్రజలు తమ ప్రతినిధులద్వారా ప్రభుత్వంపై పత్తిడి తేవాలని బళ్లారి మెంటు పభ్యుడు శ్రీ టి నాగిరెడ్డి నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో సలహా చెప్పారు

కాలాకాలకమ్యూనిస్టుపక్షం అధ్యక్షుడు శ్రీ ఎస్ అరవింద అధ్యక్షత వహించారు శ్రీయుతులు ఇ పట్టాభిరామ్, కె కేశవ్ కూడా ప్రసంగించారు

శ్రీ నాగిరెడ్డి తమ ఉపన్యాసంలో, కేంద్ర ఆర్థికమంత్రి అనుసరిస్తున్న విధానాలను విమర్శించారు హిందీ విషయంలో ఈవారు పాటుపడుతున్న విధానాలను ప్రస్తావించి, ప్రజలపై బలవంతంగా హిందీభాషను రుద్దాలని చేసే ప్రయత్నాలను తాము సమర్థించనప్పటికీ, అంగ్లభాషను జాతీయ భాషగా గుర్తించాలని శ్రీ సి రాజగోపాలాచారి వాదంతో ఏకీభవించేదిలేదని అయిన స్పష్టం చేశారు. అయితే, బహుట ప్రపంచంతో సంబంధాలను నెలకొల్పుకోవలిగేందుకు భారతీయులకు ఒక అంతర్జాతీయ భాష అవసరమనికూడా ఆయన అంగీకరించారు. (స్వ వి)

పరస్పర సహాయనిధి ఏర్పాటు

నాల్గవశ్రేణి ఉద్యోగుల నిమిత్తం

హైదరాబాదు, జనవరి 15 : నాల్గవ శ్రేణి ఉద్యోగుల సౌకర్యార్థం పరస్పర సహాయనిధి ఏర్పాటైంది

అఖిలాంధ్ర నాల్గవశ్రేణి ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ముర్తుజా తమకు యీ నిధి నెలకి పూ ప్రతిపత్తుడు సెలవు 1రూపాయి సభ్యత్వ రుసుం చెల్లించాలని చెప్పారు.

ఉద్యోగంలోంచి విరమించినప్పుడు గాని, చనిపోయినప్పుడుగాని చెయ్యి యాపాయలను అరికట్టేగాని, ఆతని వారసులకుగాని తమపక్షంగ కేంద్ర చెల్లిస్తారు పభ్యుడుగా చేరిన ఉద్యోగి చనిపోతే నెంటనే అవసరాలు తీర్చుటకు నిమిత్తం అతని కుటుంబానికి చెయ్యి యాపాయలు చెల్లిస్తారు.

ఈ పథకాన్ని పూర్వపు హైదరాబాదు ప్రభుత్వం ఆమోదించింది కాని రాష్ట్ర పునర్నిర్మాణంవల్ల ఇంతకు పూర్వం అమలు జరగలేదు తమిది 1956 ఏప్రియల్ నుండి ప్రారంభించి పనిచేస్తుంది.

నెలకు రూపాయి చెల్లించి సంఘం పభ్యులుగా చేరవలసిందిగా వివిధ శాఖల్లో పనిచేసే నాల్గవశ్రేణి ఉద్యోగులందరికీ శ్రీ ముర్తుజా విజ్ఞప్తిచేశారు

కాకినాడలో జరిగిన పరూ జేశ తీర్మానం అనుసరించి ఈ క్రిందివారు ప్రాంతీయ కార్యదర్శులు కేంద్రసంఘం పభ్యులుగా ఎన్నికైనట్లు మహమ్మద్ ముర్తుజా ప్రకటించారు

శ్రీ కాకరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి గుండేలం (కాకినాడ)! ప్రాంతీయ కార్యదర్శి శ్రీ పి చెంచ్ కోటేశ్వర రావు.

కృష్ణా, గుంటూరు, నెల్లూరు గుండేలం (నెల్లూరు)! ప్రాంతీయ కార్యదర్శి శ్రీ బి బుల్లయ్య

చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు గుండేలం (మదనపల్లి): ప్రాంతీయ కార్యదర్శి శ్రీ బి గోపాల్

అస్సాంలో నూనె ఉత్పత్తి అభివృద్ధి

రు 50 కోట్ల మూలధనంతో కంపెనీ

న్యూఢిల్లీ, జనవరి 14 ఉత్తర అస్సాంలో మహోరకటియా, హుగ్‌రిజన్, హెరాన్ ప్రాంతాలలో నూనె ఉత్పత్తి కార్యక్రమాలు అభివృద్ధి పొందిన దానికి అనుమతిపొందిన రు 50 కోట్ల మూలధనంతో కంపెనీ ఒకటి ఏర్పాటు చేసే విషయంలో భారతప్రభుత్వానికీ, బర్మా అస్సాం నూనెకంపెనీలకు ఒక ఒడంబడిక కుదిరింది. మూడు సంవత్సరాల పాటు యీ విషయంలో సంప్రదింపులు జరిగినమీదట ఈ నెల యీ ఒడంబడికపై సంతకాలు జరిగాయి బర్మా నూనెకంపెనీ కొత్తగా ఏర్పడిన ఈ కంపెనీ వాటాలలో 8 పంతులలో రెండు పంతులవరకు తీసుకుంటాడు మిగిలిన వాటాలు భారత ప్రభుత్వం తీసుకొంటారు.

పార్టీనుంచి కేరళ కమ్యూనిస్టు వెలి

తిరువేంద్రం, జనవరి 16 : కేరళ కమ్యూనిస్టు పక్షంనుండి తిరువేంద్రం నగర సమితిసభ్యుడు శ్రీ ఎమ్ బసీరన్‌ను వెలివేసినట్లు తిరువేంద్రంజిల్లా కమ్యూనిస్టు సంఘ కార్యదర్శి తెలియజేశారు కేంద్రప్రభుత్వం ఇంటెలిజెన్స్ శాఖకు నిరు రహస్య సమాచారం అందజేసినందువల్ల ఇది జరిగిందట

ఇటీవల జరిగిన తిరువేంద్రం జిల్లా కమ్యూనిస్టు సంఘ సమావేశం విషయాలను ఇంటలిజెన్స్ శాఖకు తెలిపి పనూడగా శ్రీ బసీరన్ పట్టు జిల్లాలోట పోలీ పనిని కతి చూడుమన్నర సంబంధిత్రాల నుండీ చెస్తున్నటు జిల్లా సంఘం కార్యదర్శి అన్నారు

రాజ్‌భవన్ వార్తలు

హైదరాబాదు, జనవరి 15 : ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నిన్న సాలార్ జంగ్ ఎస్టేటు సంఘం కార్యదర్శి శ్రీ మహమ్మద్ తీజుల్ శ్రీ, పి, పత్రికారచయిత శ్రీ పి కేశవ్, శ్రీయుతులు జి అరుణకుమార్ రమేశ్ భర్వాది, పాదర్ అరీఖాన్ డాక్టర్ బి గోపాలరెడ్డి సందర్శనం ఇచ్చారు

శ్రీమతి లలితా సచార్ అస్వస్థత

నాసేలో సమ్మె

బ్రిటిష్ సైన్యాల రాక

కాన్పూర్, (బహామాస్) జనవరి 15 : ఇక్కడ సమ్మె జరుగుతున్నందున, బ్రిటిష్‌వారు, 600 మెళ్ళదూరంలో వున్న జమైకానుంచీ, సైన్యాలను విమానాలలో తీసుకువచ్చారు.

ఇంతవరకు ఇట్లా 30 మంది సైనికులు రెండు విమానాలు దిగాయి. మొత్తం 150 మందివరకూ సైన్యాన్ని తెస్తారని తెలుస్తోంది

సమ్మె జరుగుతున్నప్పుడు దౌర్జన్యం జరక్కుండా చూడ్డానికి ఈ సైన్యాలు వచ్చాయంట మొదట టాప్సిడ్రైవర్లతో ప్రారంభమైన ఈ సమ్మె, ఇప్పుడు హోటల్ పనివాళ్లు, ఆరోగ్యశాఖ ఉద్యోగులు, స్టీవడోర్లు, వీధులు ఊడ్చేవాళ్ళదాకా ప్రాకిపోయింది.

హోటళ్లు కొన్నిటిని అప్పుడే మూసివేశారు

సంతోషసంఘం ఉపసంఘం సమావేశానికి అధ్యక్షత వహించారు

గవర్నరు సహకారమంత్రి శ్రీ మెహిదీనవాజ్ జంగ్ ఇంటికివెళ్లారు

రాజ్‌భవనంవద్ద వైజ్ఞానిక ప్రదర్శనం, నిండు జరిగింది

నేడే చూడండి!

భారత రత్నాల సంయుక్త నిర్మాణం

పరదేశి

సౌండ్‌కలర్-సౌండ్‌స్టోర్ (యూ)

వర్గీస్.. పద్మిని.. పృథ్వీరాజ్.. బలరాజసమేత జయరాజ్.. డేవిడ్ & ఒలెగ్

7 వ వారం | శుక్రవారం రాజమండ్రి స్టాలిటాకీస్
బెంగుళూరు పెలస్టిక్

మీ పెట్టుబడితో ... వెంటనే రండి!

1958 జనవరి, ఫిబ్రవరి నెలలలో ఈ క్రింది స్థలములలో

స్టోర్సు సేలం అమ్మకము.

1. 22-1-1958 బుధవారం ఉదయం 11 గంటలకు పి ఓ డి చిమోకి.

కారియర్ మేన్ ప్యాకేజీలు	6757
ప్యూర్ బోర్డు ఫ్లై-ఫుడ్ (యు ఎస్. టార్న్)	41,069
ప్యూర్ బోర్డు ఫ్లైఫుడ్ ఆఫ్ మెంటు	48,218
ప్యూర్ బోర్డు ఫ్లాక్-ఇన్-క్లీన్	28615
కాగ్ అవుట్ ఫిట్ ఆంజీ క్లీనింగ్	268786
సివిలియన్ కెప్ కంటెయినర్	88566
కాగ్ I కంటెయినర్	241168
కాగ్ ట్యూబ్ కవరింగ్	427420
కాగ్ జి ఎస్ కలెయినర్ కైక	265966
కాగ్ లైట్ జి ఎస్ ఫేస్ గ్లాస్	2691801
అలారం జనరల్ సైరన్	608

1 (ఎ) 23-1-1958 గురువారం ఉ॥ 11 గంటకు పి ఓ డి కాన్పూరు.

కేస్ వాటర్ ప్రూఫ్ లైనింగ్ ఫుల్ ఓ. జ	2,84,847

2 4-2-1958 మంగళవారం ఉదయం 10 గంటలకు

పి ఎస్. డి న్యూఢిల్లీ (కంటోన్‌మెంటు)

లారీలు-58, మోటారు సైకిల్సు-2; అంబులెన్సు-18; ట్రక్కులు-79; పెట్రోల్ కార్లు, ఢిల్లీ, పోర్టుకార్లు-69, టెలిఫోన్-1.

3 6-2-1958 గురువారం ఉ॥ 10 గంటలకు

పి ఓ డి ఢిల్లీ కంటోన్‌మెంటు

ఎం టి. స్పేర్స్-విత్ రకములు

4 11-2-1958 మంగళవారం ఉ॥ 11 గంటలకు పి ఓ డి కాన్పూరు

పలురకములైన పెంటులపాయ్స్-కార్డర్ పేపర్ బ్యాలిస్టీ	12411
పెంట్-పి పి పి మార్క్-ప్రూఫ్	67150

మంగళగిరి సమీపంలో కొట్లాట

నలుగురికి గాయాలు

మంగళగిరి, జనవరి 18 ఇక్కడికి మైళ్ళలో ఉన్న రామచంద్రపురం గ్రామంలో ఈ నెల 9 వ జరిగిన కొట్లాటలో కలుగురికి బలమైన గాయాలు తగిలినవి. మంగళగిరిలోని ఆసుపత్రిలో చేర్చారు. కాబేపల్లి పోలీసులు వ్యాప్తి చేస్తున్నారు. స్వ వి

గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘం

కావాలి, జనవరి 18 దుగ్గిరాల, మంగళగిరి, కావాలి, రెంటచింతల, ప్రతిపాడు గ్రామాలలో శాఖా గ్రంథాలయాలను ప్రారంభించుటకు వలసినవిధంగా గుంటూరు జిల్లా గ్రంథాలయ సంఘం నిధి తాలూకా గ్రంథాలయ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ నెల 10 వ గుంటూరులో జరిగిన తాలూకా గ్రంథాలయ సంఘ సమావేశానికి శ్రీ బోయపాటి వీరాంజనేయులు అధ్యక్షత వహించారు.

సభలు-సమావేశాలు

జనవరి 19 వ గ్రామోద్యోగుల సంఘ వార్షిక మహాజనసభ ఈ నెల 26 వ దుల్లపల్లిలో జరుగుతుంది.

సింధియా

మద్రాసు/రంగూన్

m. v. "సోనావతి"

28 1-58 వ ప్రయాణమునకు

ఏజెంట్లు

కే. పి. వి. షేక్‌మహమద్ రౌధర్ & కంపెనీ,

41, లింగిచెట్టివీధి, మద్రాసు-1

తంతి: "JALANATH"

టెలిఫోన్ నెం 4972

డాక్ ప్యాసింజరు బ్రోకర్లు:

ఎ. ఎస్. పతాక్ తంబిమూర్తికర్ & కంపెనీ 88, అంగప్పనాయక స్ట్రీట్, మద్రాస్-1

తంతి "PEACE" ఫోన్ నెం 2149

విజయనగరం మున్సిపాలిటీ

1958-59 సంవత్సరమునకు కొండపల్లి కొబ్బరి కాయలు, కాకరకాయలు, బస్సు కాంట్రాక్టులు, కోడి పేట గొడుబిడి జాళ్ళపేట గుడిపెన్న నుళ్ళవద్ద చిలకలరేకులపై రుసుము వసూలు చేసుకొనుటకు, మహాత్మా పార్కులో పోడావగైరాలు అమ్ముటకు పార్కున్న, జమ్ముపైటు పోయలు డిపో ధూమపాన చేయుటకు, మూడేజి ఫారము భూమి వ్యవసాయముగౌరవ పూనుచేయుటకున్న సత్రిలు తేదీ-3 58వ తేదీ ఉదయము 9 గంటల నుండి మరియు అవసరమైన ఆ మరుసటి దినములలో మున్సిపల్ ఆఫీసులో బహిరంగముగ శ్రీ కమిషనరు వారిచే వేలం చేయబడును. వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలిసికొనవలెను.

సి. వి. సుబ్బయ్యచౌదరి,
కమిషనరు.

రాష్ట్ర ప్రభుత్వమే వేతన సంఘాన్ని నియమించాలి

సచివాలయ సిబ్బంది విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 15 "రాష్ట్ర ఉద్యోగుల కోర్కెలను కూడా కేంద్ర వేతన సంఘం పరిశీలించేటట్లు చేయాలి, లేదా రాష్ట్రప్రభుత్వమే ఒక వేతన సంఘాన్ని నియమించి, సచివాలయ సిబ్బంది సంఘానికి ప్రాతినిధ్యం ఇవ్వాలి" అని ఆంధ్రప్రదేశ్ సచివాలయ సిబ్బంది సంఘం రాష్ట్రప్రభుత్వానికి ఒక విజ్ఞాపన సమర్పించింది.

సమాజవాదపద్ధతిని, సమాజవాద జీతాలు ఇవ్వాలనే సిద్ధాంతాన్ని అనుసరించి, కేంద్రప్రభుత్వోద్యోగులకి కన్నా చాలా జీతభత్యాలు రాష్ట్రప్రభుత్వోద్యోగులకుకూడా ఇవ్వాలని, ఈ ఆచారం 1946 వరకూ అమలులో ఉన్నదని, ఇప్పుడు రాష్ట్రప్రభుత్వోద్యోగులకు ఇచ్చే జీతాలు చాలా తక్కువగానూ, కరవుభత్యానికి జీవనవ్యయానికి ఎక్కడా పొంతన లేదని ఈ విజ్ఞాపనలో కోరారు.

ఇందులో ఇంకా ఈ దిగువ అంశాలున్నాయి.

కేంద్ర వేతనసంఘం, ప్రభుత్వోద్యోగికి, కనీస వేతనం నిర్ణయించి, జీతం భత్యం ఈ కనీస పరిమితికి తగ్గకూడదని చెప్పింది. ఇదైనా మన రాష్ట్రంలో అమలు జరపలేదు. ఉద్యోగుల జీతభత్యాల విషయమై 1945 లో మంత్రివర్గ ఉపసంఘం సిఫారసులు చేసినప్పుడు జీవనవ్యయ సూచి 170 ఉన్నది. జీవనవ్యయం తగ్గిపోగలదన్న ఆశతో వారు కొన్ని సిద్ధాంతాలు రూపొందించారు. కాని వారి ఆశ ఫలించలేదు. జీవనవ్యయం తగ్గకపోగా విపరీతంగా పెరిగిపోయింది. ఇప్పుడు 420 అయింది. జీవనవ్యయం 1946 కు ఇప్పటికి ఎంతో పెరిగినా, అప్పటి నుంచి ఇప్పటికి ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలు యేమీ పెరగలేదు."

బొంబాయి మొదలైన రాష్ట్రాలు, కేంద్రప్రభుత్వ ఉద్యోగులకిచ్చే జీతభత్యాలను, తమ ఉద్యోగులకుకూడా మంజూరుచేశాయి. ఆంధ్రప్రభుత్వం మాత్రం ఏమీ చేయలేదు. 1946 లో ఉద్యోగుల జీతాలు ఎలా ఉన్నాయో ఇప్పుడూ అలాగే ఉన్నాయి.

ఉద్యోగుల కోర్కెలను పరిశీలించి, రెండవ వేతనసంఘాన్ని నియమించడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది. ఈ సంఘం విచారించవలసిన అంశాలలో, రాష్ట్రప్రభుత్వోద్యోగుల సంగతి లేదు. ఇది నిజంగా దురదృష్టమనే చెప్పాలి.

సచివాలయంలో తెలంగాణాసిబ్బందికి ఆంధ్రప్రాంతపు సిబ్బందికి ఇచ్చే జీతాలలో చాలా తేడావున్నది. తేడా తొలగించాలని ఆంధ్రప్రదేశ్ యేర్పడ్డదిలగాయకూ ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తిచేశాము. ఇంతవరకూ ప్రభుత్వ ఏమీ చేయలేదని చెప్పడానికి మా సంఘం విచారిస్తోంది. ఆంధ్ర అప్పర్ డివిజన్ గుమాస్తాకు ప్రారంభజీతం రు 90 తెలంగాణా అప్పర్ డివిజన్ గుమాస్తాకు రు 185. తేడా నెలకు రు 45.

సిబ్బంది సంఘాల ప్రతినిధులు 1957 మార్చి 21 వ ముఖ్యమంత్రిని కలుసుకొని రాష్ట్రప్రభుత్వోద్యోగుల జీతభత్యాలు ఉద్యోగ పరిస్థితులు విచారించే నిమిత్తం ఒక వేతన సంఘాన్ని వేయడానికి ఒప్పుకున్నారు. కాని ఇంతవరకూ మొదటివంటి చర్య తీసుకోలేదు.

ఉద్యోగుల జీతభత్యాల విషయం విచారించకపోవడానికి, వారికి పెరిగిపోతున్న జీవనవ్యయాన్ని తట్టుకోగలిగేందుకు ఆర్థికంగా సహాయం ఇవ్వకుండా వుండడానికి, డబ్బు లేకపోవడమే కారణంఅని ప్రభుత్వం పదేపదే చెబుతున్నది. రాష్ట్ర ఉద్యోగులపట్ల అధికారుల వైఖరిలో మార్పురావాలని ఈ సంఘం కోరుతున్నది. గాబ్రీఉద్యోగులకు చిరకాలంగా జరుగుతున్న అన్యాయాన్ని తొలగించడం ఎంతో మంచిదని రాష్ట్రప్రభుత్వము, కేంద్రప్రభుత్వము గ్రహించాలి. పమ్మెలకి పోతామని బెదిరించడం, పమ్మెలకి దిగడం, ఈ సంఘం సంప్రదాయం కాదు. అటువంటివి ఈ సంఘానికి గిట్టవు. కాని పమ్మె చేసేగాని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు దిగిరావు, శాంతపడతాయి, రాయబారాలు లాభం లేదు, అన్నభావం ఉద్యోగులలో యేర్పడుతున్నది. ఇది తప్పుడుభావమే కావచ్చు. ఉద్యోగులలో ఇటువంటి అభిప్రాయం పెరగనివ్వడం క్షేమంకాదని, ఈ సంఘం సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నది.

భారతదేశమంతటా సచివాలయ ఉద్యోగులను ఒక ఉమ్మడిశాఖగా యేర్పాటుచేసి, ఈ శాఖలోని సిబ్బందికి ఒకేరకమైన జీతాలు, ఆయా రాష్ట్రాలలోని జీవన వ్యయాన్ని బట్టి భత్యాలు నిర్ణయించడం సముచితంగా ఉంటుంది. కేంద్ర సచివాలయానికి ఉద్యోగులను సమీకరించడం, కొంతమటుకు, రాష్ట్ర సచివాలయాలద్వారా జరగాలి. ఇలా అయినట్లైతే, దేశంలో భావైక్యత యేర్పడుతుంది. ఉత్తర దక్షిణ దేశాలవారు సన్నిహితులవుతారు.

రాష్ట్రప్రభుత్వోద్యోగుల జీతాలు భత్యాలు, వారికిచ్చే ఇతర సదుపాయాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత ప్రమేయం ప్రమేయం ఉంటుందో, కేంద్రప్రభుత్వానికి అంత ఉండాలని ఈ సంఘం అభిప్రాయపడుతోంది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలు ఉద్యోగ పరిస్థితులను గురించి కేంద్ర వేతనసంఘం పరిశీలించాలని, రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి చెప్పాలి. ఈ విషయంలో నిర్ణయం జరగడం అవసరమైనా, లేదా రాష్ట్రప్రభుత్వం అభ్యర్థనకు అవకాశం రాకపోయినా, రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ఒక వేతన సంఘాన్ని హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన నియమించి కాలపరిమితి నెలల్లోగా నివేదిక అందజేయాలని ఆదేశించాలి. ఏ తేదీన ఈ సంఘాన్ని నియమిస్తారో, ఆ తేదీ లగాయతూ, సంఘ సిఫారసులను వెనుకటినుంచీ అమలు జరగాలి. ఈలోగా తాత్కాలిక సహాయంగా, వెంటనే కొంత మంజూరు చేయాలి."

ఉద్యోగ నిర్వహణ సరంజామా సప్లయి

గ్రామోద్యోగుల విజ్ఞప్తి

లక్ష్మీపురం, జనవరి 18 గ్రామకరణాలూ, మునసబులూ తమ తమ ఉద్యోగ విధులను సక్రమంగా నిర్వర్తించడానికి అవసరమైన ఫారములను వెంటనే సప్లయి చేయించవలసినదిగా ప్రభుత్వానికి దివిసీమాలో లంకపల్లి ఫిర్కా గ్రామోద్యోగుల సంఘం విజ్ఞప్తిచేసింది.

ఈ సర్వసభ్య సమావేశానికి శ్రీ అరజా వరసింహారావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జి. పద్మనాభప్రసాద్ డి. దుర్గాప్రసాద్ గారలు ప్రసంగించారు. గ్రామోద్యోగులకు ఇవ్వవలసిన బకాయి భత్యాలను త్వరగా ఇప్పించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు. స్వ వి

పన్నుల సవరణ సమస్య

ఒంగోలు పురపాలక సంఘం దరఖాస్తు

ఒంగోలు, జనవరి 15: పురపాలక సంఘాలు అయిదు సంవత్సరాల కొకసారి పన్నులను సవరించే పద్ధతిప్రకారం ఒంగోలు పురపాలక సంఘం ఇటీవల జరిపించిన పన్నుల సవరింపు పద్ధతిలోనే లేదని అదనపు జిల్లామున్సిఫ్ లోగడ ఇచ్చిన తీర్పు ఈ అప్పీలు పరిష్కార మర్యాదాకాలు అమలులోకి రాకుండా ఒంగోలు సబ్‌జడ్జి శ్రీ పి. స్వామిబాబు రెడ్డి ఉత్తరువులు జారీచేశారు. పురపాలక సంఘం చేయించిన పన్నుల సవరింపు ఎన్నికి అమలులోకి రాకుండా అదనపు జిల్లామున్సిఫ్ శ్రీ ఎస్. జాగర్లమూడి రామారావు ఇటీవల ఉత్తరువులు ఇచ్చినపంగతి పాఠకులకు తెలిసినదే. ఆ తీర్పుపై పురపాలక సంఘం సబ్‌కోర్టులో అప్పీలు చేయగా, పరిపాలనా నిర్వహణకు ఆటంకం కలుగకుండా ఆ తీర్పు ప్రస్తుతానికి అమలులోనికి రాకుండా స్టే యు మూర్తి తాత్కాలిక ఉత్తరువులు జారీచేశారు.

పురపాలక సంఘం పన్నులరూపేణా ఈ యేడు సమారు చేయవలసిన రూ 2,60,000 అదనపు జిల్లామున్సిఫ్ తీర్పు ఫలితంగా వసూలుచేయడానికి వీలు లేకుండాపోయింది. కనుక, ఉద్యోగులకు వేతనాలు ఇచ్చేందుకు పురపాలక సంఘంవద్ద డబ్బులేనందున, పరిపాలనా నిర్వహణకు ఆటంకం కలుగకుండా సబ్‌జడ్జి తీర్పుకు ఉత్తరువులను ఇచ్చారు. (స్వ వి)

బట్వాడా చెయ్యని ఉత్తరాలు

తపాలాబంట్రోతుపై ఆరోపణ

మార్కాపురం, జనవరి 11: కంభం, తపాలాశాఖ అసిస్టెంట్ డైరెక్టరు మొన్న ఇక్కడికి వచ్చి ఆకస్మికంగా తపాలా కార్యాలయాన్ని తనిఖీ చేయగా కొన్ని నెలలుగా బట్వాడా చెయ్యని ఉత్తరాలు ఒక తపాలా బంట్రోతువద్ద దొరికినవి. ఇంకా కొన్ని అనుమానాలపై ఆ బంట్రోతు ఇంటినీ, కంభంలో అతని బంధువు ఇంటినీ అధికారి సోదా చేశారట. ఆ తపాలా బంట్రోతును పోలీసులకు ఒప్పగించారు. పోలీసులూ, తపాలా శాఖాధికారులూ దర్యాప్తుచేస్తున్నారు.

మార్కాపురంలో తపాలాసౌకర్యాలు

ప్రజలందరూ వాడుకోడానికి మార్కాపురంలో నెలకొల్పిన టెలిఫోన్ కేంద్రంలో కావలసిన సౌకర్యాలనూ, తదితర తపాలా సౌకర్యాలనూ మంజూరు చేయించవలసినదిగా తపాలాశాఖ అసిస్టెంట్ డైరెక్టరుకు తాలూకాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఓ. వి. రమణయ్య విజ్ఞప్తి చేశారు.

టికెట్ కలెక్టరుపై నేరారోపణ

గుంటూరు, జనవరి 14: మదరాసులో జరిగిన పాంథిక సేవా మహాసభలకు ప్రతినిధిగా వెళ్ళివచ్చిన ఒకరికి రు 15 లంచంగా కొరినట్లు చెప్పబడుతున్న ఒక టికెట్ కలెక్టరు ఉన్నతోద్యోగుల, ప్రముఖుల సమక్షంలో నేడు రైల్వే స్టేషనులో పట్టుబడ్డాడు.

ఈ ప్రతినిధి స్టేషనులో ఆపి తిరుగు టిక్కెట్ పై ఖద్దరాసులో బయలుదేరే ముందు సంతకం చేయించుకోలేదేమని ప్రశ్నించి రు 81-50 పయాణపైసలు రెట్టింపు భారీగా ఇచ్చుకోమని ఈ టికెట్ కలెక్టరు చెప్పాడట. అది పాధ్యం కాకపోతే పాయింట్రం వచ్చి మాట్లాడదుమన్నాడట. ఈ విషయాన్ని ఆయన డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ మీనన్‌కు తెలియజేశారు. శ్రీ మీనన్ వెంటనే ఇన్‌స్పెక్టరును పంపారు. మూడు వందల రూపాయల నోటుకు చిల్లరలుగా పంపారు. ఆ ప్రతినిధి స్టేషనులోకొచ్చి ఆ రు 15 టికెట్ కలెక్టరుకు ఇవ్వగా వెంటనే దేశీయాంగశాఖ ప్రత్యేక పోలీసుదళం ఇన్‌స్పెక్టరు శ్రీ వి. శేషాచార్, విజిలెన్స్‌శాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. సత్యనారాయణ, వచ్చి ఆ నోట్లను, టికెట్ కలెక్టరును, పట్టుకున్నారు. అతనిపద్ద, ఇదంతా చూసిన ఇతరులపద్ద, వాంగ్మూలం తీసుకున్నారు. (స్వ వి)

ఆంధ్ర ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ చంద్రారెడ్డి నియామకం

శ్రీ కోకా సుబ్బారావుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిపదవి

న్యూఢిల్లీ, జనవరి 15 ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులైనారు. మళ్ళీ ఉత్తరువులు జారీ అయ్యేవరకూ ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తిగా న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి పనిచేస్తారు.

భారతీయసాంస్కృతిక ఉత్సవాలు

బందరు హిందూ కళాశాలలో

బందరు, జనవరి 12 హిందూ కళాశాల విద్యార్థిసంఘం యాజమాన్యాన ఈ నెల 8, 9, 10 తేదీలలో భారతీయ సాంస్కృతిక ఉత్సవాలు జరిగినవి. 8 వ తేదీ ఉదయం శ్రీ కె. వి. రావు ప్రసాద్ పతాకోత్సవం జరిపారు. పట్టణ ప్రముఖులకు కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ ఎస్. గౌరీనాథశాస్త్రి స్వాగతం చెప్పారు. శ్రీ అభినవ విద్యాపీఠం, జగద్గురు పంచాచార్యులు భారతీయ విజ్ఞానం అనే అంశంపై ప్రసంగించి, విద్యార్థులను ఆశీర్వదించారు. దేవదాయ, ధర్మాదాయాలశాఖ కమిషనరు శ్రీ పైడి లక్ష్మయ్య ప్రసంగించారు. శ్రీ మద్దులూరి రామకృష్ణ వందన సమర్పణ చేశారు.

శ్రీయుతులు చిట్టా బాలకృష్ణశాస్త్రి తెన్నేటి దేవపతిరావుగార అధ్యక్షతన మధ్యాహ్నం లోక్ సభ అనుకరణసభ జరిగింది. "బ్యాంకులను జాతీయం" చేసే సమస్యపై చర్చ జరిగింది. ప్రధానమంత్రిగా శ్రీ జి. వెంకటరావు, ప్రతిపక్ష నాయకుడుగా శ్రీ ఎస్. రామకృష్ణ వ్యవహరించారు.

శ్రీ బారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో "లలితకళలు" అనే అంశంపై శ్రీయుతులు బందా కనకలింగేశ్వరరావు, విజయమూరి శివరామారావుగారలు ప్రసంగించారు.

9 వ తేదీ ఉదయం శ్రీ పువ్వాడ శేషగిరిరావు అధ్యక్షతన శ్రీయుతులు చల్లా సీతయ్యశాస్త్రి, అడేపల్లి లక్ష్మణస్వామి, చిటారి మల్లికార్జునరావుగారలు కవితాగోష్ఠి జరిపారు. మధ్యాహ్నం పదకొండవసంఘాల డెప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఎస్. కె. బర్నీన్ అధ్యక్షతన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య అనుకరణసభ జరిగింది. 22 దేశాల ప్రతినిధులుగా విద్యార్థులు సమావేశంలో పాల్గొన్నారు. ఆయా దేశాల జాతీయ పతాకలనూ, ఆయా దేశాల ప్రతినిధుల పేర్లను వివరించే కార్డులనూ అమర్చారు. "రష్యా" ప్రతిపాదించిన "నిరాయుధీకరణ" తీర్మానంపై చర్చ జరిగింది. తీర్మానం వీగిపోయింది. శ్రీ కాళ్ళకృష్ణశాస్త్రి వందనసమర్పణ చేశారు.

10 వ తేదీన శ్రీ తోట్టేటి కనకరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశ్వశాంతి అనే అంశంపై సమాలోచనలు జరిగినవి. శ్రీయుతులు ఎస్. సుబ్రహ్మణ్యం, వసంతరావు వెంకటరావుగారలు ప్రసంగించారు. గీతా సంగీత పోటీ పరీక్షలు జరిగినవి.

మధ్యాహ్నం శ్రీ తుమ్మల సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో డాక్టరు కె. వీరపతిరావు, కె. వీరరాఘవగారలు ప్రసంగించారు. "కథానిక" అనే అంశంపై శ్రీమతి హేమలత ప్రసంగించారు. శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి జానపద గేయాలాపనం చేశారు. కుమారి వి. లక్ష్మి సుగమ సంగీతం పాడింది. "త్యాగరాజు భక్తి వేదాంత విశేషాలు" అనే అంశంపై శ్రీ కె. వి. ఖుల్లిభారుమదు ప్రసంగించారు. శ్రీ సుపర్ల కృష్ణమూర్తి ప్రసూనాంబ, హరిత్యాగ శంకర్ గారలు పాటకచ్చేరీ చేశారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను కళాశాల పాలకవర్గం అధ్యక్షుడు పంచిపెట్టారు. శ్రీ తుమ్మల అచ్యుత రామయ్య వందన సమర్పణ చేశారు.

గ్రామాలఅభ్యున్నతికి విద్యార్థుల కృషి

నాలుగు ఫర్లాంగుల రోడ్డు నిర్మాణం

బందరు, జనవరి 18 చల్లపల్లి ఉన్నత పాఠశాల భారత సేవక సమాజ్ శిబిరం రెండు వారాలపాటు జరిగింది. శ్రీ ఎ. సీతారామయ్య నాయకత్వం వహించారు. వందమంది విద్యార్థులు క్రమదాపంగా పాలగుడు ఫర్లాంగులు రోడ్డును నిర్మించారు. నిన్న జరిగిన వీడ్కోలు సభలో విద్యార్థుల కృషిని శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి ప్రశంసించారు.

ఒంగోలు ఆసుపత్రిలో సౌకర్యాలు

వైద్యశాఖాధికారి సూచనలు

ఒంగోలు, జనవరి 18 గుంటూరు జిల్లా వైద్యశాఖాధికారి డాక్టరు ఆర్. ఆర్. రెడ్డిమెట్టర్నరీవైద్యశాఖడైరెక్టరు మేజర్ కె. ఎస్. రావు ఇక్కడికి వచ్చి స్థానికప్రభుత్వ ఆసుపత్రిని ఈ వేళ తనిఖీ చేశారు. డాక్టరు టి. అచ్యుతరావు స్వాగతం చెప్పారు. ఒంగోలు ఆసుపత్రికి 'ఎక్సరేయంత్రాలను సమకూర్చడం అవసరమని మేజరు రావు అన్నారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రోగుల విషయమే అనుసరించవలసిన కొన్ని జాగ్రత్తలను మేజరు రావు వివరించారు. (స్వ వి)

విదేశాలలో పొగాకు అమ్మకానికి అవకాశాలు

గుంటూరు, జనవరి 14 పొగాకు ఎగుమతికి అవకాశాలు పరిశీలించే నిమిత్తం ఇంగ్లండు, పశ్చిమజర్మనీ, ఫ్రాన్స్ ఆస్ట్రియా, స్విట్జర్లండు, దేశాలలో రెండు నెలలపాటు పర్యటించిన పిదప శ్రీ చేను కృష్ణమూర్తి తిరిగివచ్చారు.

పండితదీగోపాలాచార్యులవారి జీవామృతం

ఆరోగ్యానికి బలానికి

Diamond 1898 1958 Jubilee

ఆయుర్వేదామృతం (ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు 17

పంపులు ప్రకటించాయి

సుమారు 50 వేల మంది గుమాస్తాలకు వారి కరువుభత్యంలో 7 వ వంతు అధికంగా లభిస్తుంది. దాదాపు 10 వేల మంది చిన్నతరగతి ఉద్యోగులకు (సబార్డినేట్) కరువుభత్యంలో 10 వ వంతు అదనంగా వస్తుంది. 1955 జాతీయ బ్యాంకుతీర్పులో యిదేవిధంగా సూచించటం జరిగింది.

హైదరాబాదులో సారా నేరాలు

హైదరాబాదు, జనవరి 12: నల్లగొండ రోడ్డవైపు వచ్చిన ఒక మోటారు కారులోంచి బందగాలన్న కాపుపారాను పోలీసులు నిన్న రాత్రి స్వాధీనం చేసుకొన్నారు. డ్రైవర్ను అరెస్టుచేశారు.



కావలెను

గుంటూరు జాటరు పప్పులు స్కీముపకై గుంటూరుజిల్లా, పంగంనూరు గూడిపద్ద పనిచేయుటకై ఈ క్రింది పనులకు తగిన అర్హతలు గలవారినుండి దరఖాస్తు కోరబడుచున్నవి. దరఖాస్తులను ఈ క్రింది సంతకముదారు ఆఫీసునకు 27-1-58 తేదీనగానీ లేక అంతికముందుగానగాని చేరగలట్లు పంపగోరడమైనది.

(1) సెకండ్ గ్రేడ్ ఎలెక్ట్రికల్ సూపరింటెండెంటు ఒక ఖాళీ దరఖాస్తుదారు లైసెన్సియేట్ ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు డిప్లమా పొంది కనీసము పదిసంవత్సరములు జాటర్ వర్క్సు, మీద్ర డైయ సేజవర్క్సులో రూరెక్ట్రికల్ మరియు మెకానికల్ ప్లంపింగు ప్లాంటు అనుభవం కలిగియుండవలెను.

జీతము స్కేలు రు 150—5—250

(2) ఎలెక్ట్రిషియన్స్—II వ గ్రేడ్—9 ఖాళీలు VII వ స్టాండర్డు వరకు పరీక్ష అయి యుండవలెను లేదా II వ ఫారము పరీక్ష అయి యుంటూ, కనీసం ఒక సంవత్సరం కనీసము డిస్ట్రిబ్యూషన్ వర్కులో—అందులో కనీసం ఒక సంవత్సరం పూర్తి సర్వీసు పనులందును, మీటర్ల మెయింటెనెన్సు పనిలోను—అనుభవం కలిగియుండవలెను. మీటర్ల పరీక్షించు అనుభవము కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును.

జీతము స్కేలు రు 40—2—60—1—65

స్విచ్ బోర్డు ఆపరేటర్లు: ఆరు ఖాళీలు
జీతం స్కేలు: రు 25-1 55
హెడ్ వర్క్స్ ఫిట్టర్ I వ గ్రేడ్: ఒక ఖాళీ జీతం స్కేలు రు 40-2-60
ఫిల్టరు బెడ్ ఆపరేటర్ I వ గ్రేడ్-ఒక ఖాళీ జీతం స్కేలు రు 60-8-90
ఫిటర్ బెడ్ ఆపరేటర్ II వ గ్రేడ్-ఒక ఖాళీ జీతం స్కేలు రు 40-2-60

అర్హతలు:
19 0, డిస్ట్రిక్టు మునిసిపాలిటీల ఆక్టు ప్రకారం హైజనిక్ రూల్సులోని యోగ్యతలు కలిగియుండవలెను

కె. వి. నెం 865.
విజయవాడ-3.

కొత్త సుబ్బారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ డివిజన్

ది ఈస్ట్రిన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,

మద్రాసు - నాగపట్నం/స్టీమర్లు



t. s. s. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

7-2-1958 . మద్రాస్ నుండి, 8-2-1958...నాగపట్నం నుండి

బయలుదేరును. వివరములకు యీ క్రింది అడ్రసుకు వ్రాయండి.

ఏజెంట్లు

కే. పి. వి. షేక్ మహమ్మద్ రౌధర్ & కంపెనీ,

41, లింగిచెట్టివీధి, మద్రాసు-1
ఫోన్ నెం 4972/8
తంతి "EASTSHIPCO"

పండకశాలై, నాగపట్నం
ఫోన్ నెం 72
తంతి "EASTSHIPCO"

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.